


నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 246 • పేజీలు : 12 • బుధవారం 29 మే 2024 • వెల : రూ. 5.00
Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati





## కోర్టులంటే తృణమూల్‌కు లెక్కలేదు

బెంగాల్,జార్ఖండ్ ప్రచారంలో ప్రధాని మోదీ

- తీర్పులను కూడా వక్రీకరిస్తున్నారు..
- తీర్పులను అమలు చేసేది లేదని బెదిరింపులు
- అవినీతి రహిత పాలన తట్టుకోలేకపోతున్న విపక్షాలు
- న్యాయవ్యవస్థ పట్ల, రాజ్యాంగం పట్ల వారికి విశ్వాసం లేదా?
- సీఏఏ అనేది ప్రజలకు పౌరసత్వం ఇచ్చే చట్టమే
- మోదీ జీవించి ఉన్నంత కాలం వెనకబడిన తరగతుల రిజర్వేషన్లను లాక్కోలేరు..
- సీఏఏ చట్టానికి ప్రజల నుంచి అసాధారణమైన మద్దతు ఉంది
- కోల్‌కతా హైకోర్టు తీర్పు ఆమోద యోగ్యం కాదని చెప్పడం సరికాదు
- న్యాయమూర్తులపై గూండాలను సైతం ఉసిగొలుపుతారా?

కోల్‌కతా,మే 28 : తృణమూల్‌కు న్యాయస్థానాలంటే లెక్కలేదని, కోర్టు తీర్పులను ఖాతరు చేయడం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. పశ్చిమబెంగాల్‌లోని జాదవ్‌పూర్, బారాసత్‌లో మంగళవారంనాడు సుడిగాలి ప్రచారంలో తృణమూల్ కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు. కోర్టుల తీర్పులను అమలు చేసేది లేదని టీఎంసీ చెబుతుండటంపై దిగ్భ్రాంతి మిగతా 7లో

## తెలుగు యువకులను రక్షించండి




- కాంబోడియాలో చిక్కుకున్న యువకులను రాష్ట్రానికి తీసుకొచ్చే ఏర్పాట్లు చేయండి
- మానవ అక్రమ రవాణాపై దృష్టి సారించాలి
- కంబోడియాలో చిక్కుకున్న విశాఖకు చెందిన 58 మంది యువకులు
- సీఎస్ జవహార్ రెడ్డికి చంద్రబాబు నాయుడు లేఖ

అమరావతి,మే 28 (ఆంధ్రపత్రిక): రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహార్ రెడ్డికి టీడీపీ అధినేత చంద్రబాబు లేఖ రాశారు. రాష్ట్రంలో మానవ అక్రమ రవాణాపై దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంబోడియాలో చిక్కుకున్న తెలుగు యువకులను రాష్ట్రానికి మిగతా 7లో



## బిజెపిదే విజయం

- పాక్ పేరు చెబితేనే కాంగ్రెస్‌కు వణుకు..
- ఆక్రమిత కశ్మీర్‌పై మాట్లాడడంలో వెనకంజ
- యువత వేరే చోట ఉద్యోగాల కోసం వెళ్లాల్సిన అవసరం లేదు
- ఒడిషా ఎన్నికల ప్రచారంలో హోంమంత్రి అమిత్ షా

భువనేశ్వర్, మే 28 : పాక్ ఆక్రమిత కాశ్మీర్ విషయంలో కాంగ్రెస్ పార్టీ మాట్లాడట్లేదని.. పాకిస్థాన్ అంటే ఆ పార్టీ భయపడుతోందని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మిగతా 7లో

## మోదీకి ప్రజలతో సంబంధం లేదు

- కేవలం పరమాత్మతోనే ఆయనకు బంధం
- ఎన్నికల ప్రచారంలో రాహుల్ ఎద్దేవా



లక్నో,మే 28 : దేశ ప్రజలకు సేవ చేసేందుకు ఆ పరమాత్మే తనను పంపారని ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ మిగతా 7లో

## కేజ్రీవాల్‌కు సుప్రీం షాక్

- బెయిల్ పొడిగింపు అభ్యర్థనకు సుప్రీం తిరస్కరణ



న్యూఢిల్లీ,మే 28 : ఢిల్లీ సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు షాక్ ఇచ్చింది. తనకు మరో వారం రోజులపాటు మధ్యంతర బెయిల్ గడువు పొడిగించాలని కేజ్రీవాల్ పెట్టుకొన్న అత్యవసర మిగతా 7లో

## తెలుగుజాతికి వెలుగునిచ్చిన నేత ఎన్టీఆర్

- ఎన్టీఆర్‌కు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నివాళి



అమరావతి,మే 28 (ఆంధ్రపత్రిక): సినీ, రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ శైలి అజరా మరమని జనసేన అధినేత పవన్ కల్యాణ్ కొనియాడారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. 'తెలుగు నుడికారానికి, తెలుగు నేలకు, తెలుగు జాతికి మరింత సొబగులు అద్దినవారిలో మన ఎన్టీఆర్ మిగతా 7లో

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు..

- రాజకీయాలకు కొత్త నిర్వచనం చెప్పిన నేత ఎన్టీఆర్
- ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించిన కుటుంబ సభ్యులు
- బాలకృష్ణ,జూనియర్ ఎన్టీఆర్, పురంధేశ్వరి తదితరుల నివాళి



హైదరాబాద్,మే 28 (ఆంధ్రపత్రిక): దివంగత నటుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101 జయంతి వేడుకలు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన అభిమానులు, టీడీపీ నేతలు నివాళులర్పించారు. ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు, ఆయా పార్టీల నాయకులు మిగతా 7లో

## అమిత్ షా వ్యాఖ్యలు దారుణం



- ఉత్తరాది ఓట్ల కోసం దక్షిణాదితో ప్రచారం
- పిన్నెల్లి వీడియోలు ఎలా వచ్చాయో చెప్పాలి : సజ్జల

7లో

## రఫాపై దాడి చేయడం తప్పే..

- అంతర్జాతీయ ఒత్తిడికి లొంగే ప్రసక్తే లేదు..!
- ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్ర వ్యాఖ్యలు
- ఇజ్రాయెల్ దాడిపై ఐక్యరాజ్య సమితి ఆగ్రహం..!



హమాస్,మే 28 : రఫాపై ఇజ్రాయెల్ బలగాలు జరిపిన దాడిలో అమాయక పాలస్తీనియన్లు చనిపోవడం బాధకరం అని ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు పేర్కొన్నారు. ఆ ప్రాంతంలో దాడి చేసి తప్పు చేశామని పార్లమెంటులో ప్రకటించారు. సాధారణ మిగతా 7లో

## ఎమ్మెల్యే పిన్నెల్లికి భారీ ఊరట



- మిగతా కేసుల్లోనూ పిన్నెల్లికి ముందస్తు బెయిల్
- షరతులతో కూడిన ముందస్తు బెయిల్ మంజూరు..
- నర్సరావుపేట దాటి వెళ్లేందుకు నో అనుమతి

అమరావతి, మే 28 (ఆంధ్రపత్రిక): వైసీపీ మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి భారీ ఊరట లభించింది. తనపై నమోదైన హత్యాయత్నం కేసుల్లో ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈవీఎం ధ్వంసం చేసిన కేసులో లభించినట్లుగానే మిగతా మిగతా 7లో



ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# లింగవివక్షకు విముక్తి?

"ఆడాళ్ళు మీకు జోహార్లు.. ఓపిక,ఒద్దిక మీ పేర్లు-మీరు ఒకరి కంటే ఒకరు గొప్పోళ్ళు.." అన్నాడు ఆచార్య ఆత్రేయ.అది అక్షరాలా నిజం.'క్షమయా ధరిత్రి' అన్న ఆర్యోక్తికి మరోరూపం ఇచ్చారు ఆచార్యులవారు. ప్రతి రంగంలోనూ ఒకరిని మించి మరొకరు దూసుకెళ్తునే ఉన్నారు. ముళ్ళపూడి వెంకటరమణ ఇలా చమత్కరించారు. " ఆడవాళ్లు – మగవాళ్లు ఇద్దరూ సమానమే,కాకపోతే మగవాళ్ళు కాస్త ఎక్కువ సమానం". ముళ్ళపూడివారి మాటలు కూడా నిజాన్ని ప్రతిబింబించేవే. 'ఆకాశంలో సగం' అనే మాట వినడానికి అందంగానే ఉంటుంది కానీ, ఆచరణలో అన్నింటా ఆడవాళ్లకు సగభాగం దొరుకుతోందన్నది అర్ధసత్యం. ఇప్పటికీ ప్రపంచంలో స్త్రీ ఎక్కువ గౌరవాలు పొందుతున్నది. మన భరతభూమిలో అన్నది కాదనలేని నిజం.కొంత ఛాందసాలు, చాదస్తాలు రాజ్యమేలుతున్నా, మన వివాహ వ్యవస్థ, కుటుంబ వ్యవస్థలు మనల్ని మిగిలినవారి కంటే భిన్నంగా నిలుపుతున్నాయి. బంధాలు,బాంధవ్యాల వీచికలు ఇంకా వీస్తూనే ఉన్నాయి. ప్రతి మార్చి 8వ తేదీ 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' జరుపుకోవడంతోనే సరిపోదు. ఈ వేడుకను ఒకొక్క దేశంలో ఒకొక్క రకంగా జరుపుకుంటున్నారు. ప్రపంచ దేశాల్లో ఈ ఉత్సవాలు ప్రారంభం కాకమునుపే అమ్మను అమ్మవారుగా నిత్యం కొలిచే ఆచారం మనకు వేళ్లూనుకొని వుంది. అదే సమయంలో కష్టాలు,కన్నీళ్లు,బానిసత్వం, అణగదొక్కే విధానం,ఆచారాల పేరిట అసమానతలు కూడా కొనసాగుతూనే ఉన్నాయి. ఆధునిక సమాజంలోనూ ఆటవిక పోకళ్ళు వదలడం లేదు. 'నిర్భయ' చట్టాల వంటివి ఎన్ని వచ్చినా,ఆడపిల్లలు నిర్భయంగా తిరిగే రోజులు ఇంకా రాలేదు.అక్షరాస్యత పెరుగుతున్నా, అరాచకాలు ఆగడంలేదు.ఉద్యోగిత పెరుగుతున్నా సమానత ఇంకా సాధ్యమవ్వలేదు.ఓటు హక్కు వచ్చినా,చట్ట సభల్లో మహిళలు ఇంకా ఆమడ దూరంగానే ఉన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం లభించినా, ఆచరణకు ఏళ్ళుపూళ్ళు పట్టేలా వుంది.శాసనాలు చేసే అధికారం రావాలంటే ఇంకా చాన్నాళ్ళు ఆగాల్సిందే. అప్పటిదాకా శాసించే శక్తి మగవాళ్ల దగ్గరే వుంటుంది. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం అందించిన అవకాశాలతో మహిళామణులు రాష్ట్రపతి, స్పీకర్ వంటి అత్యున్నత పదవులను అందుకున్నా, అది సరిపోదు. సమత, సమతుల్యత ఇంకా సాధించాల్సి వుంది. ఇంకొక వైపు వరకట్నపు చావులు, అత్తారింటి వేదింపులు ఆగకుండా సాగుతూనే ఉన్నాయి. 'స్త్రీలకు స్త్రీలే శత్రువులు' అన్నది ఇంకా వీడడం లేదు. లింగవివక్ష నుంచి పూర్తిగా బయటపడే తరుణం కోసం తరుణులంతా ఇంకా ఎదురు చూస్తూనే ఉన్నారు. ఆర్థిక స్వేచ్ఛ,సమానత్వం కోసం ఎదురుతెన్నులు కాస్తూనే ఉన్నారు.కార్మిక సంఘాలు ఏర్పడినా,చట్టాలు వచ్చినా మహిళా కార్మికులు, కర్షకుల వేతనాల చెల్లింపుల్లో అన్యాయం జరుగుతూనే ఉంది. 1991లో భారతదేశం సరళీకరణ ఆర్థిక విధానాల వల్ల ప్రైవేట్ రంగం ఎంతో బలపడింది.ఉద్యోగ అవకాశాలు మెరుగుపడ్డాయి కానీ, ఎంపిక ప్రక్రియలో అసమానత అలాగే ఉంది. సాఫ్ట్ వేర్ రంగం మాత్రం కాస్త నయం. అమ్మాయిలను తరలించే (విమెన్ ట్రాఫికింగ్) విషవ్యాపారం, బాలికలపై అత్యాచారాలు యదేచ్ఛగా సాగుతూనే ఉన్నాయి. గ్రామీణ మహిళా సాధికారత ఎంతో పెరగాల్సి ఉంది. పేదరిక విముక్తి, ఆకలి నిర్మూలనకు ముగింపు వాక్యాలు పలకాల్సి ఉంది. 'పని సంస్కృతి'( వర్క్ కల్చర్) మారుతున్న క్రమంలో ఎదురవుతున్న ఇబ్బందులకు తగినట్లుగా సౌకర్యాలు పెరగాలి. 100 సంవత్సరాలపై నుంచీ 100 దేశాలకుపైగా 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' జరుపుకుంటున్నాయి. ఒక్కొక్క సంవత్సరం ఒక్కొక్క నినాదాన్ని వినిపిస్తున్నారు. అవి నినాదాల దశ దాటి ఆచరణ దశకు చేరుకోవడం లేదు. కొంత అభివృద్ధి,ప్రగతి చోటుచేసుకున్నప్పటికీ సమగ్రత, సంపూర్ణత సాధించాల్సి ఉంది. 'లింగ సమానత్వం సాధించడం' 2022 సంవత్సరంలో ఎజెండాగా పెట్టుకున్నారు.ఈ డిజిటల్ యుగంలో, 'నవీనత్వం-సాంకేతికతలో లింగ వివక్షలేని సమానత్వం' 2023 ఎజెండాగా కల్పన చేసుకున్నారు. ఎజెండాలు ఎప్పుడూ బాగానే వుంటాయి. ఆచరణ లో ఎక్కడ? అనే ప్రశ్నలు ఉదయించడం మానడంలేదు. మరోపక్క...స్త్రీలు అబల దశ నుంచి సబల దశకు చేరుకుంటూనే ఉన్నారు.అనేక రంగాల్లో పురుషులతో పోటీ పడుతున్నారు.కొన్ని రంగాల్లో మించి పోతున్నారు. ఇది పూర్తిగా మహిళామణుల స్వయంకృషి, పట్టుదల, దీక్షాదక్షతలు మాత్రమే. అందివచ్చిన ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ ఎదుగుతున్నారు. సవాళ్లు, దాడులు ఎదుర్కొని నిలుస్తున్నారు. కాకపోతే, సమానత్వంలో సమగ్ర సాధించాల్సి వుందన్నది చేదునిజం.

## నటనలో మేటి, డైలాగుల్లో దిట్ట

# ఆచంట వెంకట రత్నం నాయుడు

**జననం: 1935మే 28**
**మరణం: 2015 నవంబరు 25**



బడిలో ఉపాధ్యాయులు పాఠాలు చెపుతూ అవసరాన్ని బట్టి శ్లోకాలు వినిపించటం, పద్యాలను రాగయుక్తంగా ఆలాపించటం ఆ విద్యార్థికి ఆనందాన్ని ఇచ్చేది. తానూ అలాగే పాడాలని అభిలాష పడి ఇంటికి వచ్చాక హోం వర్క్ చేయాల్సిన పుస్తకాలను ప్రక్కకు నెట్టి, బడిలో ఉపాధ్యాయులు పాడిన పద్యాలను రాగయుక్తంగా పాడటం కొనసాగించేవాడు. పెద్దలకు అది నచ్చేది కాదు. మందలిస్తే 'బడికే వెళ్లన'ని మొండి కేసేవాడు. అసలకే మోసం వస్తుందని మిన్నకుండేవారు. బడిలో అతను చెప్పే మాటలు భావయుక్తంగాను, పాటలు రాగపూరితంగా ఉండటం వల్ల పాఠశాల ఉపాధ్యాయులు ముచ్చట పడేవారు. అతగాడు 10 ఏళ్ల వయసులో ఉన్నప్పుడే ఒక నాటకంలో స్త్రీ పాత్రలో నటించే అవకాశం కల్పించారు. ఆ పాత్ర అందరినీ ఆకట్టుకుంది. పైగా అయిదు వేల పారితోషికం కూడా అందుకున్నారు ఆ రోజుల్లో. పదేళ్ళ వయసులో ఐదు వేల రూపాయలు పారితోషికంగా అందుకున్న ఆ బాలుడు ఆచంట వెంకట రత్నం నాయుడు. వెంకట రత్నం నాయుడు 1935 మే 28న జన్మించారు. కృష్ణా జిలాలోని కొండపల్లి వీరి జన్మస్థలం. తల్లి వెంకట నరసమ్మ, తండ్రి వెంకటేశ్వర్లు నాయుడు. పదేళ్ళ వయసులోనే భారీ పారితోషికం అందుకున్న వెంకట రత్నం నాయుడు చదువు మానేసి నాటకాలు వేయటం వృత్తిగా స్వీకరించాలని ఆశపడ్డాడు. అందుకు తల్లిదండ్రులు అంగీకరించలేదు. నాటకాలు వేయటానికి ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు వెళ్ళాల్సి వస్తే చదువు అవసరమని, తెలుగుతో పాటు ఇతర భాషలు కూడా వచ్చి ఉండాలి అని పాఠశాల ఉపాధ్యాయులు కూడా నచ్చ చెప్పటంతో చదువుపై దృష్టి సారించారు. చదువు కొనసాగిస్తూనే నాటకాల పట్ల ఆపేక్ష పెంచుకున్నారు. తెలుగుతో పాటు ఇంగ్లీషు కూడా అనర్గళంగా మాట్లాడగల స్థాయికి విద్యార్థి దశలోనే పెరిగాడు. మంచి మార్కులతో యస్.యస్.యల్.సి. ఉత్తీర్ణులయ్యారు. ఆ తర్వాత చదువు ఊసెత్తు లేదు. నాటకాలకే అంకితమై పోయారు. అప్పటికి సాంఘిక నాటకాలు తక్కువ. పౌరాణిక నాటకాలు రాజ్యమేలుతుండేవి. వాటితో పాటు చారిత్రాత్మక, జానపద నాటకాలు కూడా ఉండేవి. వీటన్నింటిలోను నటించేవారు. భారతంలో భాగమైన దుర్యోధనుడు, కీచకుడు, ఘటోత్కచుడు, జలంధరుడు పాత్రల్లో ఆయన జీవించేవారు. చారిత్రాత్మక నాటకాలలో అగ్రస్థానంలో నిలిచిన 'బొబ్బిలి యుద్ధం'లో పాపారాయుడు పాత్ర తిలకించిన పిల్లలు జడుసుకునేవారట. అలాగే జానపదాల్లో అగ్రస్థానంలో నిలిచిన 'బాలనాగమ్మ' నాటకంలోని 'మాయల ఫకీరు' పాత్ర కూడా. ఈ పాత్రలన్నీ కోప భూయిష్టమైనవి. ప్రేక్షకుల్ని భయకంపితులను చేసేవే! వెంకట రత్నం నాయుడు అలాంటి రౌద్రపూరిత, భయకంపిత పాత్రలకే పరిమితం కాలేదు. సాత్వికమైన, సున్నితమైన గయుడు, దామోదరుడు మొదలగు పాత్రల్లో కూడా నటించారు. మెప్పించారు. ఏ పాత్ర ధరిస్తే దాని స్వభావానికి అనుగుణంగా నటించటం ఆయనలోని ప్రత్యేకత. పలు పాత్రలు ధరించినా వారికి అత్యున్నత కీర్తి పతాకాన్నందించింది మాత్రం దుర్యోధన పాత్రే! మయసభలో అవమానం చవిచూసి, ఆంతరంగిక గదికి విచ్చేశాక "చతుస్సముద్ర వేలాయుత రాజ్య రమా వల్లభుడనై, అసమాన వీర విక్రమ తేజో విరాజితుడనై.. "అంటూ ఆచంట చెప్పిన సుదీర్ఘ డైలాగు ప్రేక్షకుల చేత 'వన్స్ మోర్' మోత మోగింప చేసేవి. సహజంగా పద్యాల విషయంలోనే 'వన్స్ మోర్' అనటం ఆనవాయితీ. దుర్యోధన పాత్ర విషయంలో ఆయన అత్యంత శ్రద్ధ కనబరచినట్లు వారి సన్నిహితులు చెపుతారు. పాండవోద్యోగ విజయాలు నాటకం, కురుక్షేత్రం నాటకంలోను దుర్యోధన పాత్ర పరిమితంగా రూపొందించారు ఆనాటి వాటి రచయితలు. ఆ పాత్ర పట్ల మక్కువ, మమకారం పెంచుకున్న ఆచంట భారత, భాగవత గ్రంథాలను పరిశీలించి, కొత్త సన్నివేశాలు రూపొందించి, పాత్ర నిడివి పెంచి నటించేవారు. పౌరాణిక నాటకాల ప్రదర్శనలకు హార్మోనియం ఉండి తీరాలి. పద్యం రాగయుక్తంగా సాగటానికి అది ముఖ్య అవసరం. ఆచంట హార్మోనియాన్ని సంభాషణలకు కూడా ఉపయోగించుకునేవారు. సంభాషణల విరుపులో హార్మోనియం వినిపించేది. దుష్ట పాత్రల పోషణలో నవ్వు నవ్వుకు అనుగుణంగా కూడా హార్మోనియం వంత పాడుతుండేది. చదువుకొనే రోజుల్లో ఉపాధ్యాయులు చెప్పినట్లు ఆచంట విదేశాల్లో పర్యటించి అక్కడి ప్రేక్షకులను తన్మయుల్ని చేసి వచ్చారు. 1992లో అమెరికా వెళ్ళారు. 13 రోజులున్నారు. 52 ప్రదర్శనలు ఇచ్చారు. అంటే రోజుకు సగటున నాలుగు ప్రదర్శనలు. అప్పటికి ఆయన వయసు 57 సంవత్సరాలు. మారిషస్ దేశంలో మూడు రోజులున్నారు. ఆరు ప్రదర్శనలిచ్చారు. ఇంకా అనేక దేశాలు తిరిగి, తెలుగు నాటక, చారిత్రాత్మక వైభవాన్ని అక్కడి తెలుగు ప్రేక్షకులకే కాదు, ఆయా దేశస్థులకు కూడా రుచి చూపించి, వాళ్ళను మైమరపింపజేసి వచ్చారు.

తాను నటించి, ప్రేక్షకులను మెప్పించటానికే ఆచంట పరిమితం కాలేదు. తన పేరుతో ఒక రంగస్థల శిక్షణాలయం కూడా ఏర్పాటు చేసి ఎందరికో శిక్షణ ఇచ్చారు. నాలుగవ ప్రపంచ తెలుగు మహాసభల్లో రాష్ట్రపతి పురస్కారం అందుకున్నారు. 1993లో 'హంస' పురస్కారం అందుకున్నారు. 2002లో యన్.టి.ఆర్. రంగస్థల పురస్కారం అందుకున్నారు. నాగార్జున విశ్వవిద్యాలయం, కృష్ణా విశ్వ విద్యాలయాల పురస్కారాలు అందుకున్న ఆచంట విదేశాల్లో కూడా అనేక పురస్కారాలు అందుకున్నారు. యువకునిగా నటించే కాలంలో ఆయన కంఠం ఎంత గాంభీర్యాన్ని ఒలికించే దో, 75 ఏళ్ళు పైపడ్డాక కూడా అంతే గాంభీర్యం ప్రేక్షకులకు చూపించిన ఆచంట వెంకట రత్నం నాయుడు 2015 నవంబరు 25న స్వర్గస్తులయ్యారు.

-దాసరి ఆళ్వారస్వామి

# తెలుగు సాహిత్యానికి ఇంద్రగంటి ఎనలేని సేవలు

**మే 29 ఇంద్రగంటి శ్రీకాంత శర్మ జయంతి**



తెలుగు సాహితీ ప్రపంచంలో సుపరిచితులైన సాహితీవేత్త ఇంద్రగంటి శ్రీకాంతశర్మ. ఆయన స్పృశించని సాహితీ ప్రక్రియ దాదాపు లేదనే చెప్పాలి. పండిత వంశంలో జన్మించి, సాహితీ వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని, సినిమా పాటలు రాసిన కవిగా, పండితునిగా, కథా రచయితగా, పత్రికా సంపాదకునిగా, ఇంద్రగంటి శ్రీకాంతశర్మ ప్రత్యేక గుర్తింపు పొందారు. తూర్పు గోదావరి జిల్లా, రామచంద్ర పురంలో శ్రీకాంత శర్మ మే 29 1944 న జన్మించారు. ఆయన తండ్రి ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి గొప్ప కవి. తెలుగు పొట్టి కథలకు "కథానిక" అనే అద్భుతమైన పేరు సూచించి, ఆ సాహితీ ప్రక్రియకు ఒక సమున్నత స్థానాన్ని కల్పించిన హనుమచ్ఛాస్త్రి గొప్ప కవి కావడం మూలాన, చిన్ననాటి నుండే సాహిత్య వాతావరణం లో పెరిగిన శ్రీకాంత శర్మ, విద్యార్థి దశలోనే రచనా వ్యాసంగం చేపట్టారు. తెలుగులో ఎం. ఏ. పట్టభద్రులై, తర్వాత అభ్యుదయ కవిగా శర్మ పేరొందారు.అనేక? లలిత గేయాలు కవితలు, సాహిత్య వ్యాసాలతో పాటు రేడియో నాటికలు, నాటకాలు, డాక్యుమెంటరీలు, సంగీత రూపకాలను రచించారు. జన్మనిచ్చిన పితృ దేవుల వారసత్వాన్ని నిలబెట్టడంతో పాటు, అర్థవంతమైన రచనలెన్నో చేసి, సాహితీ ప్రియుల హృదయాలలో చెరగని ముద్ర వేశారు శ్రీకాంత శర్మ. అపురూపమైన భావావేశం సొంతం చేసుకొని, ఆవేశాన్నైనా, ఆవేదననైనా అక్షరాల్లో లయబద్ధంగా అమర్చ గలగడం, పాఠకుల మనసులతో పాటు, మెదళ్ళనీ రచనల ద్వారా కదిలించ గలగడం శ్రీకాంత శర్మ ప్రత్యేకతలు. పలు తెలుగు సినిమాల్లో ఆయన పాటలు రాశారు. 'కృష్ణావతారం', 'నెలవంక', 'రావుగోపాల రావు', 'రెండుజెళ్ల సీత', 'పుత్తడి బొమ్మ', 'చైతన్య రథం' వంటి చిత్రాల్లో శ్రీకాంత శర్మ పాటలు రాశారు. తన కుమారుడు ఇంద్రగంటి మోహనకృష్ణ తెరకెక్కించిన 'సమ్మోహనం' సినిమాలోనూ ఆయన పాటను రాశారు. ఆంధ్రజ్యోతి వారపత్రికలో ఉప సంపాదకులుగా ఉద్యోగ జీవితం మొదలు పెట్టినా, కొంతకాలం సినిమా రంగంలో పని చేసినా, ఆలిండియా రేడియోలో అడుగు పెట్టాకనే శ్రీకాంతశర్మ సృజనాత్మకత పూర్తిగా రెక్కలు విప్పుకుంది. ఆయన రచించిన ఎన్నో సంగీత రూపకాలు జాతీయ స్థాయిలో బహుమతులు అందు కున్నాయి. ఆయన రచించిన లలిత గీతాలు ఈనాటికీ బహుళ ప్రాచుర్యంలో ఉన్నాయి. తెలుగు నాటక రంగానికీ, తెలుగు సాహిత్య రంగానికీ ఆయన చేసిన కృషి ఎన్నదగినది. 1976లో ఆకాశవాణి విజయ వాడ కేంద్రంలో అసిస్టెంట్ ఎడిటర్ గా శర్మ చేరాడు. తెలుగు ప్రసంగాల శాఖకు ప్రముఖ ఆధ్యాత్మిక ప్రాసంగికులు ఉషశ్రీకి సహాయకునిగా సంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు. శర్మ వివిధ పత్రికలలో గేయాలు, కవితలు, సాహిత్య వ్యాసాలు వ్రాశారు. అనేక రేడియో నాటికలు, నాటకాలు, డాక్యుమెంటరీలు, సంగీత రూపకాలు రచించారు. రేడియో ప్రసంగాలు చేశాడు. 1994లో ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్‌గా నిజామాబాద్ కేంద్రంలో పని చేశాడు. 1995లో స్వచ్ఛంద పదవీ విరమణ చేసి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక సంపాదకులుగా చేరారు. 1977లో అనుభూతి గీతాలు కవితా సంపుటికి ఫ్రీవర్స్ ఫ్రంట్ పురస్కారం, 1979లో నూతలపాటి సాహితీ పురస్కారం, 1981లో ఆకాశవాణి వార్షిక పోటీలలో అమరావరం డాక్యుమెంటరీకి ప్రథమ బహుమతి, 1981లో ఆకాశవాణి వార్షిక పోటీలలో వర్షానందిని సంగీత రూపకానికి ప్రథమ బహుమతి, 1986లో ఆకాశవాణి వార్షిక పోటీలలో నేనుకాని నేను సృజనాత్మక రూపకానికి ప్రథమ బహుమతి, 1988లో ఆకాశవాణి వార్షిక పోటీలలో మాటా-మౌనం సంగీత రూపకానికి ప్రథమ బహుమతి, 1988లో ఆకాశవాణి వార్షిక పోటీలలో నిశ్శబ్దగమ్యానికి ద్వితీయ బహుమతి, 1990లో ఆకాశవాణి వార్షిక పోటీలలో మెట్లకు ద్వితీయ బహుమతి, తదితరాలు సొంతం చేసుకున్నారు. ఆయన సతీమణి ఇంద్రగంటి జానకీబాల ప్రముఖ రచయిత్రి. నవలా రచయిత్రిగా, రేడియో కళాకారిణిగా, లఘు కథల రచయిత్రిగా, కవయిత్రిగా సుపరిచితులు. కుమార్తె కిరణ్మయి కూడా లఘు చిత్రాలు తీస్తూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చు కున్నారు. కుమారుడు ఇంద్రకంటి మోహన కృష్ణ సినీ దర్శకునిగా మంచి గుర్తింపు పొందారు. దర్శకునిగా ఆయన తొలి చిత్రం 2004లో గ్రహణంకు భారత జాతీయ చలన చిత్ర పురస్కారం, ఉత్తమ నూతన దర్శకులుగా నంది పురస్కారంతో పాటు ఆ సినిమాకు 11 అవార్డులు దక్కడం విశేషం. 2006లో మాయాబజార్, 2008లో అష్టా చమ్మా, 2011లో గోల్కొండ హైస్కూల్, 2013లో అంతకు ముందు ఆ తర్వాత ( ఉత్తమ కథా రచయిత గా నంది అవార్డు), 2015లో బందిపోటు, 2016లో జెంటిల్ మాన్, 2017లో అమీతుమీ, 2018లో సమ్మోహనం, 2020లో వి. తదితర చిత్రాలలో తన ప్రతిభను చాటారు.

# హిందీ చిత్ర పరిశ్రమలో అగ్రగామి పృథ్వీరాజ్

పృథ్వీరాజ్ కపూర్ భారతీయ థియేటర్ కు ఆద్యుడు. హిందీ సినీ పరిశ్రమలో పేరొందిన నటుడు. కపూర్ వంశ పితామహుడు, ఆయనకు సంబంధించి ఐదు తరాలు హిందీ సినిమా రంగం (బాలీవుడ్)లో నటించడం విశేషం. పృథ్వీరాజ్ 1906, నవంబరు 3న పాకిస్తాన్ లోని లయాల్‌పూర్ వద్ద (ఇప్పుడు ఫైసలాబాద్) ఉన్న సముంద్రీలో మధ్య తరగతి, హిందూ ఖత్రి కుటుంబంలో జన్మించాడు. పృథ్వీరాజ్ పంజాబీ, హిందీ భాషలు మాట్లాడేవాడు. కపూర్ కుటుంబం పంజాబీ హిందూ మూలానికి చెందిన కుటుంబం. పృథ్వీరాజ్ కపూర్ ఈ కుటుంబం నుంచి మొట్టమొదటి సినిమా నటుడు. పాకిస్థానీ పంజాబ్ లోని సముంద్రి పట్టణంలో 1906లో జన్మించారు పృథ్వీరాజ్. ఆయన తండ్రి బసవేశ్వరనాథ్ కపూర్ పేష్వార్ లో భారత ఇంపీరియల్ పోలీస్ శాఖలో పోలీసు అధికారిగా పనిచేశాడు. పృథ్వీరాజ్ తాత సముంద్రి పట్టణానికి తహశీల్దారుగా వ్యవహరించేవారు. తన స్వస్థలమైన లిల్లాపూర్, పెషావర్లలో థియేటర్ ఆర్టిస్ట్ గా తన నటనా వృత్తిని ప్రారంభించాడు. 1928లో, పృథ్వీరాజ్ తన అత్త నుండి అరువు తెచ్చుకున్న కొంత డబ్బుతో బొంబాయికి (ఇప్పుడు ముంబై) వెళ్లి ఇంపీరియల్ ఫిల్మ్స్ కంపెనీలో చేరాడు. సంస్థలో సినిమాల్లో చిన్న పాత్రలు చేయడం ప్రారంభించాడు. 1929 లో కపూర్ తన మూడవ చిత్రం సినిమా గర్ల్ లో మొదటి ప్రధాన పాత్రను పొందాడు. దో ధారి తల్వార్ , షేర్-ఎ-అరా బి మరియు ప్రిన్స్ విజయ కుమార్ వంటి తొమ్మిది నిశ్శబ్ద చిత్రాలలో పృథ్వీరాజ్ నటించాడు. 1931 లో, భారత దేశంలో మొట్టమొదటి టాకీ, "ఆలం అరా" విడుదలైంది. ఆ చారిత్రక చిత్రంలో కపూర్ సహాయక పాత్ర పోషించాడు. ప్రఖ్యాత థియేటర్ నటుడిగా, పృథ్వీరాజ్ బ్రిటిష్ ప్లేహౌస్ అయిన గ్రాంట్ ఆండర్సన్ థియేటర్ కంపెనీలో చేరాడు. ఆయన చేరిన వెంటనే కంపెనీ ఇంగ్లాండ్ కు మారింది. 1946 లో, పృథ్వీరాజ్ కపూర్ పృథ్వీ థియేటర్స్ అనే థియేటర్ సంస్థను స్థాపించాడు, పృథ్వీరాజ్ పృథ్వీ థియేటర్లలో పెట్టుబడులు పెట్టాడు, ఇది భారతదేశం అంతటా చిరస్మరణీయమైన ప్రదర్శనలను అందించింది. ఆ నాటకాలు అత్యంత ప్రభావవంతమైనవి. భారత స్వాతంత్ర్య ఉద్యమం, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొనడానికి యువతను ప్రేరేపించాయి. 16 సంవత్సరాల కాలంలో థియేటర్ 2,662 ప్రదర్శనలను ప్రదర్శించింది. ఇందులో పృథ్వీరాజ్ ప్రధాన నటుడిగా నటించాడు. 1996లో, థియేటర్ యొక్క గోల్డెన్ జూబ్లీలో, ఇండియన్ పోస్ట్ రెండు రూపాయల పోస్టల్ స్టాంప్‌ను జారీ చేసింది. భారతీయ సినిమా 100 సంవత్సరాల సందర్భంగా, మరొక తపాలా బిళ్ళను ఇండియా పోస్ట్ 3 మే 2013 న విడుదల చేసింది. ఆయన ప్రసిద్ధ నాటకాల్లో ఒకటైన ఒక ముస్లిం మరియు హిందూ స్నేహితుడి కథ, 13 ఏప్రిల్ 1947న ప్రారంభమైన "పఠాన్" నాటకం. అది ముంబైలో దాదాపు 600 సార్లు వేదికపై ప్రదర్శించబడింది. 1950 దశాబ్దం చివరి నాటికి, ట్రావెలింగ్ థియేటర్ యుగం, సినిమా ప్రభావ కారణంగా అంతిమ దశకు చేరుకుంది. క్రమంగా పృథ్వీ థియేటర్ కార్యకలాపాలను నిలిపి వేసాడు. తన సొంత కుమారులతో సహా చిత్ర నిర్మాతల నుండి అప్పుడప్పుడు ఆఫర్లను అంగీకరించాడు. తన కుమారుడు రాజ్ కపూర్‌తో కలిసి 1951 చిత్రం అవారాలో కనిపించాడు. తరువాత, పృథ్వీ థియేటర్ ఇండియన్ షేక్స్పియర్ థియేటర్ సంస్థ "షేక్స్పియెర్నా" తో విలీనం అయ్యింది. సంస్థ 5 నవంబర్ 1978 న ముంబైలో పృథ్వీ థియేటర్ ప్రారంభోత్సవంతో శాశ్వత గృహాన్ని పొందింది. ఆయన చిత్రాలలో ఒకటి, కల్ ఆజ్ అవుర్ కల్, కపూర్ కుటుంబానికి చెందిన మూడు తరాలు – కుమారుడు రాజ్ కపూర్, మనవడు రణధీర్ కపూర్ మరియు పృథ్వీరాజ్.



పృథ్వీరాజ్ తండ్రి, దేవాన్ బాషేశ్వర్నాథ్ కపూర్ కూడా రాజ్ కపూర్ చిత్రం అవారాలో అతిథి పాత్రలో నటించారు. పృథ్వీరాజ్ ముగ్గురు కుమారులు రాజ్ కపూర్, షమ్మీ కపూర్, శశి కపూర్‌లు గొప్ప నటులే. భారతీయ సినిమా చరిత్రలో రాజ్ కపూర్‌ను "ది గ్రేటెస్ట్ షోమాన్"గా అభివర్ణిస్తారు. రాజ్ కపూర్ బాలీవుడ్ లో ప్రసిద్ధ నటుడే గాక, నిర్మాత, దర్శకునిగా కూడా మంచి కృషి చేశాడు. రాజ్ కపూర్ కుమారులు రణధీర్ కపూర్, రిషి కపూర్‌లు బాలీవుడ్ లో మంచి నటులుగా గుర్తింపు తెచ్చుకోగా, చిన్న కుమారుడు రాజీవ్ కపూర్ మాత్రం అంతగా రాణించలేదు. శశి కపూర్ కుమార్తె సంజన కపూర్ కూడా నటిగా మంచి గుర్తింపే తెచ్చుకున్నది. కానీ ఆమె చాలా తక్కువ సినిమాల్లో నటించింది. రణధీర్ కపూర్ నటి బబితాను వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు కరిష్మా కపూర్, కరీనా కపూర్. ఇద్దరు బాలీవుడ్‌లో బాగా రాణించినవారే. కరీనా మాత్రం ఇప్పటికి టాప్ హీరోయిన్‌గా కొనసాగుతున్నది. రిషి కపూర్ నటి నీతూ సింగ్‌ను వివాహం చేసుకున్నాడు. రణబీర్ కపూర్ వీరి కుమారుడే. బాలీవుడ్‌లో అగ్ర కథానాయకుల్లో ఒకరిగా గుర్తింపు పొందాడు రణబీర్. రాజకపూర్ కూతురు రితుకపూర్, రంజన్ నందల కుమారుడు నిఖిల్ నంద-అమితాబ్ బచ్చన్, జయ బచ్చన్‌ల కుమార్తె శ్వేత బచ్చన్‌ను వివాహం చేసుకున్నాడు. అలా కపూర్ కుటుంబం భారత దేశంలో ఐదు తరాల సినీ కళాకారులను కలిగి ఉన్న ఏకైక కుటుంబంగా మిగిలి పోయింది. ఆలం ఆరా (1931) (భారత మొదటి టాకీ సినిమా)బీ విద్యాపతి (1937)బీ సికందర్ (1941)బీ ఆవారా (1951)బీ ఆనంద్ మఠ్ (1952)బీ పర్దేశీ (1957)బీ మొఘల్ ఎ ఆజం (1960) (అక్బర్ చక్రవర్తి పాత్ర)బీ జిందగీ (1964)బీ ధాకూ మంగళ్.సింగ్ (1966)బీ హీర్ రాంఝా (1970)బీ కల్ ఆజ్ ఔర్ కల్ (1971)బీ సాక్షాత్కార-(కన్నడ) (1971)బీ తదితరాల్లో భిన్నమైన పాత్రలలో ప్రతిభ కనబరిచిన నటునిగా గుర్తింపు పొందాడు. ఆయన పంజాబీ చిత్రాలలో నానక్ దుఖియా సబ్ సంసార్ (1970) మరియు మేలే మిత్రాన్ దే (1972) లలో కూడా నటించాడు. మొఘల్ ఎ ఆజం (1960)లో అక్బర్ పాత్ర మరువలేనిది. 1954 లో ఆయనకు సంగీత నాటక అకాడమీ ఫెలోషిప్, మరియు 1969లో భారత ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డులను ప్రదానం చేసింది. ఎనిమిదేళ్ల పాటు నామినేటెడ్ రాజ్యసభ సభ్యుడిగా కొనసాగాడు. 1972 మే 29న (వయసు 70) మరణించాడు. పృథ్వీరాజ్ కు కుమారులు షంషేర్ రాజ్ (షమ్మీ) మరియు బల్బీర్ రాజ్ (శశి) (వారు ప్రసిద్ధ నటులు, చిత్ర నిర్మాతలుగా మారారు), కుమార్తె ఉర్మిలా సియాల్. ఆయన 1949-రాష్ట్రపతి మెడల్‌బీ 1954-సంగీత నాటక అకాడమీబీ ఫెలోషిప్. (సంగీత నాటక అకాడమీ ద్వారా)బీ 1956-సంగీత నాటక అకాడమీ అవార్డు (సంగీత నాటక అకాడమీ ద్వారా)బీ 1969-భారత ప్రభుత్వం నుండి పద్మభూషణ్ అవార్డులను అందు కున్నారు. ఆయనకు మరణానంతరం 1971 సంవత్సరానికి దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు లభించింది.

– రామ కిష్టయ్య సంగన భట్ల

# ఎన్నికల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఓటమి తప్పదా ?

**ఎ. కొండూరు మే 28 (ఆంధ్రపత్రిక) :** 20 24 ఎన్నికలం ఎన్డీయే దాని మిత్రపక్షాలకు ఓటమి తప్పదనే సంకేతాన్ని ఇస్తున్నాయని మంగళవారం మండల కేంద్రమైన ఎ. కొండూరులో డి హరినాథ్ విలేకరులతో మాట్లాడుతూ. ఓటర్లను ప్రభావితం చేయటానికి ఆడిన నాటకంలో భాగంగా సాక్షాత్తు దేశ ప్రధాని మోడీ నెంబర్ గేమ్400 సీట్లు రావటం లేదనిహెూం మంత్రి అమిత్ షా ప్రకటన ద్వారా స్పష్టమైందని, ఎన్డీఏ కోటకు బీటలు వారనున్నాయని సిపిఐ ఎంఎల్ లే లిబరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి హరినాథ్ విమర్శించారు. ఉత్తరాది నుండి ఇండియా కూటమి బలం పుంజుకుంటోంది. దక్షిణాదిన కర్నాటక తో పాటు తెలంగాణలో సొంత బలం పెంచుకొని కేరళ తమిళనాడులో ఇండియా కూటమి మద్దతు పొందటంలో సఫలీకృతమయ్యారు. బీహార్ యూపీ ల్లో బిజెపికి ఎదురుగాలి వీస్తోంది. హర్యానాలో సైతం అగ్నివీర్ స్కీం, మద్దతు ధర కోసం రైతాంగ ఆందోళన బిజెపి వ్యతిరేకంగా మారాయి. సైన్యంలోనూ వ్యవసాయంలోనూ కీలకపాత్ర వహించే జాట్ జనాభా 24 శాతం పైగా అగ్ని వీర్ పథకాన్ని వ్యతిరేకిస్తున్నారు. లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా బాధితుల పక్షానరెజ్లర్ ఉద్యమించిన విషయం లో బ్రిజ్ భూషణ్ చరణ్సింగ్ పై చర్యలు చేపట్టకపోవడం వల్ల బిజెపికి ప్రతికూలత ఏర్పడిందని హరినాథ్ తెలిపారు. కాంగ్రెస్ ఆమ్ ఆద్మీ కలిసి పోటీ చేయటం వల్ల బిజెపి బలం తగ్గింది.ప్రశాంత కిషోర్ లాంటివాళ్ళు అంచనాలు తలకిందులు చేసే విధంగా ఫలితాలు రాబోతున్నాయి." మోడీ" కి నటనలో వాక్ చాతుర్యంలో"ఆస్కార్ అవార్డు" ఇవ్వాల్సిందేనని,. మొదట విడత ఎన్నికల నుండి నేటి వరకు ఆయన ప్రసంగాలు పరిశీలిస్తే రెండు నాలుకల ధోరణికి అద్దం పడుతున్నాయని హరినాథ్ విమర్శించారు. రాజ్యాంగం నుండి రిజర్వేషన్ల వరకు



చివరికి" మంగళ సూత్రాలను" కూడా ప్రచార అస్త్రాలుగా ఉపయోగించుకునే దుస్థితికి దిగజారారు. ఇండియా కూటమి అధికారంలోకొస్తే అయోధ్య బాలరామమందిరంపై బుల్డోజర్ పెట్టి కూల్చివేస్తారని మోడీ అవాకులు చెవాకులు పేలుతున్నారని హరినాద్ ఆరోపించారు.భారతదేశ లౌకిక వ్యవస్థకు ,ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలిగించే విధంగా బుల్డోజర్ పాలన మూడోసారి హ్యాట్రిక్ సాధించడం ద్వారా కొనసాగించాలని కలలు కంటున్నారు .మెజారిటీ వర్గాలను ద్వితీయ శ్రేణి పౌరులుగా మార్చాలని ఇండియాకుటమిఉద్దేశం అని హిందువులను రెచ్చగొడుతున్నారని హరినాథ్ ఆక్షేపించారు.హెూం మంత్రి అమిత్ షా జమిలి రాగం వినిపిస్తున్నారు .ఉమ్మడి పౌరస్మృతి (యూ సి సి) అమలు జరుపుతామని చెప్తున్నారు. ఇండియా కూటమి మతప్రాతిపదికన రిజర్వేషన్ ఇచ్చేలా రాజ్యాంగం తిరగరాయాలని భావిస్తున్నారని ఆరోపణలు చేస్తున్నారని హరినాథ్ అన్నారు. ఆర్ఎస్ఎస్ వర్గాలలోను బాలరాముడు ప్రతిష్ట నుండి అంతా తానై మోడీ వ్యవహరించడంతో అసంతృప్తి రగులుతోంది. ప్రపంచ ఆకలి సూచీలో 125 దేశాల్లో మన దేశం 111 వ స్థానంలోఅమృతోత్సవాలు జరుపుకుంటున్న వేళ బిజెపి పాలన సిగ్గుపడేలా ఉంది. మోడీ అచ్చేదిన్ మంచి రోజులు వచ్చాయా అని హరినాథ్ ప్రశ్నించారు .అమృత కాల్ అని ప్రజల్ని ఎంతకాలం మోసగిస్తారు .సామాజిక ఆర్థిక సర్వే నిర్వహించకుండా ఎందుకు అడ్డుకుంటున్నారు, కులాల వారీగా జనగణన ఎందుకు చేపట్టలేదు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీ ఒక్కో జన్ధన్ ఖాతాలో 15 లక్షలు వేస్తానన్న హామీ నెరవేర లేదు. విదేశాల నుండి ఒక్క పైసా నల్లధనాన్ని తీసుకురాకపోగా స్వదేశంలో ఎలక్ట్రోరల్ బాండ్స్ రూపంలో స్కాం కోట్ల రూపాయలు అవినీతి చేశారని క్విడ్ ప్రోకో ద్వారా దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టారని హరినాథ్ ధ్వజమెత్తారు. దేశ అత్యున్నత న్యాయస్థానం బాండ్స్ రద్దు చేసింది. ఈ డి ,ఐ డి, సిబిఐ చివరికి ఎన్నికల కమిషన్ ని కూడా ప్రతిపక్షంపై కక్ష తీర్చుకునేందుకు ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేసే విధంగా మోడీ పాలన కొనసాగింది. మోడీ హటావో దేశ్ బచావో నినాదంతో యావత్ భారతదేశం నిరసన ఆందోళన ఓట్ల రూపంలో సునామీలా మతోన్మాద ఫాసిస్ట్ శక్తులను వారికి మద్దతు ఇచ్చే పార్టీలకు 20 24 ఎన్నికలు గుణపాఠం నేర్పనున్నాయని హరినాథ్ తెలిపారు.

## గణిత శాస్త్రం పట్ల ప్రతి ఒక్కరూ మక్కువ పెంచుకోవాలి



**మైలవరం, మే 28: (ఆంధ్రపత్రిక) :** గణిత శాస్త్రం పట్ల విద్యార్థినీ విద్యార్థులు మక్కువ పెంచుకోవాలని స్థానిక ఆక్స్ఫర్డ్ స్కూల్ ఉపాధ్యాయులు ఎం శ్రీనివాస్ సూచించారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన తరగతులలో భాగంగా మంగళవారం నాడు విద్యార్థిని విద్యా ర్థులకు ఆయన గణిత శాస్త్రం పై మె లకువలను నేర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గణిత శాస్త్రం పై పట్టు పెంచుకోవాలని పరీక్షలలో అధిక మార్కులు సాధించేందుకు గంట శాస్త్రం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థిని విద్యార్థులు వేసవి సెలవులలో సమయాన్ని వృధా చేసుకోకుండా గ్రంథాలయంలో నిర్వహించే వేసవి విజ్ఞాన తరగతులను సద్వినియోగం చేసుకో వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### యెర్నేని సీతాదేవి పార్థీవదేహానికి

## ఘన నివాళులు

**- కాగిత కృష్ణ ప్రసాద్**



**బంటుమిల్లి 28 మే (ఆంధ్రపత్రిక) :** కలిదిండి మండలం కొండూరు గ్రామంలో ఇటీవల గుండెపోటుతో అకాల మరణం చెందిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు,విజయ డెయిరీ డైరెక్టర్ యెర్నేని సీతాదేవి పార్థీవదేహాన్ని సంద ర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన పెడన నియోజకవర్గం జనసేన బిజెపి బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# తెలుగుజాతి గర్వించదగ్గ నేత అన్న ఎన్టీఆర్

**ఇబ్రహీంపట్నం, కొండపల్లి పార్టీ కార్యాలయాలలో ఘనంగా అన్న ఎన్టీఆర్ జయంతి నివాళులర్పించిన ఎన్డీఏ కూటమి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్**



**మైలవరం, మే 28: (ఆంధ్రపత్రిక):**ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్న ఎన్టీఆర్ ని అవమానపరచిందని, ఆ సమయంలో ఎంతోమంది ప్రజలు బాధపడ్డారని మైలవరం తెలుగుదేశం పార్టీ మహాకూటమి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత నందమూరి తారకరామారావు 101వ జయంతిని ఇబ్రహీంపట్నం, కొండపల్లి మున్సిపాలిటీలోని పార్టీ కార్యాలయాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ మహాకూటమి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ఎన్టీఆర్ ప్రతిమలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేకులు కట్ చేసి పంచుకున్నారు. జోహార్ అన్న ఎన్టీఆర్ అంటూ నినదించారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం పిలుపు మేరకు సాధారణ ఎన్నికల నేపథ్యంలో కోడ్ అమలులో ఉండటంతో నిబంధనల ప్రకారం పార్టీ కార్యాలయాలలోనే ఎన్టీఆర్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని చాటి చెప్పిన మహెూన్నత నేత ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. తెలుగుజాతి గర్వించదగ్గ మహా నాయకుడు అని పేర్కొన్నారు. దేశ రాజకీయ రంగాన్ని, తెలుగు సినిమా రంగాన్ని, మలుపు తిప్పి నూతన చరిత్రకు నాంది పలికిన మహెూన్నత వ్యక్తిత్వం ఎన్టీఆర్ సొంతమన్నారు. యువకునిగా ఉన్న నాటి నుంచే జీవితంలో ఆయన అధిరోహించిన ప్రతి మెట్టు తన స్వయంకృషితో సాధ్యమైనదేమన్నారు. పార్టీ స్థాపించిన ఆనతి కాలంలోనే తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించి చరిత్ర సృష్టించారన్నారు. పేదలకు కూడు, గుడ్డ, నీడ కల్పించాలనే దృఢ నిశ్చయంతో ఆయన పాలన కొనసాగిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిన ఆద్యుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినా కళాత్మక దృక్పథం, నైపుణ్యం, కష్టపడి పని చేసే తత్వంలో ఏ మాత్రం మార్పు రాలేదన్నారు. అన్న ఎన్టీఆర్ నిత్యం ప్రజల గురించి ఆలోచిస్తూ, ఇంతకంటే గొప్పగా ఎలా చేయాలి అని అన్వేషిస్తూ ప్రతి అడుగులో ప్రజాభిమానాన్ని చూరగొన్నారన్నారు. ఎన్టీఆర్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయమకన్నారు. అందరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. అన్న ఎన్టీఆర్ ఆశయాలను సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ మహాకూటమి నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, మహాకూటమి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### మాచవరంలో ఘనంగా జరిగిన

## ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**కోడూరు, మే 28 (ఆంధ్రపత్రిక) :** మరణం లేని వ్యక్తి అన్న ఎన్టీఆర్ అని చిత్ర పరిశ్రమలో కానీ రాజకీయ రంగం లోకాని వ్యక్తిగత జీవితంలో గాని తిరుగులేని శక్తి అన్న ఎన్ టి ఆర్ అని అలాంటి వ్యక్తి యొక్క జీవిత చరిత్ర గురించి తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడి మీద ఉంది అని కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బండే శ్రీనివాసరావు అన్నారు. కోడూరు మండలం మాచవరం గ్రామంలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకుల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద జరిగిన ఎన్టీఆర్ 101వ జయంతి కార్యక్రమంలో పై విధంగా అన్నారు. ముందుగా అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేకును కోసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పిల్లి మల్లికార్జున రావు, మద్దూరి కాంతారావు, తోట రాంబాబు, తోట సాంబశివరావు, రేపల్లె ప్రతాప్, మింగు శివయ్య ,కూరాకు వరప్రసాద్, కూరాకు శివయ్య, అప్పికట్ల సుబ్రమణ్యం ,మింగు రాంబాబు ,అడపాల కామేశ్వరరావు, జరుగు చిన్న బుజ్జి, ముత్తిరెడ్డి అర్జున్ రావు, అప్పికట్ల ఆంజనేయులు, కైతేపల్లి పానకాలు, విశ్వం శెట్టి సాంబశివరావు మరియు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున హాజరై అన్న ఎన్టీఆర్ కు నివాళులర్పించారు.

# పేదల పాలిట పెన్నిధి

## నందమూరి తారకరామారావు



**నూజివీడు మే 28 (ఆంధ్రపత్రిక) :** పేదల పాలిట నందమూరి తారకరామారావు పెన్నిధి అని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన,బిజెపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కొలుసు పార్థసారధి కొనియాడారు. ముసునూరు మండలం వేల్పుచర్ల గ్రామంలో అన్న నందమూరి తారక రామా రావు జయంతి వేడుకలలో ఆయన హాజరయ్యారు. సీనియర్ టీడీపీ నాయకుడు మానం ఘంటేశ్వరరావు చేత కేక్ కట్ చేసి అభిమానులకు కేకులు పంచిపెట్టారు. అనంతరం వేల్పుచర్ల గ్రామంలో ఇటీవలే వివాహం జరిగిన బడుగు రంజిత్,శైలు ఇంటికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## యుగపురుషుడు తారక రాముడు

**ఆగిరిపల్లి మే 28 (ఆంధ్రపత్రిక) :** ఆగిరిపల్లి మండలంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన ఆగిరిపల్లి లో తెలుగు తమ్ముళ్లు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పామర్తి నరసింహారావు ఆధ్వర్యంలో స్వర్గీయ ఎన్టీ రామారావు కు నివాళులర్పించారు . ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా పామర్తి నరసయ్య మాట్లాడుతూ ఎన్టీ రామారావు యుగ పురుషుడని, మంచి రాజకీయవేత్తని, మంచి నటుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంగిడేశ్వరరావు, శ్రావణ్ కుమార్, విక్టర్ బాబు, సీతయ్య, శరనాల సాంబయ్య మొదలవారి పాల్గొన్నారు. ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు కొండా మంగయ్య ఆధ్వర్యంలో సగరబజారులో







స్వర్గీయ రామారావుకు నివాళులర్పించారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేశారు. ముఖ్య అతిథిగా నూజివీడు తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త మదుపల్లి గోపాల కృష్ణ కుమార్ హాజరయ్యారు ఈ సందర్భంగా కొండ మంగయ్య మాట్లాడుతూ అన్నగారు అంటే గుర్తుకు వచ్చేది ఎన్టీరామారావు అని ఈయన 1923 మే 28 సాయంత్రం 4.32 నిమిషములకు పామర్రు మండలం నిమ్మకూరు గ్రామంలో జన్మించాలని తెలిపారు. మదుపల్లి గోపాల్ స్వర్గీయ నందమూరి తారక రామారావు గురించి మాట్లాడుతూ ఎన్టీ రామారావు మంచి రాజకీయ వేత్తని , , చిన్నప్పటినుంచి నటనపై అభిమానం ఎక్కువని ఈయన నిర్మాత, మంచి చిత్రకారుడు అని ,మంగళగిరిలో 21 రోజులు పాటు సబ్ రిజిస్టర్ ఉద్యోగం చేశారని, కొంతకాలం పాటు ముద్రణాలయం కూడా నడిపారని, 1942 మే నెలలో తన మేనమామ కూతురుతో ఆయనకు వివాహమైనది, పట్టుదల కలవాడని, దీక్షపరుడని, రాజకీయాలలో కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించారని,ముఖ్యమంత్రిగా ప్రజలకు ఎంతో సేవ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి రంగారావు, నంద్యాల ఆంజనేయులు, కఠారి వెంకటేశ్వరరావు, రెడ్డి పెద్ద వెంకటేశ్వరావు, ఎద రంగారావు, మొదలగువారు షుమారు వందమంది తెలుగు తమ్ముళ్లు పాల్గొన్నారు.

### ఘనంగా నందమూరి తారక రామారావు

# 101వ జయంతి వేడుకలు



**ఎ. కొండూరు మే 28 (ఆంధ్రపత్రిక) :** మండల కేంద్రమైన ఎ. కొండూరులో మంగళవారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు 101 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి తిరువూరు మాజీ ఏఎంసి చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి ప్రసంగిస్తూ భారతదేశ చరిత్రలో ఎన్టీ రామారావు చరిత్ర సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుందని ఆయనకు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. పౌరాణికాలలో ఆయన చేసిన పాత్రలు అద్వితీయమన్నారు. ఇందిరా గాంధీ నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు అన్నారు. సామాన్యులకు కూడు గుడ్డ నీడ కల్పించాలని పరితపిస్తూ కిలో రెండు రూపాయలకే బియ్యం పథకం జనతా వస్త్రాలు ఎన్టీఆర్ గృహ కల్పన రూపొందించారన్నారు రైతాంగానికి వ్యవసాయానికి స్లాబ్ రూపంలో విద్యుత్ అందజేసిన ఘనుడు ఎన్టీఆర్ మాండలిక వ్యవస్థను ఏర్పాటులో నూ. గ్రామకరణాలను పట్వారిలను రద్దు చేయడంలో కీలక పాత్ర వహించారు. తమిళనాడు రాష్ట్రంలో ప్రజల దాహార్తిని తీర్చటానికి తెలుగు గంగా ప్రాజెక్టు రూపకల్పన చేశారన్నారు. నేషనల్ ఫ్రంట్ చైర్మన్ గా దేశ రాజకీయాల్లో ఎనలేని ముద్ర వేసుకున్నారు రాష్ట్రాల హక్కుల విషయంలో ఏనాడు కేంద్రంతో రాజీ పడలేదన్నారు. తెలుగు వాడు దేశ విదేశాల్లో గర్వపడేలా ఎన్టీఆర్ సంస్కరణలు తెచ్చారన్నారు. తెలుగువాడి ఆత్మగౌరవాన్ని ప్రపంచ దేశాల్లో వెలిగెత్తి చాటిన మహెూన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు అని కొనియాడారు. అంతకుముందు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వనపర్ల దేవిద్రాజు పిన్నమనేని శ్రీనివాసరావు తిరువూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పిట్టా చైతన్య ఎం.గోపి మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి సాదంనరసింహారావు ఎం హరిబాబు తరిగొప్పల హుస్సేన్ కొప్పుల సౌరి సిపాయి షేక్ యాసిన్ షేక్ మొహియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు

## ఇంజనీరింగ్ కళాశాల ప్రతిభకు గుర్తింపు

**ఆగిరిపల్లి, మే 28 (ఆంధ్రపత్రిక) :** ఆగిరిపల్లి మండలం ఆగిరిపల్లి గ్రామ సమీపాన ఉన్న ఎన్ఆర్ఐ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కి ఏ ఐ సిటిఈ న్యూఢిల్లీ వారు మార్గదర్శిని ప్రాజెక్టు మంజూరు చేసినట్టు ఈనెల 27 (సోమవారం)జరిగిన కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం చైర్మన్ ఆర్ వెంకట్రావు తెలియజేశారు .ఈ ప్రాజెక్టు ప్రకారం ఎన్నారై విద్యాసంస్థలు ఆగిరిపల్లి పరిసర ప్రాంతాల్లో గల ఐదు ఇంజనీరింగ్ కళాశాలలకు(ఆర్కే ఇంజ



నీరింగ్ కళాశాల, విజయ ఇంజనీరింగ్ కళాశాల, వికాస్ ఇంజనీరింగ్ కళాశాల, సారథి ఇంజనీరింగ్ కళాశాల, ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల లకు నాక్ మరియు ఎన్బీఏ అక్రిడేషన్ ప్రక్రియలు ఎన్నారై విద్యాసంస్థల అధ్యాపకులు సూచనలు సలహాలు ద్వారా వారి కళాశాలలో నాకు, ఎన్ బి ఏ పొందుటకు తోడ్పడతారని చైర్మన్ ఆర్ వెంకట్రావు తెలిపారు. అవుట్ కం బెస్ట్ ఎడ్యుకేషన్ లో నాక్, ఎన్ బి ఏ అక్రిడేషన్లు ప్రతి ఇంజనీరింగ్ కళాశాలలకు కీలకమైన ఈ సమయములో ఎన్ఆర్ఐ ఎక్స్పెక్ట్ టైజ్ ద్వారా సహా ఇంజనీరింగ్ కళాశాలలకు తోడ్పడి వారి అభివృద్ధిలో భాగస్వాములు అవుతామని కళాశాల ప్రిన్సిపాల్ సి నాగరాజు తెలియజేశారు .ఈ ప్రాజెక్టు కన్వీనర్గా సి ఎస్ సి విభాగ అధిపతి డి సునీత వ్యవహరిస్తారని ఈ మేరకు ఆయా కళాశాలలో ప్రిన్సిపల్స్ ఈనెల 27న (సోమవారం) న హాజరై ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశార ని ప్రిన్సిపాల్ నాగభాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ జి సాంబశివరావు, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ రోశయ్య, మొదలగువారు పాల్గొన్నారు.

### సంక్షేమ ఫలాలను ప్రజల చెంతకు తెచ్చిన ఘనత

## తెలుగుదేశం పార్టీదే



**నూజివీడు మే 28 (ఆంధ్రపత్రిక) :** ప్రజా సంక్షేమ పథకాలను దిగ్విజయంగా అమలు చేసి ప్రజలందరికీ సంక్షేమ ఫలాలను చేరువచ్చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ దేనని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు నూజివీడు లోని ఆయన కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కూడు గుడ్డ గూడు పేరుతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదలందరికీ రెండు రూపాయలకే కిలో బియ్యం పక్క నివాస గృహాలు మంజూరు జనతా వస్త్రాలను అందించి జాతీయస్థాయిలో ప్రజా సంక్షేమ పథకాల అమల్లో ఆదర్శవంతంగా నిలిచారన్నారు తిరిగి రాజకీయాలకు అతీతంగా ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలందరికీ చేరువ కావాలంటే తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించాలన్నారు చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు రాష్ట్ర ప్రజలు తమ తీర్పును ఈవీఎంలలో నిక్షిప్తం చేశారని నాలుగవ తేదీ అనంతరం రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న రాక్షస ప్రభుత్వానికి చరమగీతం పాడుతున్నామన్నారు ఎన్నికల అనంతరం కూడా వైసిపి నాయకులు తమ మైండ్ గేమ్ ను కొనసాగిస్తున్నారని కొనసాగించడం దారుణమన్నారు ఈ సర్వేలు ఏం చెప్పినా చంద్రబాబును ముఖ్యమంత్రిగా కాకుండా ఏ శక్తి ఆపలేదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడం జరిగింది.

# టిడిపి సీనియర్ నాయకుడు, గొర్రెపాటి గోపీచంద్ సేవలు మరువలేనివి

**మచిలీపట్నం 28 మే (ఆంధ్రపత్రిక) ;** కుల మతాలకు అతీతంగా గొర్రెపాటి గోపీచంద్ పేద ప్రజలకు అండగా నిలబడతారు. పేద ప్రజల కష్టం తెలిసిన వ్యక్తి గొర్రెపాటి గోపీచంద్. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని మచిలీపట్నం సిడింబి అగ్రహారంలో ఆయన నివాసంలో పలువురు టిడిపి నాయకులు, మంగళవారం గొర్రెపాటి గోపీచంద్ పేద ప్రజలకు చేస్తున్న సేవలను అభినందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు, మాదివాడ వెంకట నరసింహారావు, తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్ లు మాట్లాడుతూ..తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి స్వర్గీయ అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న గొర్రెపాటి గోపీచంద్ లాంటి సీనియర్ నాయకుడు సేవలు మరువలేనివి అన్నారు. గొర్రెపాటి గోపీచంద్ గొర్రెపాటి భాను మెమోరియల్ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులను చదివిస్తూ పేద విద్యార్థుల భవిష్యత్తుకు కుల మతాల కు అతీతంగా బంగారు బాటలు వేస్తున్న మహనీయుడు గొర్రెపాటి గోపీచంద్ అన్నారు. కరోనా కష్టకాలంలో గొర్రెపాటి గోపీచంద్ కులం, మతం, ప్రాంతం చూడకుండా ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్లు ఉచితంగా పంపిణీ చేసి ఎంతోమంది ప్రాణాలు కాపాడిన మహనీయుడు గొర్రెపాటి గోపీచంద్ అన్నారు. గొర్రెపాటి భాను మెమోరియల్ ట్రస్ట్ ద్వారా విద్యార్థిని విద్యార్థులను చదివించడమే కాకుండా వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి పేద ప్రజలకు ఎంతో సాయంగా నిలుస్తున్నారు గొర్రెపాటి గోపీచంద్ అన్నారు.



పేదవారి కష్టం తెలిసిన గొర్రెపాటి గోపీచంద్‌కు భగవంతుడు మంచి ఆయురారోగ్యాలు ఇచ్చి పేదవారికి మరింత అండగా పలు సేవా కార్యక్రమాలు చేసే శక్తిని భగవంతుడు గొర్రెపాటి గోపీచంద్ కు ఇవ్వాలని గొర్రెపాటి గోపీచంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయనకు అభినందనలు తెలియజేయడం జరుగుతోంది అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, పి. వి. ఫణి కుమార్, మాదివాడ వెంకట నరసింహారావు లతోపాటుగా గంజాల రవికుమార్, కొనకళ్ళ భాను, బత్తిన అగస్తేశ్వర రావు, కే అరుణ్ కుమార్, టంకాల రమణ, కోమటి వెంకటేశ్వరరావు, హుస్సేన్ తదితరులతో పాటుగా టిడిపి లీగల్ సెల్ నాయకులు, కొనకళ్ళ రాధాకృష్ణ, అద్దేపల్లి నిరంజనరావు తదితరులు పాల్గొని టిడిపి సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ జన్మదినం సందర్భంగా ఆయనను సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# రాబోయే పాలకులు విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

## ప్రముఖ సోషలిస్ట్ ఆలపాటి ప్రకాష్

**మచిలీపట్నం 28 మే (ఆంధ్రపత్రిక) ;** రాబోయే పాలకులు ఉచిత విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రజా సంక్షేమానికి నిరంతరం పాటుపడాలని ప్రముఖ సోషలిస్ట్ ఆలపాటి ప్రకాష్ కోరారు. మంగళవారం స్థానిక సిరి కృష్ణ థియేటర్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నూతన పాలకులు నిస్వార్థంగా నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పాటుపడాలని ఉచిత విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ప్రముఖ సోషలిస్ట్ నాయకులు ఆలపాటి ప్రకాష్ అన్నారు. నూతన పాలకులు స్వార్థ రాజకీయాలను విడనాడాలని, ప్రజా సంక్షేమానికి పాటుపడాలని అన్నారు. ప్రజలకు కావలసింది అమ్మఒడి, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్ కాదని ప్రజారక్షణ కొరకు విద్య, వైద్యాన్ని ఉచితంగా అందించడమే ధ్యేయంగా నూతన ప్రభుత్వం పని చేయాలని అన్నారు. ఓటు రాజకీయాల కోసం కరెంటును ఉచితంగా ఇవ్వకండని దీనివల్ల మధ్యతరగతి కుటుంబీకులు పడే బాధలను గ్రహించండని అన్నారు. తక్షణమే పాలకులు కరెంటు చార్జీలు తగ్గించాలని కోరారు. వంటగ్యాసు నిత్యవసర వస్తువులను కొంత సబ్సిడీ ప్రభుత్వమే భరించి, దళారుల నుంచి ప్రజలను రక్షించాలని, రాజకీయ ప్రయోజనాల కోసం పనిచేయవద్దని తెలిపారు. గవర్నమెంట్ అధికారులు ఇచ్చే సలహాలు కాకుండా, ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు ప్రజల సలహాలను వినడం నేర్చుకోవాలని ప్రజల యొక్క విజ్ఞాపనలను విని వారి అవసరాలను గుర్తించాలని అన్నారు. స్వచ్ఛమైన, పారదర్శకమైన, నీతివంతమైన పరిపాలనను ప్రజలకు అందించాలని కోరారు. పోలీసులు కూడా వారి విధులు చిత్తశుద్ధితో, నీతి నిజాయితీలతో నిర్వహించేలాగా పాలకులు చూడాలని వారి పనులకు అడ్డుపడకుండా పరిపాలన సాగించాలని పోలీస్ విధులను



సక్రమంగా నిర్వహించే విధంగా ప్రజలను కాపాడాలని, పోలీస్ స్టేషన్ కి వెళ్లిన ప్రతి పౌరుడికి న్యాయం జరిగేలా చూడవలసిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరికృష్ణ థియేటర్ ప్రొప్రైటర్ వేమూరి బాలరత్నం, మాజీ జెడ్పిటిసి అంబటి కాంతారావు, చలమల శెట్టి శ్రీకృష్ణ , పుప్పాల రామాంజనేయులు, గోళ్ళ రవి చంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు

## సంక్షేమ పథకాలకు అద్యుడు,సంక్షేమ పథకాల సృష్టికర్త నందమూరి తారక రామారావు

**ధర్మవరం మే 28 (ఆంధ్రపత్రిక ):** తెలుగుజాతి గౌరవాన్ని, ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నతమైన వ్యక్తి నందమూరి తారక రామారావు సమాజమేదేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ప్రతి పేద కుటుంబానికి కూడు- గూడు- గుడ్డ అందించాలని పరితపించిన వ్యక్తి ఎన్టీఆర్ అటువంటి నాయకుడు 101 వ జన్మదిన వేడుకలను వేడుకలను ధర్మవరం పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పట్టణ తెదేపా కార్యాలయంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి తెదేపా నాయకులు పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటిగా సంక్షేమ పథకాలను పేద ప్రజల ముందుకు తెచ్చిన మహానుభావుడు నందమూరి తారక రామారావు అని సంక్షేమ పథకాలకు దిక్సూచిగా తెలుగుదేశం ప్రభుత్వాలు పనిచేయడం గర్వించదగ్గ విషయమని,తెదేపా నాయకులు పేర్కొన్నారు. అలాగే ఆయన పేద ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ప్రతి పేద కుటుంబానికి సహాయం చేయాలని ఏకైక లక్ష్యంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే ఏకైక నినాదంతో ప్రతి పేదవానికి కూడు, గూడు,గుడ్డ అందించాలని పరితపించిన మహోన్నతమైన వ్యక్తి నందమూరి తారక రామారావు అని ప్రభుత్వ రేషన్ షాపులు ద్వారా రెండు రూపాయలకే కిలో బియ్యం అందించి





పేద ప్రజల ఆకలి తీర్చిన వ్యక్తి ఎన్టీఆర్ అని దేశంలో ఎక్కడా లేనివిధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు పక్కా గృహాలు కట్టించి పేద కుటుంబాలకు గూడు కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్ అని ప్రభుత్వ రేషన్ షాపుల ద్వారా జనతా వస్త్రాలను అందించి ప్రతి పేదవాడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి ఎన్టీఆర్ అని తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్టీఆర్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన చూపిన బాటలోనే ప్రస్తుత జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు గారు ఆంధ్రప్రదేశ్ ప్రజల సంక్షేమం కోసం పార్టీని ముందుకు తీసుకు వెళ్తున్నారని ఈ సందర్భంగా తెదేపా నాయకులు గుర్తు చేశారు.

**మాజీ మంత్రి పరిటాల సునీతమ్మ పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్న తెదేపా శ్రేణులు**

మాజీ మంత్రివర్యులు పరిటాల సునీతమ్మ యొక్క పుట్టినరోజు సందర్భంగా ధర్మవరం పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు సునీతమ్మ యొక్క పుట్టినరోజును పురస్కరించుకొని పార్టీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేసి ఆనందం పంచుకున్నారు ఈ సందర్భంగా తెలుగు మహిళలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ సందర్భంగా తెదేపా నాయకులు,మహిళలు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో రాప్తాడు నుంచి సునీతమ్మ ఘనవిజయం సాధించబోతున్నారని చంద్రబాబు నాయుడు గారి మంత్రివర్గంలో పరిటాల సునీతమ్మ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని తెదేపా నాయకులు మహిళలు ఆనందంతో అన్నారు.

# పైప్ లైన్ మరమ్మత్తులకు కృషి

## పంచాయతీ కార్యదర్శి నూరుల్లా

**నందికొట్కూర్ మే 28 (ఆంధ్రపత్రిక) ;** నందికొట్కూరు మండల పరిధిలోని10 బొల్లవరం గ్రామంలో పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తులు ఏర్పాటు వల్ల త్రాగు నీటి సమస్య పరిష్కారం అవుతుందని గ్రామపంచాయతీ కార్యదర్శి నూరుల్లా మంగళవారం, పైపులను మరమ్మతులు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎప్పటికప్పుడు పైప్లైన్ మరమ్మత్తులు పైప్ లైన్‌కు వాల్ లను ఏర్పాటు చేయడం వల్ల గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. కాబట్టి గ్రామంలోని ఎక్కడైనా పైప్ లైన్ లీకేజీలు ఉంటే మా దృష్టికి మా దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కారం చేస్తామని అన్నారు.,



# ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

## - నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గౌరు వెంకట్ రెడ్డి

**నందికొట్కూర్ మే 28 (ఆంధ్రపత్రిక) ;** పేదల పాలిట పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేద్దామని నందికొట్కూర్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గౌరవ వెంకట్ రెడ్డి కోరారు, పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ 101వ జయంతిసందర్భంగా నందమూరి తారక రామారావు, ఈ కార్యక్రమంలో చిత్రపటానికి పూలమాలవేసి గౌరువెంకట్ రెడ్డి,టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయ సూర్య,ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 4న వెలువడే ఎన్నికల ఫలితాల్లో తెలు గుదేశం పార్టీ ఘనవిజయం సాధిస్తుందని, దిమానువ్యక్తం చేశారు, గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందిందని అన్నారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, పట్టణ మండల నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు,



# శ్రీనివాస బాలాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

**హిందూపురం, మే 28 (ఆంధ్రపత్రిక) ;** పట్టణంలోని బాలయేసు డిగ్రీ కళాశాలలో జూన్ 1వ తేదీన మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు శ్రీనివాస బాలాజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాలాజీ రెడ్డి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీనివాస్ బాలాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వర్క్ ఎక్స్ సంస్థ వారు టాటా ఎలక్ట్రానిక్స్ కంపెనీలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పించేందుకు ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నారని, ఈ జాబ్ మేళాను జూన్ 1వ తేదీన పట్టణంలోని బాలయేసు డిగ్రీ కళాశాలలో ఉదయం 10 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నియామకాలు చేపడతారన్నారు. ఈ జాబ్ మేళాలో పాల్గొనటానికి కనీస విద్యార్హత పదవ తరగతి నుండి డిగ్రీ పాస్ ఫెయిల్ అయిన విద్యార్థులు అర్హులన్నారు. హిందూపురం, పుట్టపర్తి, కదిరి, పెనుగొండ, సోమందేపల్లి మండల గ్రామీణ నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9513133003 కు సంప్రదించాలన్నారు.

# పురం మనదే... రాష్ట్రం మనదే...

## -4న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయోత్సవానికి అందరూ సిద్ధం కండి...

**హిందూపురం, మే 28 (ఆంధ్రపత్రిక) ;** ఈ సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా మళ్లీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి వుంటారని, అలాగే హిందూపురం నియోజకవర్గంలో వైయస్సార్సీపి జెండాను 40 ఏళ్ల తర్వాత ఎగరవేస్తున్నామని వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక వేణురెడ్డి అన్నారు. మంగళవారం లేపాక్షి మండలంలోని నాయకులు, కార్యకర్తలతో దీపిక వేణురెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వేణురెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయడంతో భారీ మెజారిటీతో మన హిందూపురంలో గెలవడం తధ్యమన్నారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఒక సైనికుడిలా పార్టీ గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్పిటిసి బాణాల శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ లీలావతి, సర్పంచులు ఆదినారాయణ, వసుంధర ప్రభాకర్, నిర్మల వేణుగోపాల్, మంజునాథ్, ఎంపీటీసీలు ఆదినారాయణ, జె కె ప్రభాకర్, అశ్వత్తప్ప, జై కిషన్, బోర్ల అంజన రెడ్డి, నాగరాజు, అగ్రి అడ్వైజరి బోర్డు చైర్మన్ ప్రభాకర్ గౌడ్,ఎక్స్ సర్పంచ్ నాయనపల్లి తిప్పన్న, ఎక్స్ ఎంపీటీసీలు శంకరప్ప, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు చలపతి, శ్రీరామ్ రెడ్డి, శంకర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, జయరాంరెడ్డి, స్టీరింగ్ కమిటీ మెంబర్ నారాయణస్వామి, ఇర్ఫాన్, బషీర్, నిషార్, ప్రభాకర్ రెడ్డి,తిప్పన్న తదితర వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# హీల్ సంస్థ సేవలు అభినందనీయం

**ఆగిరిపల్లి, మే 28 (ఆంధ్రపత్రిక) :** వందలాది మంది ఇబ్బందులలో వున్న చిన్నారులకు ఉచిత విద్య, వసతి కల్పించడంతో పాటు, అంధ విద్యార్థులకు సాధారణ విద్య, బ్రెయిలీ లిపి, కంప్యూటర్ విద్య, సంగీత శిక్షణలందించడమే కాక, పుట్టుకతో గానీ, ప్రమాదం వలన గానీ అంగవైకల్యం పొందిన దివ్యాం గులకు కృత్రిమ అవయవాలు అందచేయడం ద్వారా సమాజంలోని అట్టడుగు స్థాయి పేదలను స్వయం శక్తి గలవారిగా చేయుటకు కృషి చేస్తున్న హీల్ సంస్థ సేవలు అభినందనీయమని అమెరికా లోని టెక్సస్ యూనివర్సిటీ (అస్టిన్)లో న్యూరో సైన్స్ వైద్య విద్యార్థిని ఏదల. సరయు అన్నారు. గుంటూరు జిల్లా కారంపూడి కి చెందిన కేతావత్ రామా నాయక్, మరియు కృష్ణా జిల్లా నాగాయలంక కు చెందిన చింతా సురేఖ లకు హీల్ సంస్థ తరపున కృత్రిమ కాళ్ళను నూజివీడు కు చెందిన ప్రముఖ సంఘసేవకులు కలగర నాగభూషణ రావు మరియు సరయుల చేతులమీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో హీల్ కార్యదర్శి తాతినేని లక్ష్మి, సి.ఈ.ఓ. కూరపాటి అజయ్ కుమార్, కృత్రిమ అవయవ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



# కోడూరు మండలంలో నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు

**కోడూరు మే 28 (ఆంధ్రపత్రిక) ;** కోడూరు మండలం కోడూరు, తెలుగువారి ఖ్యాతిని జగమంతా చాటిన విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు..తెలుగు ప్రజల ఆరాధ్య దైవం.. నందమూరి తారక రామారావు కోడూరు మండలం మాయా బజార్ సందులో టిడిపి కార్యాలయంలో నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన కోడూరు మండలం టిడిపి నాయకులుఈ కార్యక్రమంలో కోడూరు మండలం టిడిపి ఎక్స్ ఎంపీపీలు పెద్ది భాస్కరరావు, మాచర్ల భీమయ్య, ఎక్స్ ఎన్ పి టి సి బడే వీరబాబు, టిడిపి సీనియర్ నాయకులు బడే గాంధీ, టిడిపి సీనియర్ నాయకులు నాగం బాపయ్య పరిసే నాగమల్లేశ్వరరావు రేపల్లె ప్రతాప్ తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# లేపాక్షి పోలీసుల ఆధ్వర్యంలో కల్లూరు కొండూరు గ్రామాలలో కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం

**లేపాక్షి మే 28 (ఆంధ్రపత్రిక) :** మండల పరిధిలోని కల్లూరు మరియు కొండూరు గ్రామాలలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ రూరల్ సీఐ ఈరన్న స్థానిక మండల ఎస్సై గోపి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని రౌడీ షీటర్ల ఇండ్లను తనిఖీ చేసి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. గ్రామంలో గతంలో మద్యం కేసులో పట్టుబడిన వారి ఇళ్లను తనిఖీ చేసి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. గ్రామంలో రికార్డులు లేని వాహనాలు తనిఖీ చేసి సుమారు 10 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలో ట్రబుల్ బాంగర్స్ ఇండ్లను తనిఖీ చేసి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. గ్రామంలో లూజ్ పెట్రోల్ మరియు డీజిల్ ఎవరైనా అమ్ముతున్నారని తనిఖీ చేయడమైనది మరియు షాపుల వారికి అమ్మకూడదని హెచ్చరించారు. గ్రామంలో పబ్లిక్ మీటింగ్ ఏర్పాటు చేసి ఎలక్షన్ కౌంటింగ్ నేపథ్యంలో మండలంలో సెక్షన్ 144 మరియు 30 పోలీస్ ఆక్ట్ అమల్లో ఉంటుంది. ఎవరు కూడా గుంపులు గుంపులుగా ఉండి ప్రజాశాంతికి భంగం కలిగించరాదు. ఎవరు కూడా విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదు. కావున గెలిచిన పార్టీకి సంబంధించిన వ్యక్తులు ఎవరు కూడా విజయోత్సవ ర్యాలీలు చేయరాదు. బాణసంచా పేల్చుటకు అనుమతి లేనందున ఎవరు కూడా బాణసంచా పేల్చరాదు. ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎవరైనా గొడవపడితే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకొని వారిపై రౌడీ సీట్లు, జిల్లా బహిష్కరణ లేదా పీడీ యాక్ట్ అమలు చేయబడతాయి. కౌంటింగ్ సందర్భంగా మండలంలో కేంద్ర సాయుధ బలగాలు మోహరింపబడతాయి. ఎవరు కూడా ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా లేదా సోషల్ మీడియా ద్వారా రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు పెట్టడం గాని పోస్టులు పెట్టడం గాని చేయరాదు అట్లు చేసిన వారిపైన చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోబడతాయి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది మరియు కల్లూరు కొండూరు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఘనంగా నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు

## సంక్షేమ పథకాలకు అద్యుడు,సంక్షేమ పథకాల సృష్టికర్త నందమూరి తారక రామారావు

**చెన్నేకొత్తపల్లి మే 28 (ఆంధ్రపత్రిక) :** తెలుగుజాతి గౌరవాన్ని, ఔన్నత్యాన్ని ప్ర పంచానికి చాటి చెప్పిన మహోన్నత మైన వ్యక్తి నందమూరి తారక రామారావు యొక్క 101 వ జయంతి వేడు కలను, మాజీమంత్రి పరిటాల సునీత మ్మ యొక్క జన్మదిన వేడుకలను స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎన్. టి.ఆర్ అభిమానులు, పరిటాల సునీతమ్మ అభి.మానులు అలాగే మండల టీడీపీ నాయ కులు, కార్యకర్తలు అందరూ కలిసి ఎన్టీ ఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే ఇరువురి జన్మదినాలను పురస్కరించుకుని కేక్‌ను కట్ చేసి, జన్మదిన శుభాకాంక్షలను తెలియచేశారు. కీర్తిశేషులు టీడీపీ వ్యవస్థాపకులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు అందించిన సేవలను స్మరించుకున్నారు. అలాగే పరిటాల సునీతమ్మ మంత్రిగా ఉన్న సమయంలో చెన్నేకొత్తపల్లి మండల అభివృద్ధికి, రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసిన వైనాన్ని స్మరించుకున్నారు. వచ్చే నెల నాలగవ తేదీ వెలువడే ఓట్ల ఫలితాలలో రాష్ట్రంలోనూ, రాప్తాడు నియోజకవర్గ ములోను టీడీపీ యొక్క విజయ పతాకం ఎగిరి వేయడం ఖాయమని , అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు, రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే గా, మంత్రిగా పరిటాల సునీతమ్మ ప్రమాణ శ్వీకారం చేయడం ఖాయమని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులి పాల్గొన్నారు.



# పులేటిపల్లి లో ఎస్.ఐ ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్

**చెన్నేకొత్తపల్లి మే 28 (ఆంధ్రపత్రిక):** జిల్లా ఎస్.పి. మాధవరెడ్డి అలాగే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని పులేటిపల్లి గ్రామంలో ఎస్. ఐ.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తన పోలీస్ సిబ్బందితో పాటు ఎ. పి.ఎస్. పి వారితో కలిసి పుల్లేటిపల్లి గ్రామంలో కార్డన్ -సెర్చ్ కార్యక్రమం ను నిర్వహించి గ్రామం నందు కల ట్రబుల్ మాంగర్స్ ఇళ్లు, పాత లిక్కర్ కేసులలో ఉన్న వారి ఇళ్లు సోదా చేసి వారికీ గట్టిగా వార్నింగ్ ఇచ్చారు, అలాగే గ్రామం నందు వాహనాల యొక్క రికార్డ్ లను కూడా తనిఖీ చెసి రికార్డులు సక్రమంగా లేని. 03 ద్విచక్ర వాహనాలు సీజ్ చేసారు. గ్రామం నందు గ్రామ సభ ఏర్పాటు చేసి ప్రజలతో మాట్లాడి రాబోయే రోజులలో శాంతి భద్రతలకు ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు తావు లేకుండా బ్రతకాలని మరొక విధంగా చేసినట్లయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయి అని వారికి సూచించారు.



# పేదలకు ఆత్మగౌరవంతో కూడిన సంక్షేమాన్నిచ్చిన వ్యక్తి ఎన్టీఆర్

## టీడిపి పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి గల్లా మాధవి



**గుంటూరు : మే 28( ఆంధ్రపత్రిక ):** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి శ్రీమతి గళ్ళా మాధవి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు మంగళవారం నాడు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరావు, జోన్ 5 టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర, టీడీపీ నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్, నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకాచారిలతో కలిసి గళ్ళా మాధవి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కట్ చేసి పార్టీ అభిమానులకు వారు తినిపించారు. జోహార్ ఎన్టీఆర్ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భముగా గళ్ళ మాధవి మాట్లాడుతూ మహిళలము అందరమూ రాజకీయంతో పాటు అనేక రంగాలలో ఉన్నాము అంటే దానికి కారణము ఎన్టీఆర్ అని మహిళలను ప్రోత్సహించారన్నారు. ఆస్తిలో సమానహక్కుతో పాటు మహిళలకు పురుషులోతో సమాన హక్కును కల్పించిన ఏకయిక వ్యక్తి ఎన్టీఆర్ అని, పేదలకు ఆత్మగౌరవంతో కూడిన సంక్షేమాన్నిచ్చిన పార్టీ, బడుగులకు ఎదిగే స్వేచ్ఛనిచ్చిన పార్టీ, మహిళలకు సాధికారతను ఇచ్చిన పార్టీ.తెలుగువారి కోసం తెలుగువెలుగు ఎన్టీఆర్ మహోన్నత ఆశయాలతో స్థాపించిన తెలుగుదేశం పార్టీ మాధవి కొనియాడారు. ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టి తెలుగు రాష్ట్రంలో తన పాలన ద్వారా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని ఆంధ్రుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న మహోన్నత నాయకుడు నందమూరి తారక రామారావు అని అటు చలనచిత్ర రంగంలోనూ ప్రజాసేవలోనూ ఎవరు చేయని విధంగా ప్రజా సంక్షేమ పాలనతో అందరి మన్నలను పొంది అరుదైన రికార్డులను తన సొంతం చేసుకొని అందరి ఆదరాభిమానాలు పొందిన ఘనత నందమూరి తారక రామారావు ఆని అటువంటి మహనీయుని స్థాపించిన తెలుగుదేశం పార్టీ లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు ఆయన యొక్క ఆశయాలు ఆలోచన విధానాలకు ఆనుగుణంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దాసరి జ్యోతి, పానకాల వెంకట మహా లక్ష్మి, పద్మలత, విజయ లక్ష్మి, అడపా బాబు, ఈరెంటి వర ప్రసాద్, కొమ్మినేని కోటేశ్వరావు,మానం శ్రీనివాస్, కంచర్ల సాంబశివరావు, అడపా బాబు,షేక్ బుడే, కొల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఘనత నందమూరి తారక రామారావు



**గుంటూరు : మే 28( ఆంధ్రపత్రిక ):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి వర్యులు మరియు విశ్వ విఖ్యాత నట సార్వభౌమ స్వర్గీయ నందమూరి తారకరామా రావు 101వ జన్మదిన వేడుకలు గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని స్థానిక కొత్త పేట నందు గల అహల్య ట్రస్ట్ వారి ఆద్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అహల్య ట్రస్ట్ ఛైర్మన్ డా శనక్కాయల ఉమా శంకర్, అహల్య ట్రస్ట్ డైరెక్టర్ మరియు తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు డా శనక్కాయల రాజకుమారి చేతుల మీదుగా స్వర్గీయ నందమూరి తారకరామా రావు చిత్రపటం కు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి స్వర్గీయ నందమూరి తారక రామారావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సంధర్భంగా డా శనక్కాయల ఉమా శంకర్ మాట్లాడుతూ తెలుగుజాతికీ, తెలుగుభాషకూ దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి ఎన్టీ రామా రావుని, రాష్ట్రాన్ని తన సొంత ఇంటిగా భావించి ప్రజలను తమ తమ్ముల్లగా ,ఆడపడుచులుగా చూసుకున్నారని స్త్రీలకు గౌరవమిచ్చి వారి పట్ల సోదరి భావంతో మెలిగి ఒక అన్నల వారిని ఆధుకున్నారని వారి కోసం ఎన్నో సంక్షేమ పథకాలని అమలు చేశారని సిసలైన ప్రజానాయకుడు అని రెండు రూపాయలకే కిలో బియ్యం వాగ్దానం చేసి ఎన్నో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ప్రజలకోసం ఎన్నో ఆర్థిక ఇబ్బందులకు ఓర్చి తన వాగ్దానాన్ని నిలబెట్టుకున్న యెకైక వ్యక్తి ఎన్టి రామారావు గారని అన్నారు. అనంతరం డా శనక్కాయల రాజ కుమారి మాట్లాడుతూ నందమూరి తారక రామారావు తెలుగుజాతి ముద్దు బిడ్డ అని ప్రజలకు అన్నీ అండ ఆయనేని అన్నారు. క్రమశిక్షణ పట్టుదల ఆయనను చూసే నేర్చుకోవాలని తెలిపారు. ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అని నిరంతరం ప్రజలను చైతన్య పరుస్తూ చైతన్యరథంపై ఆంధ్ర ప్రదేశ్ నలుమూలలకూ ప్రచార యాత్రను సాగించారాని. చైతన్యరథమే ప్రచార వేదికగా, నివాసంగా మార్చుకొని ఒక శ్రామికుడివలె ఖాకీ దుస్తులు ధరించి, నిరంతరం ప్రయాణిస్తూ, ప్రజల కష్టాలను తెలుసుకొని వారి సమస్యలను తీర్చి వారి హృద యాలను దోచుకున్నాడు. ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఘనత ఎన్టిఆర్ గారిదేనని తెలిపారు. ఈ కార్యకరమంలో అహ ల్య ట్రస్ట్ సభ్యులు, అహలయా హాస్పిటల్ సిబ్బంది, మహిళలు, సురేష్ మరియు భార్గవ్ డాక్టర్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

# మరణం లేని మహనీయుడు నందమూరి తారక రామా రావు

## గుంటూరు పార్లమెంటరీ కార్యాలయంలో ఎన్టీఆర్ 101 వ జయంతి వేడుకలు



**గుంటూరు : మే 28( ఆంధ్రపత్రిక ):** మనిషై పుట్టిన ప్రతి వ్యక్తి సాటి వారికి ఉపయోగపడినప్పుడే ఆ జీవితానికి సార్థకత అని చాటి చెబుతూ, దివిసీమ ఉప్పెన మొదలు తన ప్రజాసేవను ప్రారంభించిన నందమూరి తారక రామారావు నేటి తరం రాజకీయాలకూ ఆదర్శంగా నిలుస్తారు. అని డాక్టర్ రత్న పెమ్మసాని అన్నారు. గుంటూరులోని స్థానిక పార్లమెంటరీ కార్యాలయంలో ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు మంగళవారం జరిగాయి. ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సతీమణి డాక్టర్ రత్న పెమ్మసాని పాల్గొన్నారు. కార్యక్రమంలో తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 'శ్రీకృష్ణ పాత్రధారిగా నట శిఖరాలను అందుకున్న ఎన్టీఆర్ పోషించిన ఆ పాత్ర నేటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది. వందేళ్ళు దాటినా, నేటికీ ఆయన్ను ప్రతీ తెలుగు వ్యక్తి తలుచుకుంటున్నారంటే నటుడిగా, కథానాయకుడిగా, రాజకీయ నేతగా, ముఖ్యమంత్రిగా ఆయన అనుసరించిన విధివిధానాలు, క్రమశిక్షణ, ఆదర్శ భావాలు వంటి మరెన్నో సద్గుణాలే కారణమని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన ముందుచూపునకు, ప్రజాసేవకు మచ్చుతునకగా "తెలుగుదేశం" అనే పేరు ప్రత్యక్షంగా కనపడుతుంది. దేశంలో ఎక్కడ, ఏ రీజినల్ రాజకీయ పార్టీ పేరు చూసినా, ఆయా నాయకుల పేర్లకు ప్రతిబింబంగా ఏర్పడ్డవే. అయితే తెలుగుదేశం మాత్రం తెలుగు ప్రజల ఆత్మ గౌరవానికి, ఆత్మాభిమానానికి ప్రతీకగా ఎన్టీఆర్ రూపొందించారు. ఆనాటి నుంచి బీద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఈనాటికీ టిడిపి కృషి చేస్తూనే ఉంది. సమాజంలో పాలన గాడి తప్పిన ప్రతిసారి ఎన్టీఆర్ వంటి అభ్యుదయ భావాలు కలిగిన నాయకులను గుర్తు చేసుకుంటే చాలు, ప్రతి ఒక్కరికి తమ తక్షణ కర్తవ్యం గోచరిస్తుంది. అందుకే ఆయన మహనీయుడు అయ్యారు.' అని ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం కోవెలమూడి నాని ఆర్టీసీ మాజీ ఛైర్మన్ ఈదుపుగంటి లోకేంద్రనాథ్, కార్పొరేటర్లు ఈరంటి వరప్రసాద్, మానం పద్మశ్రీ, పార్టీ సీనియర్ నాయకులు సుకవాసి శ్రీనివాసరావు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరాలు గల పిల్లలు బడిలో ఉండాలి అన్నదే సమగ్రశిక్ష ఉద్దేశం



**గుంటూరు : మే 28( ఆంధ్రపత్రిక ):** ప్రత్యేక అవసరాలు గల పిల్లలు బడిలో ఉండాలని ఉద్దేశంతో వారిని బడి బాట పట్టించే దిశగా సమగ్రశిక్ష గుంటూరు జిల్లా ప్రాజెక్టు సహిత విద్యా విభాగము సర్వే చేపట్టడం జరిగింది. సరైన అవగాహన లేని ఇంటికే పరిమితమై చదువులకు దూరంగా ఉన్ పిల్లలను గుర్తించుటకు సర్వే నిర్వహించడం జరుగుతుంది. జిల్లాలోని 18 మండలాల సహిత విద్యా విభాగం సిబ్బంది ఐఈఆర్పి లు గ్రామ సచివాలయాల్లో ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ అసిస్టెంట్స్ , అర్బన్ ప్రాంతాల్లో ఎడ్యుకేషన్ సెక్రటరీలు మరియు అంగన్వాడి ల సహకారంతో ఇంటింటికి వెళ్లి ప్రత్యేక అవసరాలు పిల్లలకు సంబంధించి గుర్తింపు చేయడం జరుగుతుంది. ఈనెల ఒకటవ తేదీన ప్రారంభమైన ప్రత్యేక అవసరాల పిల్లల గుర్తింపు సర్వే వేగంగా కొనసాగుతుంది ఇది వచ్చే నెల 9 వరకు సాగుతుంది. ఇప్పటివరకు బడికి మధ్యలో దూరమైన వారి వివరాలు తోపాటు కానీ నూతనంగా నమోదు అవకాశం ఉన్న 700 పిల్లల గుర్తించడం జరిగింది. వీరి తల్లిదండ్రులకు విద్య వల్ల ప్రయోజనము గురించి వివరిస్తూ అవగాహన కల్పించడం జరుగుతుంది. ప్రభుత్వం భవిత కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలు గురించి వారికి తెలియజేయడం జరిగింది. ప్రత్యేక అవసరాలు గల పిల్లలను బడిలో చేర్పించడం వల్ల వారికి వివిధ రకాల అలవెన్సులు, ఉచిత ఉపకరణాలు పొందే అవకాశం ఉంది కాబట్టి తల్లిదండ్రులు పిల్లలు ఉన్నారని బాధపడకుండా బడులకు పంపాల్సిందిగా గుంటూరు జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి తెలిపారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యను అభ్యసిస్తున్న ఒకటవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వారికి వివిధ రకాల అలవెన్స్ లు పొందే అవకాశం ఉంది అని, అలాగే టిఎల్ఎం టిఎల్ఎం కిట్స్ ని ఇవ్వడం జరుగుతుంది అని, ఎస్కార్ట్ , ట్రాన్స్పోర్ట్ , రీడర్ అలవెన్స్ పొందే అవకాశం ఉంది అని ఆమె తెలిపారు. అందువల్ల సర్వే నిర్వహిస్తున్న సహితా విద్యా రిసోర్స్ సిబ్బంది అందరికీ కూడా సహకారం అందించి సమాచారం ఇవ్వాలని, ఇంకా బడిలోలేని పిల్లలను నమోదు చేయాలని ఆమె తెలియజేశారు.

# కరకట్టపై అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం

**- అవనిగడ్డ లో విషాదం - చెట్టును ఢీకొన్న కారు - మోడ్రన్ రెడీమేడ్ యజమాని కోసూరు రమేష్ బాబు మృతి- విజయవాడ కాలేజీలో చదువుతున్న కుమార్తెను చూసి వస్తుండగా జరిగిన ప్రమాదం**



**అవనిగడ్డ ,మే 28( ఆంధ్రపత్రిక ):** విజయవాడ – అవనిగడ్డ కరకట్టపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగి, కారులో ఉన్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. అవనిగడ్డ లోని స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం పక్కన మోడ్రన్ రెడీమే డ్ బట్టల షాపు యజమాని, అందరికీ సుపరిచితులు కోసూరు రమే ష్ తన కుమార్తెను విజయవాడ లో ఇంటర్ చదువుతున్న తన చిన్న కుమార్తెను చూసి వస్తుండగా రాముడుపాలెం – కె.కొత్తపాలెం గ్రామాల మధ్యన కరకట్టపై ప్రమాదవశాత్తు చెట్టును ఢీకొని అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. అటుగా వెళ్తున్న కొందరు చూసి పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇచ్చారు. రమేష్ మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు

# కాగిత కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ 101 జయంతి వేడుకలు



**బంటుమిల్లి, మే 28( ఆంధ్రపత్రిక ):** పెడన నియోజకవర్గం బంటుమిల్లి మండలం తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా పెడన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేసి శ్రీ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూల మాలవేసి ఘనమైన నివాళులర్పించడం జరిగింది. ఆయన పార్టీ స్థాపించిన నాటి నుండి ఈరోజు వరకు తెలుగుదేశం పార్టీ పేద బడుగు బలహీన వర్గాల వారికి ఆశాజ్యోతి గా నిలవడం జరిగిందని ప్రతి కార్యకర్త పార్టీ కోసం కృషి చేస్తూ పార్టీని ముందుకు తీసుకెళ్తూ రేపు రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి అభ్యర్థులు గెలుపు బాటలో పైనిస్తారని 2024 జూన్ 9వ తారీఖున మన జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా తప్పక ప్రమాణ స్వీకారం చేస్తారని కాగిత కృష్ణ ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడటం జరిగింది.. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కూనపురెడ్డి వీరబాబు ప్రధాన కార్యదర్శి బొర్ర కాశి ,జనసేన పార్టీ అధ్యక్షులు ర్యాలీ సత్యనారాయణ బంటుమిల్లి సర్పంచ్ మరియు వివిధ గ్రామాల సర్పంచులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన టిడిపి బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి కార్యక్రమాన్ని విజయవంతంగా చేయడం జరిగింది.

# కాగిత కృష్ణ ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసిన గూడూరు మండల కూటమి నాయకులు



**బంటుమిల్లి, మే 28( ఆంధ్రపత్రిక ):** బంటుమిల్లి మండలం నాగేశ్వరరావు పేట స్వగృహంములో గూడూరు మండలం ముక్కొల్లు గ్రామస్తులు,మరియు మాజీ సర్పంచి ఈశ్వరరావు తదితర టిడిపి జనసేన నాయకులు ,తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలసి పూలమాలతో సత్కరించి శాలువతో సన్మానించడం జరిగింది.

# తెలుగు ప్రజల గుండె చప్పుడు స్వర్గీయ ఎన్టీఆర్

## టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి తాడిశెట్టి మురళి మోహన్.



**గుంటూరు : మే 28( ఆంధ్రపత్రిక ):** తెలుగు ప్రజల గుండె చప్పుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి తాడిశెట్టి మురళి మోహన్ కొనియాడారు.తెలుగు జాతి ఉన్నంత వరకు తరతరాలుగా గుర్తుండి పోయేమహోన్నత వ్యక్తిత్వం ఆయన సొంతమని కీర్తించారు. మంగళవారం స్వర్గీయ నందమూరి తారక రామారావు 101 వ జయంతి సందర్భంగా పట్టాభిపురం లోని తాడిశెట్టి కార్యాలయంలో వందలాది మంది టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తల సమక్షంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాడిశెట్టి మురళి మోహన్ మాట్లాడుతూ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళని తలచి సంక్షేమ రాజ్యం సృష్టించి సమ సమాజ నిర్మాతగా కోట్లాది మంది ప్రజల గుండెల్లో చరగని ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు నేతృత్వంలో మరి కొద్దీ రోజుల్లో టీడీపీ కూటమి అధికారంలోకి వస్తుందని మురళి మోహన్ స్పష్టం చేశారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఎలుగెత్తి చాటిన ధీరుడు ఎన్టీఆర్ అన్నారు. సినీ, రాజకీయ రంగాల్లో రారాజుగా ఎన్టీఆర్ ఎదిగిన తీరు ఏంతో మందికి స్ఫూర్తి అని మురళి తెలిపారు.ప్రతి ఒక్కరు ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని మురళి మోహన్ సూచించారు. అనంతరం కేక్ ను కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. కార్యక్రమంలో 52 వార్డ్ కార్పొరేటర్ మల్లిబోయిన శ్రీవల్లి, కార్పొరేటర్ స్మిత పద్మజ, మాజి కార్పొరేటర్ అడపా కాశీ విశ్వనాథం, సంబరసు వాసు, మిన్నకూరి శంకర్,మాజి సర్పంచ్ తాళ్ళ బుజ్జి, తోట రమేష్,షేక్ ఖజావలి, బోయిన వాసు, నాయకులు, కార్యకర్తలు,ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణావర్శిటీలో ఓట్లు లెక్కించేది ఈ రూమ్‌లలోనే..



| Sl No | No and Name of the Assembly Segment | Name of the Location of the Counting Centre for PC |
|---|---|---|
| 1 | 71- Gannavaram | Room. No. 301 A, 2nd Floor, Dr. B.R.Ambedkar Academic block, Krishna University, Rudravaram village, Machilipatnam |
| 2 | 72-Gudivada | Room. No. 101 A Ravindranath Tagore Seminar hall, Ground Floor , Krishna University, Rudravaram village, Machilipatnam Mandal, Krishna District |
| 3 | 74-Pedana | Room. No. 134 A, Conference hall, Ground Floor , Krishna University, Rudravaram village, Machilipatnam Mandal,Krishna District |
| 4 | 75-Machilipatnam | Room. No. 118 A, Ground Floor , Central Library Room Krishna University, Rudravaram village, Machilipatnam Mandal, |
| 5 | 76-Avanigadda | Room. No. R 322 B, 2nd Floor , Krishna University, Rudravaram village, Machilipatnam Mandal, |
| 6 | 77 -Pamarru (SC) | Room. No. 129 A, Conference hall, Ground Floor , Krishna University, Rudravaram village, Machilipatnam |
| 7 | 78- Penamaluru | Room. No. 201 A, 1st Floor, Dr.B.R Ambedkar Academic block, Krishna University, Rudravaram village, Machilipatnam |

**మచిలీపట్నం : మే 28( ఆంధ్రపత్రిక ):** కృష్ణాజిల్లాకు సంబంధించి ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు పోలైన ఓట్లను జూన్ 4న కృష్ణా విశ్వవిద్యాలయంలో లెక్కించనున్నారు. ఓట్ల లెక్కింపుకు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా రూమ్ లను కేటాయించారు.

రూమ్ నెంబర్ 301ఏ : గన్నవరం అసెంబ్లీ , రూమ్ నెంబర్ 101ఏ : గుడివాడ, రూమ్ నెంబర్ 134ఏ : పెడన , రూమ్ నెంబర్ 118ఏ : మచిలీపట్నం , రూమ్ నెంబర్ 322బి : అవని గడ్డ, రూమ్ నెంబర్ 129ఏ : పామర్రు, రూమ్ నెంబర్ 201ఏ : పెనమలూరు

# శ్రీకాకుళంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**ఘంటసాల, మే 28( ఆంధ్రపత్రిక ):** కృష్ణాజిల్లా ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలోని ఎన్టీఆర్ దిమ్మ వద్ద మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవ స్థాపకులు ఎన్టీఆర్ 101వ జయంతి వేడుక లు తాడికొండ చిన్న, దాసం రామకృష్ణ మరి యు జనసైనికుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ముదిరాజ్ యువత ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం, శీలంవారి పాలెం, సూరపనేనివారి పాలెం, వీరమాచినేనివారి పాలెం, తెలుగురావు పాలెం గ్రామాల నుంచి తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాలల భవిష్యత్తుకు బంగారు బాట వేయండి



**ఆగిరిపల్లి ,మే 28 (ఆంధ్రపత్రిక) :** ఆగిరిపల్లి లోని ప్రత్యేక అవసరాలు గల బాలల బంగారు భవిష్యత్తుకు పాఠశాలలలో చేర్పించండి అనే కార్యక్రమం పై ఈరోజు ఆగిరిపల్లి అంగన్వాడి సెక్టార్ -1 లో అవగాహన కార్యక్రమం నిర్వహించబడినది. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా అంగనవాడి సెక్టార్ సూపర్వైజర్ రాగమయి ఆగిరిపల్లి మండల విద్యాధికార 2 ఆనంద్ కుమార్ పర్యవేక్షణలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల నమోదుకు సహకారం అందించాలని మీ సెంటర్లో ఎవరైనా ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఉన్నట్లయితే ఐ ఈ ఆర్.పి ఝాన్సీ రాణి, బి రజనీలకు తెలియ జేయవలసిందిగా తెలిపారు. ఆర్.పి డబ్ల్యూ డి ఏ టి 2016 యాక్ట్ ప్రకా రం 21 రకాల వైకల్యాల గురించి అందరికీ అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నూజివీడు టీడీపీ కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**నూజివీడు,మే 28 (ఆంధ్రపత్రిక) :**పేదవాడికి పట్టెడన్నం పెట్టాలన్న సంకల్పంతో అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఏఎంసి చైర్మన్ కాపా శ్రీనివాసరావు అన్నారు.నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అన్న ఎన్టీఆర్ పేదవాడికి పట్టెడన్నం పెట్టాలన్న సంకల్పంతో అన్న ఎన్టీఆర్ తెలుగు దేశం పార్టీని స్థాపించారని ఆయన ఆచరణ తెలుగు వాడి గుండెల్లో ఎప్పుడు స్ఫూర్తి నింపుతూనే ఉంటుందని ఆయన చేసిన సేవలను కొనియాడడం జరిగింది.

ఆత్మగౌరవ నినాదంతో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీని రికార్డు స్థాయిలో 9 నెలల్లోనే అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత అన్న ఎన్టీఆర్ కి సాధ్యం అన్నారు. ఆనాడు అన్న ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పెన్షన్ వృద్ధులకు పెన్షన్ పథకం నేడు లక్షల మంది జీవితాల్లో వెలుగులు నింపుతోందని, అన్న ఎన్టీఆర్ మొదలుపెట్టిన సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను నారా చంద్రబాబునాయుడు ముందుకు తీసుకువెళ్లారు అన్నారు. ఈ కార్యక్రమ ంలో పట్టణ పార్టీ అధ్యక్షులు మల్లిశెట్టి జగదీష్ నూజివీడు రూరల్ మండల పార్టీ అధ్యక్షులు ముసునూ రు రాజా, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు అరికోటి సంగీతరావు నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు జగ్గవరపు వెంకట రెడ్డి, రాష్ట్ర ఎస్టీ సెల్ నాయకులు బాణావతు బద్రు నాయక్, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు తలపంటి రాజశేఖర్, తెలుగుదేశం ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే

# చట్టరీత్యా కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీ రావు**

**విజయవాడ,మే28(ఆంధ్రపత్రిక):** గర్భధారణ పూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ ప్రక్రియ నిషేధ చట్టంపై మంగళవారం కలెక్టరేట్లో అధికారులతో సమీక్షించి మాట్లాడారు. ఈ చట్టంపై అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. వైద్యశాఖ అధికారులే కాకుండా కమిటీ సభ్యులు కూడా వారి పరిధిలో నిర్వహిస్తున్న అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేయాలని సూచించారు., జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కల్పించాలని ఆయన కోరారు.సమావేశంలో ఇటీవల విజయవాడ పట్టణ పరిధిలోని" ఫెర్టీకేర్" సహాయక పునరుత్పత్తి సాంకేతిక కేంద్రం సీజ్ చేసిన క్రమంలో తదుపరి చర్యలు కోసం చర్చించి సమావేశంలో చట్ట పరిధిలో తీసుకోవలసిన చర్యలు పై తీర్మానించారు. సమావేశంలో కమిటీ సభ్యులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి..,డా.యం.సుహాసిని, వాసవ్య మహిళా మండలి సభ్యులు రేష్మీ డి.పి.యం.ఓ డా.నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## డ్రైవింగ్ లైసెన్స్ మంజూరు చేసే బాధ్యతను

# ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించవద్దు

**టాక్స్ పేయర్స్ అసోసియేషన్ డిమాండ్**

**విజయవాడ,మే28 (ఆంధ్రపత్రిక):** డ్రైవింగ్ లైసెన్సుల జారీని ప్రైవేటు ఏజన్సీలకు అప్ప జెప్పాలన్న ప్రభుత్వ నిర్ణయాల్ని టాక్స్ పేయర్స్ అసోసియేషన్ వ్యతిరేకిస్తున్నది. ఈ మేరకు ఎపి ట్రాన్స్ పోర్టు డిపార్టుమెంట్ సెక్రెటరీకి టాక్స్ పేయర్స్ అసోసియేషన్ లేఖ వ్రాసింది. జూన్ 1వ తేదీనుండి డ్రైవింగ్ లైసెన్సు జారీ ప్రక్రియ ప్రైవేటు ఏజన్సీలకు ఇవ్వటానికి వీలు కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం చట్టాలను మార్చింది. ఇది అదులు లోకి వస్తే రాష్ట్రంలో డ్రైవింగ్ పరిస్థితి దారుణంగా మారుతుందని టాక్స్ పేయర్స్ అసోసియేషన్ స్పష్టం చేస్తున్నది. లైసెన్సు జారీ ప్రక్రియ ప్రభుత్వం చేతులలో ఉంటేనే రోడ్డు మీద డ్రైవర్లు చేస్తున్న డ్రైవింగ్ పద్ధతులు ఇబ్బందిగా మారుతున్నాయి. డ్రైవర్లకు సరైన శిక్షణ లేక పోవటం, డ్రైవింగ్ లైసెన్స్ మంజూరు చేసే సమయంలో డ్రైవింగ్ నైపుణ్యాలను సరిగ్గా పరీక్షించకపోవటం దీని ప్రధాన కారణమని టాక్స్ పేయర్స్ అసోసియేషన్ భావిస్తున్నది. ఇక డ్రైవింగ్ లైసెన్సుల జారీ ప్రక్రియ ప్రైవేటు ఏజన్సీల చేతులలోకి వెళితే ఈపరిస్థితి మరింత దిగజారుతుంది. లైసెన్సుల జారీ ప్రక్రియ లో ఉబ్బే ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఎక్కుకు డబ్బులు చెల్లిస్తే సరైన పరిశీలన లేకుండానే లైసెన్సులు జారీ చేసే అవకాశం ఉంది. ఇది రోడ్లపై విపత్కర పరిస్తితులను సృష్టిస్తుందని టాక్స్ పేయర్స్ అసోసియేషన్ స్పష్టం చేస్తున్నది.అమెరికా, యురోపియన్ యూనియన్ దేశాలు, చైనా, జపాన్, రష్యా లాంటి అభివృద్ధి చెందిన దేశాలలో, ప్రైవేటు రంగంపై కఠినమైన నియంత్రణలు ఉన్నాయి. అయినప్పటికీ ఆ దేశాలు డ్రైవింగ్ లైసెన్సుల జారీ ప్రక్రియను ప్రైవేటు సంస్థలకు అప్పగించలేదు. డ్రైవింగు పరీక్షల నిర్వహణ, డ్రైవింగ్ లైసెన్సుల జారీ చేసే అధికారాన్ని అక్కడి ప్రభుత్వాలు తమ వద్దనే ఉంచుకున్నాయి. భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశం. ఇక్కడ ప్రైవేటు సంస్థలపై కఠినమైన నియంత్రణలు లేవు. ఈ పరిస్థితిలో డ్రైవింగ్ లైసెన్సు జారీ ప్రక్రియను ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే జవాబుదారీతనం లేకుం వాపోతుంది. అందు వలన ప్రభుత్వ నియంత్రణ అవసరం. డ్రైవింగ్ అనేది సాంకేతికవిద్య. నరైన నైపుణ్యం పొందక పోతే ప్రాణహాని కలిగిస్తుంది. అందువలన దానిపై గట్టి ప్రభుత్వ నియంత్రణ అవసరమని టాక్స్ పేయర్స్ అసోసియేషన్ స్పష్టం చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వం డ్రైవింగ్ లిబంధనలను, పరీక్షావిధానాలను కఠినతరం చేయడానికి ఐదు లుగా ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించటం. దారు ణం. లైసెన్స్ జారీ చేసే అధికారాన్ని ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించడం అంటే ప్రభుత్వం సామాజిక బాధ్యతనుండి తప్పుకోవటమే అవు తుంది. ప్రభుత్వ ఏర్పాటు అనేది ప్రజా వనుల బాధ్యతను స్వీకరించడం కోసమే తప్ప, వాటిని వదిలించుకోవడానికి కాదని టాక్స్ పేయర్స్ అసోసియేషన్ స్పష్టం చేస్తున్నది. అందువలన డ్రైవింగ్ లైసెన్స్ మంజూరు చేసే బాధ్యతను ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించవద్దని, డ్రైవింగ్ నైపుణ్యాలను పరీక్షించి, లైసెన్సులు మంజూరు చేసే అధికారాన్ని ప్రభుత్వ రవాణా శాఖ తగవద్దే ఉంచుకోవాలని, ప్రైవేట్ డ్రైవింగ్ స్కూళ్ళను డ్రైవింగ్ శిక్షణ ఇవ్వడానికి మాత్రమే పరిమితం చేయాలని టాక్స్ పేయర్స్ అసోసియేషన్ డిమాండ్ చేస్తున్నది.




## శాంసంగ్ సాల్వ్ ఫర్ టుమారో పోటీ ప్రారంభం

**విజయవాడ,మే28(ఆంధ్రపత్రిక):** అత్యంత ముఖ్యమైన ప్రపంచ సమస్యలకు పరిష్కారాలను కనుగొనడం లో సహాయపడేందుకు 'సాల్వ్ ఫర్ టుమారో' అంటూ వినూత్న పోటీని శాంసంగ్ ప్రారంభించింది. ఈ కార్యక్రమం సిద్ధాంతాన్ని అధిగమించి, పర్యావరణ అనుకూల భవిష్యత్తును నిర్మించడంలో నాయకత్వం వహించడానికి యువ ఆవిష్కర్తలకు ఆహ్వానాన్ని అందజేస్తుంది. 'సాల్వ్ ఫర్ టుమారో' ప్లాట్‌ఫారమ్ పురోగతిని తీసుకురావడం కోసం ఆవిష్కరణలను ఉపయోగించడం యొక్క ప్రాముఖ్యతను గుర్తిస్తుంది. 'సాల్వ్ ఫర్ టుమారో' రెండు విభిన్నమైన నేపథ్యాలతో స్కూల్ ట్రాక్, యూత్ ట్రాక్ అంటూ విద్యార్థులందరికీ సమాన అవకాశాలు అందించే రీతిలో జరుగుతుంది.

## 'రూఫ్ టఫ్' కోసం అక్షయ్ కుమార్‌తో కలిసి

# ఏపీఎల్ అపోలో కొత్త టీవీసీ లాంచ్




**విజయవాడ, మే28(ఆంధ్రపత్రిక):** భారతదేశంలోని ప్రముఖ బ్రాండెడ్ స్టీల్ ట్యూబ్ తయారీదారు ఎపిఎల్ అపోలో స్టీల్ ట్యూబ్స్ లిమిటెడ్ బాలీవుడ్ సూపర్ స్టార్ అక్షయ్ కుమార్ నటించిన కొత్త టెలివిజన్ వాణిజ్య ప్రకటనను ప్రారంభించింది. వారి వినూత్న ఉత్పత్తి రూఫ్ టఫ్-కలర్ కోటెడ్ కాయిల్స్ లు ప్రదర్శించింది. క్రేయాన్స్ సహకారంతో నిర్మించిన 60 సెకన్ల ఈ యాడ్ లో అక్షయ్ కుమార్ 'ది టఫ్ హీరో' పాత్రలో నటించారు. థ్రిల్లింగ్ పార్కౌర్ విన్యాసాలలో పాల్గొంటారు. అదే సమయంలో ఎపిఎల్ అపోలో యొక్క రూఫ్ టఫ్ యొక్క మెరుగైన మన్నిక మరియు బలాన్ని ప్రదర్శిస్తారు. సత్రంగ' అనే కల్పిత పట్టణంలో జరిగే ఈ టీవీసీలో అక్షయ్ కుమార్ తన కూతురికి తన తల్లిని ఎలా కలిశాడనే యాక్షన్ ప్యాక్డ్ కథను చెబుతాడు. పన్నెండేళ్ల క్రితం అక్షయ్ కుమార్ తన కాబోయే భార్య నెక్లెస్ ను దొంగిలించే దొంగను వెంబడించడం ప్రేక్షకులు చూస్తారు. అక్షయ్ కుమార్ అడ్డంకులను అధిగమిస్తూ తన చురుకుద నాన్ని, దృఢత్వాన్ని ప్రదర్శిస్తూ, ఏపీఎల్ అపోలో రూఫ్ టఫ్ మన్నికను ప్రదర్శిస్తూ పైకప్పులపై ఆడ్రినలిన్ ఆధారిత ఛేజింగ్ సాగుతుంది. ఎపిఎల్ అపోలో ట్యూబ్స్ లిమిటెడ్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సంజయ్ గుప్తా తన ఉత్సాహాన్ని పంచుకున్నారు, "ఎపిఎల్ అపోలోలో, మేము సృజనాత్మకత మరి యు అత్యున్నత నాణ్యత కలిగిన ఉత్పత్తులను అందించడానికి కట్టుబడి ఉన్నాము. రూఫ్ టఫ్ టివిసి కోసం అక్షయ్ కుమార్‌తో మా సహకారం శ్రేష్టత మరియు దృఢత్వానికి మా అంకితభావానికి నిదర్శనం, మా కస్టమర్లు ఉత్తమమైన వాటిని మాత్రమే పొందేలా చూస్తాము. వీలైనన్ని ఎక్కువ పరిశ్రమల్లో ఈ ప్రొడక్ట్‌ను ప్రమోట్ చేయడమే లక్ష్యంగా ఈ ప్రోమోను లాంచ్ చేయడం ఆనందంగా ఉంది" అన్నారు.

## సచివాలయ సిబ్బంది వారి శాఖలకు సంబంధించిన

# అన్ని రికార్డులను సక్రమంగా నిర్వహించాలి

**తొట్టంబేడు ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్**



**తొట్టంబేడు, మే28 (ఆంధ్రపత్రిక):** సచివా లయ సిబ్బంది వారి శాఖలకు సంబంధిం చిన అన్ని రికార్డులను సక్రమంగా నిర్వహించాలనీ తొట్టంబేడు ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్ అన్నారు. తొట్టంబేడు మం డల పరిషత్ అభివృద్ధి అధికారి చిట్టత్తూరు సచివాలయాన్ని మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ హాజరు పరిశీలించారు. ప్రతి సచివాలయంలోనూ సిబ్బంది నూరు శాతం బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలని సూచించారు. ఎవరైనా సాధారణ సెలవు పెట్టినట్లయితే సంబంధిత అధికారి వద్ద తప్పనిసరిగా లీవ్ అప్రూవల్ చేయించుకోవాలని సూచించారు. సచివాలయ సిబ్బంది వారి శాఖలకు సంబంధించిన అన్ని రికార్డులను సక్రమముగా నిర్వహించాలని తెలియజేశారు. సర్వీసులకు సంబంధించిన అమౌంట్ ను ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా జమ చేయాలని తెలిపారు. గ్రామాలలో త్రాగునీరు, పారిశుధ్యం కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించి ఎటువంటి అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సచివాలయ ఇన్చార్జి కార్యదర్శి అంకయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతో సామాజిక స్పృహ

**- విశ్రాంత ఐఏఎస్ అధికారి చినవీరభద్రుడు**



**తిరుపతి,మే28(ఆంధ్రపత్రిక):** ఆధ్యాత్మిక మార్గం ద్వారా సామాజిక స్పృహ పెంచేందుకు అన్నమయ్య తన కీర్తనలను ఒక ఆయుధంగా మలుచుకున్నారని, తద్వారా సామాన్య ప్రజలకు భగవంతుని తత్త్వాన్ని బోధించారని విశ్రాంత ఐఏఎస్ అధికారి చినవీరభద్రుడు పేర్కొన్నారు. శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల 616వ జయంతి ఉత్సవాల్లో భాగంగా తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో నిర్వహిస్తున్న సాహితీ సదస్సులు మంగళవారం ఐదవ రోజుకు చేరుకున్నాయి. సదస్సుకు అధ్యక్షత వహించిన చినవీరభద్రుడు "అన్నమయ్య ఆర్ష సంస్కృతి" అనే అంశంపై ఉపన్యసించారు. ఆరు శతాబ్దాలకు పూర్వం ఉన్న సామాజిక, రాజకీయ పరిస్థితులను చక్కదిద్దడానికి అన్నమయ్య గాన మార్గంలో పరిష్కరణలను సూచించారన్నారు. శ్రీవేంకటేశ్వరస్వామివారిని భక్తితో సేవిస్తే రాజులైన, ప్రజలైన మోక్షం పొందుతారని అన్నమయ్య తన సంకీర్తనల ద్వారా ప్రజలలోకి తీసుకువెళ్లారని తెలిపారు. అన్నమయ్య ఆనాడు సూచించిన భక్తి మార్గం నేటికి ఆచరణీయమని, ఆదర్శమన్నారు. శ్రీవారి సేవకు తన కుటుంబాన్ని అంకితం చేసి, శతాబ్దాలు గడిచిన చెక్కు చెదరక ఆదర్శంగా అన్నమయ్య నిలిచారని వివరించారు. అనంతపురం ఎస్కె యూనివర్సిటీ విశ్రాంత ఆచార్యులు డాక్టర్ రఘునాధ శర్మ " అన్నమయ్య భక్తి తత్త్వాం " అనే అంశంపై మాట్లాడుతూ, భక్తి అనేది భగవంతుని చేరుకోవడానికి వారధి వంటిదని, అన్నమయ్య సంకీర్తనలలో భక్తిని గురించి చాలా విస్తృతంగా రాశారన్నారు. శ్రీనివాసుడు ఎంతటి మహిమ గల దేవుడో అన్నమయ్య అంతటి విశిష్టమైన భక్తుడన్నారు. వేదాంతాన్ని భక్తి అనే రసగుళిక ద్వారా సామాన్యప్రజలకు చేరువ చేసిన మహనీయుడు అన్నమయ్య అన్నారు. భగవంతుని చేరేందుకు భక్తి సులభమైన మార్గమని చెప్పారు. విశాఖపట్నంకు చెందిన విశ్రాంత ఆచార్యులు డాక్టర్ ఇందిర " అన్నమయ్య హనుమత్సంకీర్తనలు " అనే అంశంపై ప్రసంగిస్తూ, శ్రీ వైష్ణవ ఆలయాల్లో స్వామికి దగ్గరగా గరుడాళ్వార్, ఆలయానికి బయట శ్రీ ఆంజనేయస్వామివారు ఉంటారన్నారు. రాయలసీమ, కర్ణాటకలోని పలు హను మత్ ఆలయాలను అన్నమయ్య సందర్శించి కీర్తనలు రచించారని తెలిపారు. ఇప్పటివరకు లభించిన 14 వేల అన్నమయ్య సంకీర్తనలలో 55 హనుమత్సంకీర్తనలు ఉన్నట్లు తెలిపారు. ప్రతి కీర్తనలో హనుమంతుని యొక్క గొప్పతనాన్ని వర్ణించారని, ఆయన చిన్నతనం నుండి చిరంజీవి అయ్యేవరకు వర్ణించినట్లు చెప్పారు. అంతకుముందు ఉదయం 9 గంటలకు తిరుపతికి చెందిన సాయిపద్మజ బృందం భక్తి సంగీత కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నమాచార్య ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ విభీషణ శర్మ వక్తలను శాలువ, శ్రీవారి తీర్థ ప్రసాదాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్వేత సంచాలకులు భూమన సుబ్రమణ్యం రెడ్డి, ఉప సంపాదకులు డాక్టర్ నరసింహాచార్యులు, ప్రోగ్రాం అసిస్టెంట్ కోకిల, ఇతర అధికారులు, పుర ప్రజలు పాల్గొన్నారు.

# కూటమి గెలుపుతో రాష్ట్రానికి స్వర్ణయుగం

**శ్రీ కాళహస్తి నుంచి బొజ్జల సుధీర్ రెడ్డి గెలుపు ఖాయం**

**తొట్టంబేడుమండల అధ్యక్షుడు గాలి మురళి నాయుడు**



**తొట్టంబేడు, మే 28 (ఆంధ్రపత్రిక):** కూటమి గెలుపుతో రాష్ట్రానికి స్వర్ణయుగం రానున్నదని తొట్టంబేడు మండల టిడిపి అధ్యక్షుడు గాలి మురళి నాయుడు ఓ ప్రకటనలో మంగళవారం తెలిపారు. శ్రీకాళహస్తి నుంచి బొజ్జల సుధీర్ రెడ్డి గెలుపు ఖాయమని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి విజయ దుందుభి మోగించడం ఖాయమని, అయిదేళ్లుగా అన్నీ రంగాలలో వెనుకబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చంద్రబాబు హయాంలో మళ్ళీ స్వర్ణయుగం దిశగా అభివృద్ధి చెందడం తథ్యమని తొట్టంబేడు టీడీపీ మండల అధ్యక్షుడు గాలి మురళి నాయుడు పేర్కొన్నారు. అధికార వైసీపీ ఎన్ని కుయుక్తులు పన్నినా రాష్ట్రంలో కూటమి విజయ ప్రభంజనాన్ని, శ్రీ కాళహస్తి నుండి బొజ్జల సుధీర్ రెడ్డి గెలుపును అడ్డుకోలేరన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో విజ్ఞతతో ఆలోచించి ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. జూన్ 4న విడుదల కాబోయే ఫలితాల్లో టీడీపీ, జనసేన కూటమి 130 నుంచి 140 దాకా అసెంబ్లీ స్థానాలు, 20 నుంచి 23 దాకా పారమెంట స్థానాలు కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.కుప్పం నుంచి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు, మంగళగిరి నుంచి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తారని తెలిపారు.

## ఆస్తిలో మహిళలకు సమాన హక్కు కల్పించిన

# ఘనత ఎన్టీఆర్‌కి దక్కుతుంది

**ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్**





**విజయవాడ,మే28(ఆంధ్రపత్రిక):** నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా విజయ వాడ గాంధీనగర్ ప్రెస్ క్లబ్‌లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి దళిత రత్న పరిసపోగు రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై నందమూరి తారక రామారావుకి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పిం చిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని సమాజంలో మహిళల పట్ల ఉన్న వివక్షతను పోగొట్టి పురుషులతో పాటు అన్ని రంగాల్లో సమానంగా ఉండాలని ఎన్టీఆర్ కోరుకున్నారు అని నా తెలుగింటి ఆడపడుచు లంటూ ఎంతో వాత్సల్యాన్ని చూపేవారుఅని గుర్తు చేసుకున్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించి మహిళలకు రాజ్యాధికారం కట్టబెట్టారు. తెలుగువారి కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పారని రాష్ట్రంలో పద్మావతి యూనివర్సిటీని స్థాపించి మహిళలు ఉన్నత విద్యను అభ్యసించడానికి అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు.తెలుగుజాతికి ఎన్టీఆర్ ఆత్మ గౌరవాన్ని ఇస్తే చంద్రబాబు నాయుడు ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చారని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ ఆవి ర్భావం నుంచి కష్టపడుతున్న విజయవాడ నగరంలోని తెలుగుదేశం నాయకులను నెట్టెం రఘురాం సన్మానించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ మాజీ మేయర్ కోనేరు శ్రీధర్ నాయకులు దళిత రత్న పరిసపోగు రాజేష్ మేళం భాగ్య రావు మాగంటి నరసింహ చౌదరి మాది గాని గురునాథం కొట్టేటి హనుమంతరావు కొణిజేటి రమేష్ సోలంకి రాజేంద్రకుమార్ జైన్ సొంగ సంజయ్ వర్మ అబ్దుల్ వహీద్ కోగంటి రామారావు బంక నాగమణి బాయన కనకారావు పిల్లా సుదర్శన్ రావు

## నందమూరి తారక రామారావు

# 101వ జయంతి వేడుకలు



**పాలసముద్రం,మే 28 (ఆంధ్రపత్రిక):** జి డి నెల్లూర్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి థామస్ సూచనలు మేరకు మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ భీమినేని చిట్టీ బాబు నాయుడు ఆదేశాల మేరకు మరియు రాజేంద్రన్, శేఖర్ రాజు ఆదేశాల మేరకు పాలసముద్రం మండల తెలుగుదేశం పార్తి నాయకులు,స్వర్గీయ నందమూరి తారక రామారావు 101 జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా సన్మానించారు. ఇందులో తెలుగు దేశం పార్టీ నాయకులు, బాబు నాయుడు, రవి నాయుడు, వెంకటేశులు నాయుడు, నాగ భూషణం నాయుడు, ఉమాపతి,వాసు యాదయ్,మాధవరాజు, అరుల్ నాథన్, గోపాల్, రాఘవన్, అవినాష్, సత్య,యేసు, చంద్రబాబు, సెల్వ కుమార్, సెందిల్ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నేత భాష్యం వంశీ, బిందుల

# పెళ్లిరోజు సందర్భంగా అన్నదానం



**బంగారుపాళ్యం-మే28(ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారు పాళ్యం మండల టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షుడు భాష్యం వంశీ, భాష్యం బింధు వార్ల వివాహ వార్షికోత్సవ సందర్భంగా అన్నా క్యాంటీన్ ద్వారా అన్నదాన కార్యక్రమము చేపట్టారు. ఈ సందర్భంగా భాష్యం వంశీ మాట్లాడుతూ మా పెళ్లిరోజును పురస్కరించు కుని పేదలకు అన్నదానం చేయడం సంతోషం గా ఉందన్నారు. అలాగే ఆంధ్రుల ఆరాధ్యదైవం మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతి రోజు మా పెళ్లిరోజు కావడం మా అదృష్టం అన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంధ్రుల ఆరాధ్య దైవం

**నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు**



**శ్రీకాళహస్తి, మే 28 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రుల ఆరాధ్య దైవం దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్ సి వి నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు .యన్. టి. ఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, టిడిపి నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు కేక్‌ను పంచి పెట్టి ఆనందోత్సాహంగా, పండుగలా జరుపుకున్నారు.ఈ జయంతి సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు యస్. సి. వి నాయుడు మాట్లాడుతూ, మనమందరం ఆ మహా నేత, దివంగత ముఖ్యమంత్రి, ఆంధ్రుల ఆరాధ్య దైవం అయిన యన్. టి. ఆర్ జయంతిని ఒక ఉత్సవంలాగా జరుపుకోవడం చాలా సంతోషం గా ఉందని అన్నారు. అలాగే యుగ పురుషుడు అయిన ఆయన, సినిమా రంగంలో అత్యున్నత స్థానానికి వెళ్లిన మహానుభావులు అని, ఆయన ద్వారా అటు సినిమా రంగంలో కూడా వేల కుటుంబాలకు జీవన భృతి లభించి, ఆర్థికంగా అభివృద్ధి చెందాయని అన్నారు. కేవలం ఆయన కుటుంబం గురించి, కుటుంబ అభివృద్ధి గురించి మాత్రమే ఆలోచించకుండా, సమాజ శ్రేయస్సు కోసం తెలుగుదేశం పార్టీ ని స్థాపించి, కేవలం కొన్ని నెలల కాలంలోనే ముఖ్యమంత్రి అయిన మహానుభావులు ఆయన అని కొనియాడారు. అలాగే పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్దే ధ్యేయంగా పాటు పడిన మహానుభావులు యన్. టి. ఆర్ అని అన్నారు. కేవలం రెండు రూపాయలకే కేజీ బియ్యం పథకం, పేదలక పక్కా గృహాలు, తెలుగు గంగ కాలువ ద్వారా పొలాలను సశ్యశ్యామలం చేయడం వంటి ప్రాజెక్ట్ లు ప్రారంభించి, వాటి పురోగతి కోసం పాటు పడిన మహానుభావులు అని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అలాగే ఆడవాళ్లకు ఆస్థిలో సమాన హక్కును కలిపించేలా కృషి చేసిన మహెూన్నతమైన వ్యక్తి ఆయన అని కొనియాడారు. అంతే కాకుండా రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతగానో పాటు పడ్డారని గుర్తు చేసారు. అనంతరం జోహార్ యన్. టి. ఆర్ అంటూ నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు యస్. సి. వి దిలీప్ నాయుడు, యస్. సి. వి కిరణ్ నాయుడు, గురు దసరధన్, ముత్యాల పార్థసారథి, సత్రవాడ ప్రవీణ,ప్రకాష్ నాయుడు, ప్రసాద్ నాయుడు, బాలాజీ నాయుడు, భాస్కర్ నాయుడు, సురేష్ నాయుడు, నారాయణ యాదవ్, రఘు రామ్, సుదర్శన్ నాయుడు, హరి నాయుడు, దనంజయులు నాయుడు, వినయ్, జయ రామి రెడ్డి, చిరంజీవులు నాయుడు, ఢిల్లీ ప్రతాప్, చందు, ముని రాజమ్మ, మోహన్ నాయుడు, కృష్ణమ నాయుడు, శివ, బాబు, కిషోర్, రిజ్వాన్, మాలిక్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పిన్నెల్లికి భారీ ఊరట

(మొదటిపేజీ తరువాయి)

మూడు కేసుల్లో కూడా ముందస్తు బెయిల్ దొరికింది. ఆ కేసులో అనుసరించిన షరుతులే ఈ మూడు కేసుల్లో కూడా వర్తిస్తాయని కోర్టు తేల్చి చెప్పి ంది. పాల్వాయి గేటు పోలింగ్ స్టేషన్‌లో తనపై దాడికి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రోత్సహించారని టీడీపీ పోలింగ్ ఏజెంట్ కోటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదుతో ఆయనపై కేసు నమోదు అయింది. దీంతోపాటు మాచర్లలో జరిగిన వేర్వేరు ఘర్షణల్లో కూడా ఆయన్ని మొదటి ముద్దాయిగా చేరుస్తూ కేసులు రిజిస్టర్ అయ్యాయి. ఈ కేసుల్లో ముందస్తు బెయిల్ ఇవ్వాలని ఆయన హైకోర్టును ఆశ్రయించారు. మాచర్ల అభ్య ర్థిగా ఉన్నందున తాను కౌంటింగ్ ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంటుందని అందుకే బెయిల్ ఇవ్వాలని... అసలు ఆ కేసులతో తనకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. దీనికి వ్యతిరేకంగా ప్రత్యర్థులు వాదించారు. ఆయన ప్రోత్సాహంతోనే మాచర్లలో ఘర్షణలు జరిగాయిని వాదించారు. ఒకసారి ఆయన బయటకు వస్తే సాక్షులు ప్రభావితం అవుతారని మళ్లీ గొడవలు జరిగేందుకు ఆస్కారం ఉందని వాదిం చారు. ఇరు పక్షాల వాదనలు విన్న ఏపీ హైకోర్టు ఆయనకు షరతులతో కూడిన ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈవీఎం ధ్వంసం కేసులో ఇచ్చిన బెయిల్ షరుతుల దీనికి వర్తిస్తాయని పేర్కొంది. అంటే ఆయన మాచర్ల వెళ్లేందుకు అనుమతి లేదు. నర్సరావుపేట దాటి వెళ్లేందుకు ఎలాంటి అనుమతి లేదు.

# తెలుగు యువకులను రక్షించండి

(మొదటిపేజీ తరువాయి)

తీసుకొచ్చే ఏర్పాట్లు చేయాలని లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రానికి చెందిన వందలాది మంది యువకులు కాంబోడి యాలో చిక్కుకుని ఇబ్బందులు పడుతున్నారని లేఖలో ప్రస్తావించారు. ఉపాధి అవకాశాలు కల్పిస్తామని నకిలీ ఏజన్సీలు యువతను మోసం చేశాయని ధ్వజమెత్తారు. ఈ వ్యవహారం ఎన్ఐఏ విచాణలో బయటపడిందని..బాధిత యువతను రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని రాసుకొచ్చారు. కాంబో డియా, లావోస్, ఇతర ప్రాంతాల నుంచి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ బాధిత యువత గమ్యస్థానాలకు చేరు కుంటోందని.. కేంద్ర ప్రభు త్వంతో సంప్రదించి వీలైనంత త్వరగా బాధితులను తిరిగి రాష్ట్రానికి తీసుకొచ్చేలా ఏర్పాట్లు చేయాలని కోరారు. కాగా.. కంబోడియాలో చిక్కుకున్న విశాఖ వాసులకు విముక్తి కల్పించేందుకు చేపట్టిన ఆపరేషన్ కంబోడియా కొనసాగుతోంది. మొదటి రోజు 25 మందికి విశాఖ పోలీసులు విముక్తి కలిగించారు. కంబోడియాలో విశాఖకు చెందిన మొత్తం 58 మంది యువకులు చిక్కుకున్నారు. దశలవారీగా మిగతా వారిని స్వదేశానికి తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నామని విశాఖ పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యనార్ వెల్లడించారు. ఏడాదిలో ఒక్క విశాఖపట్నం నుంచే సుమారు రూ.120 కోట్ల దోపిడి జరిగింది.. ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 150 మంది వరకు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఆపరేషన్ కంబోడియా కోసం 20 మంది పోలీసులతో సిట్ ఏర్పాటు చేశారు. హ్యూమన్ ట్రాఫికింగ్ మూలాలను స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం బృందాలు వెలికి తీస్తున్నాయి. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీంకు జాయింట్ సీపీ ఫకీరప్ప నాయకత్వం వహిస్తున్నారు. విదేశాల్లో ఉద్యోగాలకు పంపించే 70 ఏజెన్సీలపై విశాఖ పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు.

# బిజెపిదే విజయం

(మొదటిపేజీ తరువాయి)

సంచలన విమర్శలు చేశారు. ఒడిశాలోని జాజ్‌పూర్‌లో ఎన్నికల ర్యాలీలో మంగళవారం ఆయన మాట్లాడుతూ.. 'కాంగ్రెస్ పార్టీ పాకిస్థాన్‌లో అణుబాంబు ఉందని చెబుతోంది. పీఓకే గురించి మాట్లాడొద్దని అంటోంది. నవీన్ బాబు (ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్), రాహుల్ బాబా (కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ) పీఓకే విషయంలో భయపడుతున్నారు. పీఓకే భారత్‌కి చెందింది దాన్ని మేం వెనక్కి తీసుకుంటాం' అని షా స్పష్టం చేశారు. లక్షలాది మంది ఒడిశా యువకులు పని వెతుక్కుంటూ ఇతర రాష్ట్రాలకు వలస వెళ్తున్నారని పేర్కొన్న హోంమంత్రి, డబల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటయ్యాక యువత వేరే చోట ఉద్యోగాల కోసం వెళ్లాల్సిన అవసరం లేకుండా పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. 147 మంది సభ్యుల అసెంబ్లీలో 75 సీట్లకు పైగా సాధించడం ద్వారా రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని షా ధీమా వ్యక్తం చేశారు. జూన్ 4 తర్వాత ఒడిశా నవీన్ మాజీ సీఎం అవుతారని షా ఎదురు దాడి చేశారు. రాష్ట్రంలోని 21 లోక్‌సభ స్థానాల్లో 17 స్థానాలను కాషాయ పార్టీ గెలుచుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.'జూన్ 4న నవీన్ బాబు ముఖ్యమంత్రిగా ఉండరు. మాజీ సీఎం అవుతారు. ఒడిశాలో 17 లోక్‌సభ స్థానాలు, 75 అసెంబ్లీ నియోజకవర్గాలను బీజేపీ గెలుచుకోవడం ఖాయం' అని షా అన్నారు. తదుపరి ముఖ్యమంత్రి ఒడియాలో అనర్గళంగా మాట్లాడగలరని, రాష్ట్ర భాష, సంస్కృతీసంప్రదాయాలను అర్థం చేసుకునే వ్యక్తిని బీజేపీ ముఖ్యమంత్రిగా ప్రకటిస్తుందని తెలిపారు.

# మోదీకి ప్రజలతో సంబంధం లేదు

(మొదటిపేజీ తరువాయి)

నేత రాహుల్ గాంధీ స్పందించారు. మంగళవారం ఉత్తరప్రదేశ్‌లోని డియోరియాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ.. 'మనలో ప్రతి ఒక్కరూ జీవసంబంధమైన వారు. కానీ నరేంద్ర మోదీ జీవసంబంధమైన వారు కాదు. సేవ చేయడానికి ఆయనను పరమాత్మ పంపారు. అయితే రైతులు, కార్మికులకు సేవ చేసేందుకు పరమాత్మ ప్రధాని నరేంద్ర మోదీని పంపలేదు. కానీ అంబానీ, అదానీలకు సాయం చేయడానికే పరమాత్మ ఆయనను పంపారు' అని ఆయన ఎద్దేవా చేశారు. నిజంగా పరమాత్మ మోదీని పంపి ఉంటే ఆయన పేదలు, రైతులకు సాయపడేవారని రాహుల్ చెప్పారు. బడా పారిశ్రామికవేత్తలు, సంపన్నుల సేవలో మోదీ తరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటి ప్రజా సమస్యల్ని కాషా యనేతలు విస్మరిస్తున్నారని రాహుల్ ఆరోపించారు.

# కేజ్రీవాల్‌కు సుప్రీం షాక్

(మొదటిపేజీ తరువాయి)

పిటిషన్‌ను సుప్రీంకోర్టు వెకేషన్ బెంచ్ తోసిపుచ్చింది. జస్టిస్ జేకే మహేశ్వరి, కేవీ విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం.. కేజ్రీవాల్ పిటిషన్‌ను పరిశీలించి ఈ నిర్ణయం తీసుకుంది. అయితే ఈ పిటిషన్‌పై తదుపరి ఆదేశాల కోసం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్‌కు పంపుతున్నట్లు వెకేషన్ బెంచ్ ఈ సందర్భంగా స్పష్టం చేసింది. మద్యం కుంభకోణం కేసులో మని లాండరింగ్ వ్యవహారంలో సీఎం కేజ్రీవాల్‌ను ఈ ఏడాది మే 21వ తేదీన ఈడీ అరెస్ట్ చేసింది. అనంతరం ఆయన తీహార్ జైలుకు తరలించింది. అయితే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తన పార్టీ తరఫున ప్రచారం నిర్వహించు కోవాలంటూ ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఈ నేపథ్యంలో మే 10వ తేదీ కేజ్రీవాల్‌కు కండిషన్లతో కూడిన మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఆ క్రమంలో జూన్ 2వ తేదీన మళ్లీ లొంగిపోవాలని కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అయితే తనకు అనారోగ్య సమస్యలు ఉన్నా యని.. దీంతో తనకు మరో వారం రోజుల బెయిల్ పొడిగించాలంటూ కేజ్రీవాల్ సుప్రీం కోర్టులో పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జస్టిస్ జేకే మహేశ్వరి, కేవీ విశ్వనాథన్‌లతో కూడిన వెకేషన్ బెంచ్ పై విధంగా స్పందించింది.

# తెలుగుజాతికి వెలుగునిచ్చిన నేత ఎన్టీఆర్

(మొదటిపేజీ తరువాయి)

ఒకరని తెలుగువారు గర్వంగా చెప్పుకో వచ్చు. అలాంటి గొప్ప వ్యక్తి జయంతి సందర్భంగా అంజలి ఘటిస్తున్నాను. ఎన్టీఆర్ తెచ్చిన సంస్కరణలు, రూ.2కే కిలో బియ్యం చిరస్థాయిగా నిలిచిపోయాయి' అని పవన్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

# సిఎం జగన్‌పై రాయిదాడి కేసు..

**విజయవాడ, మే 28 (ఆంధ్రపత్రిక):** సీఎం వైస్ జగన్ మోహన్ రెడ్డి మీద రాయిదాడి కేసులో నిందితుడు సతీష్ కు విజయవాడ కోర్టు బెయిల్ ఇచ్చింది. విజయవాడలోని 8వ అదనపు జిల్లా న్యాయస్థానంలో నిందితుడు సతీష్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై వాదనలు పూర్తి కావడంతో తీర్పు వెలువరించారు. ప్రతి శని, ఆదివారాల్లో స్థానిక పోలీస్ స్టేషన్‌లో సంతకం పెట్టాలని ఆదేశించింది. ప్రస్తుతం నిందితుడు సతీష్ నెల్లూరు జైల్లో ఉన్నారు. పేపర్ వర్క్ పూర్తి చేసిన తర్వాత ఆయనను విడుదల చేసే అవకాశం ఉంది.సతీష్ అసలు రాయి విసరలేదని పోలీసులు ఈ కేసులో అతన్ని ఇరికించారని సతీష్ తరపు లాయర్ వాదనలు వినిపించారు. అయితే సతీష్ కావాలనే ముఖ్యమంత్రి మీద దాడి చేశారంటూ ప్రభుత్వం తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించారు. ఇక ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి సతీష్ తరపు లాయర్ వాదనలతో ఏకీభవించి బెయిల్ మంజూరు చేశారు. బస్సు యాత్రలో భాగంగా విజయవాడ లోని డాబాకొట్ల సెంటర్ దగ్గర నిర్వహించిన రోడ్ షోలో సీఎం జగన్ పై రాయి దాడి జరిగింది. ఈ దాడిలో సీఎంకు స్వల్పగాయమైంది. ఈ ఘటనలో జగన్ మోహన్ రెడ్డి ఎడమ కంటిరెప్పపై భాగంలో గాయమైంది. భద్రతా సిబ్బంది వెంటనే అలర్ట్ కావడంతో పాటు వైద్యులు ఆయనకు బస్సులోనే ప్రాథమిక చికిత్స చేసేశారు. దీనిపై అజిత్ సింగ్ నగర్ పోలీసులు స్థానికుడు సతీష్ కుమార్‌అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు.జగన్ పై రాయి దాడి కేసు రాజకీయంగానూ పెను సంచలనం అయింది. తగిలింది చిన్న గాయమే అయినా నేరుగా హత్యాయత్నం కేసు పెట్టడం.. ఆ హత్యాయత్నం వెనుక టీడీపీ నేతలు ఉన్నారని వైసీపీ నేతలు ఆరోపణలు చేయడంతో విషయం ముదిరి పాకాన పడింది. బొండా ఉమ అనుచరుడు అయిన ఓ టీడీపీ కార్యకర్తను పోలీసులు అదుపులోకి తీసుకుని నాలుగైదు రోజులు తమ వద్దే ఉంచుకుని వదిలి పెట్టారు. ఓ రోజు బొండా ఉమను అదుపులోకి తీసుకునేందుకు ఆయన కార్యాలయాన్ని చుట్టముట్టారు. తర్వాత ఏం జరిగిందో కానీ.. పోలీసులు రాజకీయ ప్రమే యంపై పెద్దగా ఆరోపణలు చేయడం లేదు. నిజానికి ఈ రాయి దాడి కేసులో అనేక అను మానాలు వ్యక్తమవుతున్నాయి. ఒక్క రాయి ఇద్దర్ని ఎలా గాయపరుస్తందన్న ప్రశ్నలు వస్తు న్నాయి. అసలు రాయి దొరకకపోవడం మరో సంచలనంగా మారింది.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు..

(మొదటిపేజీ తరువాయి)



ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించారు. హైదరా బాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్దకు వచ్చి పుష్పాంజలి ఘటించారు. నందమూరి బాలకృష్ణ, పురం ధేశ్వరి, జూనియర్ ఎన్టీఆర్, సహా ఇతర కుటుంబ సభ్యులు ఎన్టీఆర్ ఘాట్ వద్దకు వచ్చి నివాళులర్పించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూల దండ వేసి నమస్సులర్పించారు. టీడీపీ అధినేత చంద్ర్ బాబు నాయుడు, నారా లోకేష్ ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు. తెలుగువారి ఘనకీర్తి.. తెలుగువారికి స్ఫూర్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, నందమూరి రామకృష్ణ ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళురల్పించారు. ప్రపంచ వ్యాప్తంగా అన్న అని పిలిపించుకున్న ఏకైక నేత ఎన్టీఆర్ అని రామకృష్ణ పేర్కొన్నారు. దాతల సాయంతో తిరుమలలో నిత్య అన్నదా నానికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారని అన్నారు. సంక్షేమ పథకాలతో పేదల జీవితాలను మార్చిన నేత ఎన్టీఆర్ అని కీర్తించారు.రాజకీయాలకు సరికొత్త నిర్వచనం చెప్పిన నేత ఎన్టీఆర్ అని దుగ్గుబాటు పురందేశ్వరి అన్నారు. ఎన్టీఆర్‌తోనే తెలుగువారి సత్తా ప్రపంచానికి తెలిసిందన్నారు. సంక్షేమానికి నాంది పలికిన నాయకుడు ఎన్టీఆర్ అని.. ఎన్టీఆర్ అంటే సినీ, రాజకీయ రంగంలో ప్రభంజనం అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో ముందుకు వెళతామన్నారు. ఆయా రాజకీయ పార్టీలకు చెందిన నేతలు కూడా ఎన్టీఆర్ ఘాట్ వద్దకు చేరుకుని నివాళురల్పించారు. ఎన్టీఆర్ ఘాట్ వద్ద రఘురామకృష్ణం రాజు నివాళులర్పించారు. చంద్రబాబు నాయకత్వంలో టీడీపీ విజయం సాధించబోతోందన్నారు. ఏడు రోజుల్లో ఏపీలో టీడీపీ అధికారం చేపట్టబోతోందన్నారు. తనకు ఊహ తెలిసినప్పటి నుంచి తాను ఎన్టీఆర్ అభిమానిని అని అన్నారు. 1991లో ఎన్టీఆర్‌ను కలిసిన సందర్భం తన జీవితంలో మధురమైన క్షణాలు అని రఘురామ పేర్కొన్నారు. ఎన్టీఆర్ మాదిరి మానవత్వం ఉన్న నేతలు శతాబ్దంలోనే లేరన్నారు. రాజకీయాల్లో ఎన్టీఆర్‌ది అతిపెద్ద స్థాయి అని.. ఎన్టీఆర్‌కు కేంద్రం భారతరత్న ఇచ్చి గౌరవిస్తోందన్న నమ్మకం తనకుం దన్నారు. అంబేద్కర్, పూలే మాదిరి.. ఎన్టీఆర్ జయంతిని కూడా రెండు రాష్ట్రాలప్రభుత్వాలు అధి ,కారికంగా నిర్వహించాలని రఘురామ డిమాండ్ చేశారు. టీడీపీ నేత కంభంపాటి రామ్మోహ నరావు ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. జూన్ 4న ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాబోతోందన్నారు. ఏపీలో అధికారంలోకి వచ్చాక తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీకి గౌరవం ఉండేలా చూస్తామన్నారు. ఎన్టీఆర్‌కు భారత్‌రత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి కంభంపాటి విజ్ఞప్తి చేశారు. ఎన్టీఆర్ 101 జయంతి సంద ర్భంగా గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మాజీ మంత్రులు మోత్కుపల్లి నర్సింహులు, ఎర్రబెల్లి దయాకర్రావు, కాట్రగడ్డ ప్రసూన, బక్కిన నరసింహులు తదితరులు నివాళురల్పించారు. ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించిన ఎర్రబెల్లి దయాకర్ మీడియాతో మాట్లాడుతూ.. ఎన్టీఆర్‌ను గొప్పత నాన్ని స్మరించుకున్నారు. ఎన్టీఆర్‌కు కేంద్రం భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ తనకు దైవ సమానులు అని.. తనకు రాజకీయ జీవితాన్ని ప్రసాదించిన నాయకుడు అని అన్నారు. తాను మెదటి నుంచి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకినని.. 25 ఏళ్ళ వయస్సుకే తనకు ఎన్టీఆర్ వరంగల్ జిల్లా పార్టీ పదవి ఇచ్చారని అన్నారు. ఎన్టీఆర్ ఆశీర్వాదంతోనే 26 ఏళ్ళకే తాను ఎమ్మెల్యేగా పోటీ చేశానని ఎర్రబెల్లి చెప్పుకొచ్చారు. ఎన్టీఆర్ తెలుగువారికి గర్వకారణం అని.. పెన్షన్లు, కిలో రెండు రూపాయల బియ్యం పరిచయం చేశారని కీర్తించారు. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే ప్రస్తుత ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని చెప్పుకొచ్చారు.

# రఫాపై దాడి చేయడం తప్పే..

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలకు ఎలాంటి హాని చేయకూడదని అన్ని రకాలుగా ప్రయత్నం చేసిన కూడా ఈ విషాదకర ఘటన జరిగిపోయిందన్నారు. దీనిపై దర్యాప్తు చేస్తామన్నారు. అలాగని అంతర్జాతీయ ఒత్తిడికి లొంగే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ ప్రధాని స్పష్టం చేశారు. అంతిమ విజయం సాధించే వరకు యుద్ధం ఎట్టి పరిస్థితిలో ఆపబోమని చెప్పుకొచ్చారు. కాగా, మరోవైపు హమాస్ కమాండర్లు ఉన్నారనే సమాచారంతోనే ఈ దాడి చేశామని ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. ఇక, రఫాపై దాడిని తక్షణం నిలిపివేయాలని ఒకవైపు అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసీజే) ఆదేశాలు జారీ చేయగా.. ఇంకో వైపు.. అమెరికా సహా ప్రపంచమంతా యుద్ధం ఆపేయాలని కోరుతున్నా ఇజ్రాయెల్ పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలో.. సురక్షిత ప్రాంతంగా ఇజ్రాయెలే ప్రకటించిన తల్ అల్ సుల్తాన్ ప్రాంతంలో దాడులు జరిగాయి. అప్పటికే అక్కడ గుడారాలు వేసుకుని ఉన్న పాలస్తీనా ప్రజలు 45 మంది మృతి చెందారు. 60 మందికి గాయాలయ్యాయి.ఇక, ప్రాణాలు కోల్పోయిన వారిలో సగం మంది మహిళలు, చిన్నారులే ఉన్నారు. ఈ దాడికి సంబంధించి హృదయ విదారక దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ప్రపంచ దేశాలు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు, ఇజ్రాయెల్‌కు అత్యంత సన్నిహిత దేశాలైన అమెరికా, ఫ్రాన్స్ సహా స్పెయిన్, ఇటలీ, ఐర్లాండ్, నార్వే, ఈజిప్టు, ఖతార్, తుర్కియేలు తీవ్రంగా ఖండించాయి. అంతర్జాతీయ చట్టాలను గౌరవించడంతో పాటు తక్షణం కాల్పుల విరమణ పాటించాలని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మెక్రాన్ కోరారు. కాగా.. రఫాలో ఇజ్రాయెల్ దాడిని ప్రపంచ దేశాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. 45 మంది సామాన్య పౌరుల ప్రాణాలను బలిగొన్న ఈ ఘటనపై విమర్శలు వ్యక్తం చేస్తున్నాయి. దీనిపై ఐక్యరాజ్య సమితి ఇజ్రాయెల్ ప్రభుత్వ చర్యలపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ దారుణాలను ఆపాలని వార్నింగ్ ఇచ్చింది. అనేక మంది మృతికి కారణమైన ఇజ్రాయెల్ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని యూఎన్ వెల్లడించింది. గాజాలో అసలు సురక్షితమైన ప్రాంతమే లేదు.. ఈ ఘోరాన్ని తక్షణమే ఆపాలి అంటూ ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ కోరారు. కాగా, రఫాలో ఆదివారం రాత్రి ఇజ్రాయెల్ భీకర దాడులకు దిగింది. ఈ ఘటనలో 45 మంది పాలస్తీనా పౌరులు తమ ప్రాణాలను కోల్పోయారు. ఇందులో 200 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. దాడి జరిగిన తల్ అల్ సుల్తాన్ ప్రాంతాన్ని సురక్షితమైనదిగా ఇజ్రాయెలే వెల్లడించింది. దీంతో చాలా మంది ఇక్కడకు వచ్చి తలదాచుకోగా.. ఇప్పుడు ఆ ప్రాంతంపైనే దాడి చేయడంతో తీవ్ర విమర్శలు వస్తున్నాయి. అయితే, ఎంత హెచ్చరించినా ఇజ్రాయెల్ పద్ధతి మార్చుకోవడం లేదు అని ఐరాస మానవ హక్కుల విభాగం హై కమిషనర్ వోల్కర్ టర్క్ అన్నారు. ఈ ఘటన జరిగిన ప్రాంతంలోని దృశ్యాలు చాలా భయానకంగా ఉన్నాయన్నారు.

# డేరా బాబా నిర్దోషి..

**హర్యానా,మే 28 :** డేరా సచ్చా సౌదా చీఫ్, ప్రముఖ వివాదాస్పద మత గురువు గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ అలియాస్ డేరా బాబాకు రంజిత్ సింగ్ హత్యకేసులో భారీ ఊరట లభించింది. ఈ హత్యకేసులో ఆయన్ను పంజాబ్ హర్యానా హైకోర్టు నిర్దోషిగా తేల్చింది. డేరా బాబాతో పాటు మరో నలుగురిని కూడా ఈ కేసులో నిర్దోషులుగా ప్రకటించింది. తన మాజీ మేనేజర్ రంజిత్ సింగ్ హత్యకేసులో తనకు విధించిన శిక్షపై గుర్మీత్ రామ్ రహీమ్ దాఖలు చేసిన అప్పీల్ ను జస్టిస్ సురేష్ వార్ ఠాకూర్, జస్టిస్ లలిత్ బత్రాతో కూడిన డివిజన్ బెంచ్ పరిశీలించింది. రంజిత్ సింగ్ హత్యకేసులో నిందితులుగా పేర్కొన్న అవతార్ సింగ్, క్రిషన్ లాల్, జస్బీర్ సింగ్, సబ్దిల్ సింగ్ లలో ఒకరు విచారణ సమయంలో మరణించారు. అక్టోబర్ 18, 2021న ఈ కేసులో గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్, నలుగురికి కోర్టు జీవిత ఖైదు విధించింది. అలాగే డేరా చీఫ్ అయిన గుర్మీత్ కు రూ.31 లక్షల జరిమానా విధించింది. ఈ శిక్షలను సవాల్ చేస్తూ డేరా బాబా పంజాబ్ హర్యానా హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనితో పాటు జర్నలిస్ట్ ఛత్రపతి హత్యకేసులో ఆయన వేసిన అప్పీల్ పెండింగ్ లో ఉంది. ప్రస్తుతం గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ రోహ్ తక్ లోని సునారియా జైల్లో శిక్ష అనుభవిస్తున్నాడు. తన ఇద్దరు శిష్యురాళ్లపై అత్యాచారం చేసిన కేసుల్లో గుర్మీత్ 20 ఏళ్ల జైలు శిక్షను అనుభవిస్తున్నాడు. ఈ కేసుల్లో మాత్రం కోర్టు ఎలాంటి నిర్ణయాన్నీ వెల్లడించలేదు. డేరా బాబా ఆశ్రమంలో మహిళలపై లైంగిక వేధింపులు జరుగుతున్నాయంటూ వచ్చి ఒక లేఖ తీవ్ర కలకలం రేపింది.

# అమిత్ షా వ్యాఖ్యలు దారుణం

**అమరావతి, మే 28 (ఆంధ్రపత్రిక):** ఉత్తరాదిలో ఓటర్లను ప్రభావితం చేసేందుకు దక్షిణాదిలో ఎక్కువ సీట్లు వస్తాయని బీజేపీ నేతలు ప్రచారం చేస్తున్నారన్నారని వైసీపీ నేత సజ్జల రామకృ ష్ణారెడ్డి విమర్శించారు. అమిత్ షా వ్యాఖ్యలు కూడా ఇదే ఉద్దేశంతో మాట్లాడి ఉండవచ్చన్నారు. రెండు రోజుల కిందట అమిత్ షా ఏపీలో పదిహేడు లోక్ సభ సీట్ల గెలవబోతున్నట్లుగా ప్రకటించారు. ఈ సంఖ్యపైనే అమిత్ షా స్పందించారు. ఈవీఎంల్లో ఫలితాలు నిక్షిప్తమయ్యాక ఊహగా నాలతో లాభమేంటని సజ్జల ప్రశ్నించా రు. మంగళవారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సా ర్‌సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. మాచర్ల ఘటనలపై టీడీపీ తప్పుడు ప్రచా రం చేస్తోందని సజ్జల ఆరోపించారు. పోలింగ్ కేంద్రంలోని పిన్నెల్లి వీడియో ఎలా బయటికి వచ్చిందో చెప్పాలన్నారు. టీడీపీ నేతలు ఈవీఎంలు ధ్వంసం చేసిన వీడియోలు ఎందుకు బయ టకు రాలేదని... ఈవీఎంలు ధ్వంసం అయిన అన్నిచోట్ల వీడియోలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. మాచర్ల విషయంలో నిష్పక్షపాతంగా విచారణ జరగడం లేదన్నారు. బెట్టింగ్ ల కోసం, సోషల్ మీడియా లో ప్రచారం కోసం ప్రయత్నాలు చేయడం లేదన్నా రు. అన్యాయం జరిగింది కాబట్టి రీ పోలింగ్ అడిగామని, టీడీపీ ఎందుకు రీ పోలింగ్ అడగలేదని సజ్జల ప్రశ్నించారు. మా కార్యకర్తలపై జరిగిన దాడులపై ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఎన్నికల కమిషన్ బాబు వైరస్ తో ఇన్ఫెక్ట్ అయిందన్నారు. బాధితులకు పార్టీ తరపున అండగా నిలుస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఖచ్చితంగా ఆదుకుంటామన్నారు. వ్యవస్థలను మేనేజ్ చేసేందుకే కేంద్రంలో ఉన్న పార్టీతో చంద్రబాబు పొత్తు పెట్టుకున్నట్లుందన్నారు. పోస్టల్ బ్యాలెట్‌లో ఓట్లు తమకే పడ్డాయని టీడీపీ ప్రచారం చేసుకుంటోందని ..కానీ ఉద్యోగులంతా తమ వెనుకే ఉన్నారని సజ్జల అన్నారు. పోస్టల్ బ్యాలెట్ కు లేనిపోని నిబంధనలు అంటగడుతున్నారని సజ్జల మండిపడ్డారు.పోస్టల్ బ్యాలెట్ పై సీఈఓ నిబంధనలకు విరుద్ధంగా ఆదేశాలు ఇచ్చా రన్నారు. బీజేపీ తో చంద్రబాబు పొత్తు తర్వాత బాబుకి అనుకూలంగా ఈసీ వ్యవహరిస్తుందని ఆరోపించారు. సీఎస్ ను తప్పించాలనే రెండు నెలలుగా ప్రయత్నం చేస్తు న్నారని సజ్జల ఆరోపించారు

# కోర్టులంటే తృణమూల్‌కు లెక్కలేదు

(మొదటిపేజీ తరువాయి)

వ్యక్తం చేశారు. తమ కు అనుకూలంగా తీర్పులు ఇవ్వని న్యాయమూర్తులపై గూండాలను సైతం ఉసిగొలుపుతారా? అని ప్రశ్నించారు.పశ్చిమబెంగాల్‌లో 2010 నుంచి వివిధ వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఓబీసీ స్టాటస్‌ను కోల్‌కతా హైకోర్టు ఇటీవల తోసిపుచ్చింది. ఈ తీర్పును మమతా బెనర్జీ తప్పుపట్టారు. తీర్పు తమకు ఆమోదయోగ్యం కాదన్నారు. కోర్టు తీర్పుపై బీజేపీ ప్రభావం కనిపిస్తోందని ఆరోపించారు.2010 తర్వాత మంజూరు చేసిన ఈబీసీ సర్టిఫికెట్లు చెల్లవంటూ కోల్‌కతా హైకోర్టు తీర్పు ఆమోదయోగ్యం కాదని టీఎంసీ ప్రకటించడం తనకు దిగ్భ్రాంతి కలిగించిందని ఎన్నికల ప్రచార సభలో మోదీ చెప్పారు. తమ మోసాలు, అబద్దాలు బహిర్గతం కావడం టీఎంసీకి ఇష్టం ఉండదని, న్యాయవ్యవస్థ పట్ల, రాజ్యాంగం పట్ల వారికి విశ్వాసం లేదా? అని ప్రశ్నించారు. తమ మోసాలు బయటపెట్టిన న్యాయమూర్తులపై కూడా గూండాలను ఉసిగొల్పుతారా అనేది తాను తెలుసుకోవాలనుకుంటున్నానని అన్నారు. కేవలం తమ ఓటును కాపాడుకునేందుకే రామకృష్ణ మిషన్, భారత్ సేవాశ్రమ్ సంఘ్ సాధువులకు వ్యతిరేకంగా మమతా బెనర్జీ ఇటీవల కామెంట్లు చేశారని మోదీ తప్పుపట్టారు. పశ్చిమబెంగాల్‌లో పౌరసత్వ సవరణ చట్టాన్ని (సీఏఏ) అమలు చేసేది లేదని మమత చెబుతున్నారని, అయితే సీఏఏ అమలును ఎవరూ ఆపలేరని, చట్టానికి ప్రజల నుంచి అసాధారణమైన మద్దతు ఉందని చెప్పారు. సీఏఏ అనేది ప్రజలకు పౌరసత్వం ఇచ్చే చట్టమే కానీ, ఊడలాక్కునే చట్టం కాదన్నారు. కేవలం ఓటు బ్యాంకు కోసం సీఏఏపై టీఎంసీ తప్పుడు సమాచారం ప్రచారం చేస్తూ ప్రజలను భయపెడుతోందని వివరిం చారు.ఇకపోతే అవినీతిరహిత పాలన అందిస్తున్నందుకు ప్రతిపక్ష నేతలు తనపై కోపం పెంచుకున్నారని ప్రధాని మోదీ అన్నారు. దేశంలో మళ్లీ అవి నీతి రాజ్యం తెచ్చేందుకు తనను ప్రధాని పదవి నుంచి దింపేయాలని కుట్రలు పన్నుతున్నట్లు మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మంగళవారం జార్ఖండ్‌లోని దుమ్కాలో జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు. 'జార్ఖండ్ లోని జేఎంఎం ప్రభుత్వం అనేక కుంభకోణాలు చేసి డబ్బు సమకూర్చుకుంటోంది. జేఎంఎం, కాంగ్రెస్, ఆర్జేడీబహిరంగంగా నన్ను బెదిరిస్తున్నాయి. మోదీని తొలగించి మళ్లీ స్కాంలు చేయాలనుకుంటున్నారు. జేఎంఎం, కాంగ్రెస్‌లు జార్ఖండ్‌ను అన్ని విధాలుగా లూటీ చేస్తున్నాయి. ఇక్కడ చాలా అందమైన పర్వతాలు ఉన్నాయి. కానీ జార్ఖండ్‌లో బయటపడుతున్న నోట్ల పర్వతాల గురించే దేశం మాట్లాడుతోంది. జేఎంఎం, కాంగ్రెస్ వ్యక్తుల ఇళ్లల్లో నోట్లకట్టలు పట్టుబడుతున్నాయి. ఇంత డబ్బు మద్యం కుంభకోణం నుంచి, టెండర్ స్కాం నుంచి, మైనింగ్ స్కాం నుంచి వస్తోంది. ప్రతిపక్ష నేతలు సైనికుల భూమిని సైతం వదల్లేదు. భూములను లాక్కోవడానికి వారు తమ తల్లిదండ్రుల పేర్లను మార్చుకున్నారు. రాష్ట్రంలో పేదలు, గిరిజనుల భూములు కబ్జా అయ్యాయి. వీరి చెర నుంచి జార్ఖండ్‌కి విముక్తి లభించాలి 'అని మోదీ వ్యాఖ్యానించారు.ముస్లిం రిజర్వేషన్ అంశంపై ప్రతిపక్షాలపై విరుచుకుపడిన మోదీ తాను జీవించి ఉన్నంత కాలం ఓబీసీల రిజర్వేషన్లను లాక్కోలేరని అన్నారు. 'ఇండియా కూటమి నేతలు ముస్లింలకు మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇస్తారు. మోదీ జీవించి ఉన్నంత కాలం గిరిజనులు, దళితులు, వెనకబడిన తరగతుల రిజర్వేషన్లను లాక్కోలేరు. హిందూ, ముస్లిం అంశం తీసుకొచ్చి నాపై అనవసర ఆరోపణలు చేస్తున్నారు. కమలంపై ఎంత బురదజల్లితే అంత వికసిస్తుంది' అని మోదీ పేర్కొన్నారు. 1న చివరి దశ లోక్‌సభ ఎన్నికలు జరగనుండగా..ఫలితాలు జూన్ 4న వెలు వడనున్నాయి.

## ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరో సంచలనం

**న్యూఢిల్లీ,మే 28 :** ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరో సంచలనం నమోదు అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ స్కాం మొత్తం కేసీఆర్‌కు తెలిసే జరిగిందని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ అధికారులు కోర్టుకు చెప్పడం సంచలనంగా మారింది. ఢిల్లీలోని కేసీఆర్ అధికారిక నివాసంలో కవిత తన టీం సభ్యులను కేసీఆర్‌కు పరిచయం చేశారని.. ఈ సందర్భంగా లిక్కర్ వ్యాపారం గురించి వారి వద్ద నుంచి కేసీఆర్ అడిగి తెలుసుకున్నారని ఈడీ తెలిపింది. కవిత బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టులో వాదనల సందర్భంగా ఈడీ కేసీఆర్ ప్రస్తావనను తీసుకు వచ్చింది.ఢిల్లీ అధికారిక నివాసంలోనే లిక్కర్ స్కాం భాగస్వాములను కేసీఆర్‌కు పరిచయం చేసిన కవిత.ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరో కీలక నిందితుడుగా ఉన్న గోపీ కుమరన్.. ఈ స్కాంలో కేసీఆర్ పాత్రపై స్పష్టంగా రికార్డు చేశారని ఈడీ తెలిపింది. కేసీఆర్ అధికారిక నివాసంలో జరిగిన భేటీలో మద్యం వ్యాపారంలో వివరాలతో పాటు లంచంగా ఇచ్చిన డబ్బులు.. ఇతర వివరాల గురించి మాట్లాడుకున్నారని ఈడీ స్పష్టం చేసింది. ఈడీ వాదనలు ఇప్పుడు తెలంగాణ రాజకీయాలలోనూ సంచలనంగా మారనున్నాయి. ఢిల్లీ లిక్కర్ స్కాం వెలుగులోకి వచ్చినప్పటి నుండి ఎప్పుడూ కేసీఆర్ అనే పేరు ప్రస్తావన రాలేదు. ఈ వ్యవహారం అంతా కేసీఆర్‌కు తెలియదనే అనుకున్నారు. కేసు బయటకు వచ్చిన తర్వాత ఓ సందర్భంలో కవితపై కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారని మీడియాలో ప్రచారం జరిగింది. అయితే ఈ కేసు విషయంలో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా కవితకు అండగా నిలిచింది. న్యాయపరమన సాయం అందించింది. మొదట్లో ఈడీ విచారణకు పిలిచినప్పుడు అరెస్ట్ చేయకుండా న్యాయపరమైన అన్ని అవకాశాలను ఊపయోగించుకున్నారు. అన్నీ కేసీఆర్ కనుసన్నల్లోనే జరిగినప్పటికీ.. ఎప్పుడూ ఆయన పేరు తెర ముందుకు రాలేదు. అనూహ్యంగా ఈడీ .. ఈ స్కాం గురించి మొత్తం ముందే కేసీఆర్‌కు తెలుసని వాదించడం అనూహ్యంగా మారింది. గోపికుమరన్ అనే నిందితుడు... ఎప్పుడో తన వాంగ్మూలంలో స్పష్టంగా రికార్డు చేసి ఉంటే ఇప్పటి వరకూ ఏ దశలోనూ ఆ విషయాన్ని కోర్టులకు చెప్పడం లేదా.. మరో విధంగా బయటకు తెలిసేలా చేయకపోవడం రాజకీయ వర్గాలను ఆశ్చర్య పరుస్తోంది. ఈడీ ఆషామాషీగా కేసీఆర్ ప్రస్తావన తీసుకు వచ్చి ఉండదని.. ఖచ్చితంగా ఆయనను ప్రశ్నించే అవకాశాలు ఉన్నాయని అందుకే కోర్టు ముందు పెట్టారన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. మార్చి పదిహేనో తేదీన ఈడీ అధికారులు కవితను అరెస్టు చేశారు. అప్పట్నుంచి జైల్లోనే ఉన్నారు. బెయిల్ కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా కేసీఆర్ పేరు బయటకు రావడంతో బీఆర్ఎస్ లోనూ గందరగోళం ఏర్పడే పరిస్థితి కనిపిస్తోంది.

## మోడీ ప్రకటనలపై ఖర్గే మండిపాటు



**అమృత్‌సర్,మే 28 :** భారతీయ జనతా పార్టీ 'అబ్ కీ బార్ 400 పార్' నినాదంతో ఈసారి ఎన్నికల్లో దిగడం, ఇంతవరకూ జరిగిన ఆరు విడతల ఎన్నికలో దాదాపు లక్ష్యానికి చేరుకున్నామని క్లెయిమ్ చేసుకోవడంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మంగళవారంనాడు స్పందించారు. 400 సీట్ల క్లెయిమ్ 'బక్వాస్' అని కొట్టిపారేశారు. ఆ పార్టీకి 200 సీట్లు కూడా దాటవని చెప్పారు.అమృత్‌సర్‌లో మంగళవారం నాడు జరిగిన మీడియా సమావేశంలో ఖర్గే మాట్లాడుతూ, గత ఎన్నికలతో పోల్చుకుంటే ఈ ఎన్నికల్లో బీజేపీ సీట్లు తగ్గుతాయని, కాంగ్రెస్, 'ఇండియా' కూటమి లబ్ది పొందుతుందని చెప్పారు. అలాంటప్పుడు 400 సీట్లకు పైగా గెలుచుకుంటామని ఏ ఆధారంతో వాళ్లు (బీజేపీ) చెబుతున్నారని ప్రశ్నించారు. 'మీరు (సీట్లు) తగ్గుతూ మేము పెరుగుతున్నాం. 400 సీట్లు మాట మరిచిపోండి. అదంతా నాన్సెన్స్. మీరు కనీసం ప్రభుత్వాన్ని కూడా ఏర్పాటు చేయలేరు. మీకు 200 సీట్లు రావు' అని ఖర్గే స్పష్టం చేశారు.

# ఎన్టీఆర్ అనే మూడక్షరాల పదం ఎప్పటికీ ఒక ప్రత్యేక అధ్యాయనం

**తెలుగు జాతి కీర్తిని ప్రపంచానికి చాటిన మహనీయుడు - రెండు రూపాయల కిలో బియ్యం పథకం తో దేశంలో చరిత్ర సృష్టించిన మానవతావాది, పేదల పెన్నిధి అన్న ఎన్టీఆర్ - పేదలకు పట్టెడన్నం పెట్టగలిగిన నాడే దేశానికి నిజమైన స్వాతంత్రం అని అన్న ఎన్టీఆర్ : మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు**




**చిలకలూరిపేట, మే , 28, (ఆంధ్రపత్రిక):** పట్టణంలో ఉన్న నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అన్న ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రత్తిపాటి అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రతిపాటి మాట్లాడుతూ తెలుగు జాతి కీర్తిని యావత్ ప్రపంచానికి చాటిన మహనీయుడు స్వర్గీయ అన్న ఎన్టీఆర్ అని అన్నారు. ఒక్క నటుడిగానే కాకుండా దర్శకుడు, నిర్మాత, రాజకీయవేత్తగా, ముఖ్యమంత్రిగా ఎవరికీ సాధ్యం కాని విజయాలు అందుకున్న బహుముఖ ప్రజ్ఞాశాలి ఎన్టీఆర్ జీవితం అందరికీ ఒక స్ఫూర్తిపాఠం అన్నారు. కృషి, దీక్ష, పట్టుదలకు ప్రతీకగా, నియమ నిష్టలకు, క్రమశిక్షణకు మారుపేరుగా ఆఖరి క్షణం వరకు జీవితాన్ని సాగించిన మహావ్యక్తిగా ఎన్టీఆర్ తరతరాలకు గుర్తుండిపోతారని స్పష్టం చేశారు. పేదలకు పట్టెడన్నం పెట్టగలిగిన నాడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యమని, వాళ్ళ ఆకలి బాధలు తీర్చేందుకు రూ. 2కే కిలో బియ్యం వంటి విప్లవాత్మక సంక్షేమ పథకాలతో చరిత్రలో నిలిచిపోయిన మానవతావాది ఎన్టీఆర్ అని ఆయన కొనియాడారు. రాజకీయమంటే అధికారం కాదు, ప్రజలకు సేవ చేయడమే నిజమైన రాజకీయమన్న ఆయన మాట ప్రజాజీవితంలోకి రావాలనుకునే వారికి వారికో మేలిమి బాట అని ఆయన అన్నారు. ఆడబిడ్డలకు సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించడమే మూల సిద్ధాంతంగా తెలుగుదేశం పార్టీని స్థాపించి చెప్పింది, చేసి చూపించారన్నారు. అందుకే తెలుగువారు ఉన్నంతకాలం, తెలుగుజాతి చరిత్ర చెప్పుకున్నంత కాలం ఎన్టీఆర్ అనే మూడక్షరాల పదం ఎప్పటికీ ప్రత్యేక అధ్యాయంగానే మిగిలి ఉంటుందని తెలిపారు. ఆయన ఆశయాల్ని నెరవేర్చడమే ఎన్టీఆర్‌కు నేటితరం అర్పించగల నిజమైన నివాళి అని ప్రత్తిపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 48వ డివిజన్‌లో పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి



**విజయవాడ పశ్చిమ, మే 28, (ఆంధ్రపత్రిక) :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి సాదరబోయిన ఏడుకొండలు కొనియాడారు. మంగళవారం 48వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో స్వర్గీయ ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సాదరబోయిన ఏడుకొండలు మాట్లాడుతూ పేద ప్రజలకు కూడు,గుడ్డ,నీడ కల్పించాలనే గొప్ప ఆశయాలతో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల కాలంలోనే ముఖ్యమంత్రి అయ్యారని కొనియాడారు. ఆయన బాటలోనే నారా చంద్రబాబు నాయుడు పయనిస్తున్నారని, అనేక ప్రజాహిత కార్యక్రమాలను చంద్రబాబు ముఖ్య మంత్రిగా ఉన్న కాలంలో అమలు చేశారని అన్నారు. 48వ డివిజన్ టిడిపి అధ్యక్షులు పేరాబత్తుల రమణ మాట్లాడుతూ తమ నాయకులు బుద్ధ వెంకన్న, నాగుల్ మీరాల సారధ్యంలో నేడు ఎన్టీఆర్ 101వ జయంతిని 48వ డివిజన్లో ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. పేద ప్రజల గుండె చప్పుడుగా స్వర్గీయ ఎన్టీ రామారావు నిలిచిపోయారని కొనియాడారు. స్వర్గీయ ఎన్టీఆర్ బాటలోనే చంద్రబాబు నాయుడు పేద ప్రజల కోసం ఐదు రూపాయలకే భోజనం పెట్టే అన్న క్యాంటీన్లు, పేద మహిళల పెళ్ళికానుక పథకాలు, వివిధ సంక్షేమ పథకాలు అమలు చేశారని కొనియాడారు. జూన్ 4వ తేదీనాటి ఫలితాల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అవడం ఖాయమని అన్నారు. తెలుగుదేశం నాయ కులు గణపా రాము మాట్లాడుతూ ఎన్టీఆర్ బాటలోనే చంద్రబాబు కూడా ప్రజలకు సేవలు అందిస్తు న్నారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర నాయకులు మైలవరపు వీరబాబు, డివిజన్ నాయకులు బోయళ్ల కృష్ణ, మద్దినేని చెంచయ్య, ఎస్.కె. నాగూర్, చొక్కర అప్పారావు ,ఉప్పాడి రాము, అడ్డూరి శంకర్, ఎస్.కె సుభాని, నెర్జీ పోలయ్య ,ఎస్.కె నూర్మి ,రాయన రాజా , పేరా బత్తుల వీర కుమార్, బొంత సీత, లింగం వాణి , ఇలిపిళ్ల లక్ష్మి, దాసరి నాగమణి ,వీర్ల రమణమ్మ, ఉమా రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఖిద్మత్ ఘర్‌లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి



**విజయవాడ పశ్చిమ, మే 28, (ఆంధ్రపత్రిక) :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, అన్న నందమూరి తారక రామారావు 101వ జయంతోత్సవ వేడుకలు మొహమ్మద్ ఫతావుల్లా సూచనల మేరకు ఖిద్మత్ ఘర్ (మొహమ్మద్ ఫతావుల్లా కార్యాలయం)లో మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా,55వ డివిజన్ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ జాహిద్ మాట్లాడుతు తెలుగు ప్రజల ఆరాధ్యదైవం స్వర్గీయ ఎన్టీరామారావు అని కొనియాడారు. ఎన్నికల ఫలితాల తర్వాత చంద్రబాబు మళ్లీ సీఎం అవడం ఖాయమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మొహమ్మద్ తమీం అన్సర్, రియాజ్, దావూద్, మల్లేశ్వరి, శంకర్, షబ్బీర్, గౌస్, షేక్ ఫెరోజ్, గుండి రాజ్ కుమార్, నవీన్, ఖాసీం, దుర్గారావు, పింకీ,ధన,హసీనా,ఇమ్రాన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## తమ్మిన శేఖర్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి



**విజయవాడ పశ్చిమ, మే 28, (ఆంధ్రపత్రిక) :** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 101 వ జయంతి కార్యక్రమం పశ్చిమ నియోజకవర్గం 48 వ డివిజన్ నందు తెలుగు యువత అధికార ప్రతినిధి తమ్మిన శేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇక్కడి కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి ఎంఎస్. బేగ్ ముఖ్య అతిధిగా హాజరై ప్రజలకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎస్ బేగ్ మాట్లాడుతు ఎన్డీఏ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, కేశినేని చిన్ని పార్లమెంట్ సభ్యుడిగా, సుజనా చౌదరి పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులుగా గెలవడం ఖాయమని ,మళ్లీ ఆనాటి తారక రామారావు రామరాజ్య పరిపాలన తేవడం తథ్యమని అన్నారు. తెలుగు యువత అధికార ప్రతినిధి తమ్మిన శేఖర్ మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలను ప్రజా ప్రతినిధులుగా చేసి వెనకబడిన వర్గాల నుండి నాయకత్వ పటిమను వెలికి తీసింది ఆనాడు ఎన్టీఆర్ కాగా నేడు చంద్రబాబు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సారేపల్లి రాధాకృష్ణ, దనేకుల సుబ్బయ్య,ఈది నాగేశ్వరరావు, పోతిన పరుశురాం, సందక సురేష్, దేవరకొండ చక్రవర్తి,తెలుగు యువత నాయకులు పైలా సతీష్, మైలపల్లి రాజు, కుప్పిలి నాగబాబు, బ్రహ్మారెడ్డి, బంక సురేష్, మక్కెన భాస్కర్, పోతిన కొండ,దాడి మురళి, రాళ్లపూడి గౌరీశంకర్,వాంద్రాసి పవన్ సాయి, మైలపల్లి అప్పన్న, గౌరీ, డివిజన్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## 38వ డివిజన్‌లో ఎన్టీఆర్ జయంతి



**విజయవాడ పశ్చిమ, మే 28, (ఆంధ్రపత్రిక) :** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 38వ డివిజన్‌లో క్లస్టర్ ఇన్‌చార్జి నందం భవానీ ప్రసాద్,అధ్యక్షురాలు పితాని పద్మావతి ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతి మంగళవారం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా స్వర్గీయ ఎన్టీఆర్‌కు నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మంటి కోటేశ్వరరావు,ఏలూరి వెంకన్న ,ప్రధాన కార్యదర్శి ఈశ్వరరావు, సురభి బాలు, కొల్లి శారద, సుబ్రహ్మణ్యం, చలపతి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 42వ డివిజన్‌లో శివాజీ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి



**విజయవాడ పశ్చిమ, మే 28, (ఆంధ్రపత్రిక) :** మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారకరామారావు 101వ జయంతి వేడుకలు 42 వ డివిజనులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి డివిజన్ అధ్యక్షుడు శివాజీ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతు ఆంధ్రుల ఆత్మగౌరవ నినాదంతో ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వాడి గొప్పతనాన్ని చాటిచెప్పిన ఎన్టీఆర్ పాలనలో ఆనాడు రాష్ట్రంలో రామరాజ్య పాలన సాగిందని,ఆయన పరిపాలన రాష్ట్రంలో రాజకీయ నాయకులకు మార్గదర్శకమని ఎన్టీఆర్‌ని కొనియాడారు. ఈకార్యక్రమంలో తెదేపా ప్రధాన కార్యదర్శి పెద్ది సతీష్, యూనిట్ ఇన్చార్జిలు హనుమంతరావు, కోడెబోయిన స్రవంతి, ఎన్టీఆర్ జిల్లా రజక సంఘం అధ్యక్షులు ముదిగొండ శివ, ఎన్టీఆర్ జిల్లా పార్లమెంటు మహిళా నాయకురాలు మొవ్వ విజయ, మొవ్వ శ్యామ్, జిల్లా మైనార్టీ సీనియర్ నాయకులు రెహమాన్, డివిజన్ కమిటీ సభ్యులు వెంకట్రావు ,కేశన రమేష్, శివ, నాంపల్లి కోటి, సోను, శ్రీకాంత్, తెలుగుదేశ పార్టీ 42వ డివిజన్ సీనియర్ నాయకులు దివాకర్ ,రవి ముదిరాజ్ , సల్మాన్, కరుణాకర్, సుశీల సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## 45వ డివిజన్‌లో ఎన్టీఆర్ జయంతి



**విజయవాడ పశ్చిమ, మే 28, (ఆంధ్రపత్రిక) :** మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101వ జయంతి కార్యక్రమం టిడిపి నాయకులు బుద్దా వెంకన్న, నాగుల్‌మీరాల నాయకత్వంలో 45వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు పేరం సత్యనారాయణ ఆధ్వర్యంలో డివిజన్ ఎన్నికల కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి సుబ్బారెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గంగవరపు మురళి, రాష్ట్ర మహిళా నాయకురాలు తుపాకుల రమణమ్మ , డివిజన్ సెక్రటరీ షేక్ సుభాని, అబ్రహం, అనిల్ , గలీషా , శేఖర్ , నరసింహారావు , లతీఫ్ , సైదులు బాబాయ్, ఈది పార్వతి , శ్రీను తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,అభిమానులు, బీజేపీ పార్టీ మహిళా నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.అన్న ఎన్టీఆర్‌కి ఘన నివాళులు అర్పించి కేక్ కటింగ్ చేసి, స్వీట్స్ పంచటం జరిగింది. మహిళా కార్యకర్తలకి చీరలు పంపిణి చేయటం జరిగింది.

## ఎన్టీఆర్ స్ఫూర్తిగా చంద్రబాబు పాలన: ఎంఎస్.బేగ్



**విజయవాడ పశ్చిమ, మే 28, (ఆంధ్రపత్రిక) :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు స్ఫూర్తిగా చంద్రబాబు పాలన సాగిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎంఎస్. బేగ్ అన్నారు. మంగళవారం బేగ్ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బేగ్ మట్లాడుతూ పేదల కష్టాలను చూసి కలత చెంది ఆనాడు అన్న ఎన్టీఆర్ తెలుగు దేశంపార్టీని స్థాపించి కేవలం 9 నెలల్లోనే అధికారంలోకి తీసుకువచ్చారని కొనియా డారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లోనే కాక యావత్ ఆంధ్ర రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలో రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ అరాచక పాలన చూసి పశ్చిమ నియోజకవర్గంలోని మైనార్టీస్ కూడా ఎన్డీయే కూటమికే ఓటు వేశారని అన్నారు. రాష్ట్రంలోనే కాదు కేంద్రంలో కూడా ఎన్డీయే ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని చిన్ని లక్ష మెజారిటీతో గెలవబోతున్నారని, అలాగే పశ్చిమ నియోజకవర్గం లో కూడా సుజనా చౌదరి 15000 మెజార్టీతో గెలవబోతున్నారని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## 37వ డివిజన్‌లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి



**విజయవాడ పశ్చిమ, మే 28, (ఆంధ్రపత్రిక) :** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీరామారావు 101వ జయంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ 37వ డివిజన్ కమిటీ అధ్యక్షులు పిళ్ళా సుదర్శన్‌రావు అధ్యక్షతన మంగళవారం రమణయ్య కూల్ డ్రింక్ షాప్ సెంటర్లో నిర్వహించడం జరిగింది. కేక్ కటింగ్ స్వీట్లు పంపిణీ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వాణిజ్యభాగం అధ్యక్షులు రాజు సోలంకి జైన్ మాట్లాడుతు రానున్న జూన్ 4వ తేదీ నాటి ఫలితాల్లో తెలుగుదేశం అఖండవిజయం సాధించి చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కానున్నారని అన్నారు. రాష్ట్రాభివృద్ది చంద్రబాబుతోనే సాధ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీరామ్ వెంకట సుబ్బారావు , డివిజన్ టిడిపి ప్రధాన కార్యదర్శి అమరా మురళి,బూత్ అధ్యక్షులు అల్లాడ మురళి ,పుప్పాల రమణ, అడ్డూరి లక్ష్మణ, మహిళా అధ్యక్షురాలు మెండిజ్యోతి ,మువ్వల జయరాం ,అడ్డూరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఊర్మిళానగర్‌లో ఎన్టీఆర్ జయంతి



**విజయవాడ పశ్చిమ, మే 28, (ఆంధ్రపత్రిక) :** అన్న నందమూరి తారక రామారావు 101వ జయంతి కార్యక్రమం 43వ డివిజన్ ఊర్మిళ నగర్‌లో పార్క్ సెంటర్ వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు మాగం ఆత్మారాము ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కొనికి కొండయ్య, మోరబోయిన రాంబాబు, మల్లె బోయిన కొండలరావు, బొప్పరాజు చెన్నయ్య, తెల్లగడ్డల దుర్గారావు, రాయల శ్రీను, మోడీ వెంకట్ రాజు, బత్తుల వెంకటేశ్వర్లు, పూజల శ్రీనివాస్, ఈశ్వరమ్మ, తాటి శ్రీకాంత్, గుమ్మ బాలు, శాలీల పాపారావు, యువరాజు, బజారు శ్రీను, సందక వెంకట్రావు ,వేల్పుల నరసింహారావు,కాకర్ల కోటి, తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ చక్రవర్తి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి



**విజయవాడ పశ్చిమ, మే 28, (ఆంధ్రపత్రిక) :** మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101వ జయంతి కార్యక్రమం 45వ డివిజన్ తెలుగుదేశం మాజీ అధ్యక్షులు దేవరకొండ చక్రవర్తి ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎంఎస్.బేగ్ ముఖ్య అతిథిగా పాల్గొనగా ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు సున్నపు శ్రీనివాస్, బాబి,సాయి, గౌరి,సతీష్,దుర్గారావు,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర ఐ టీడీపీ ఆర్గనైజర్ సెక్రెటరీ మారెళ్ళ అప్పారావు జన్మదిన వేడుకలు



**చిలకలూరిపేట, మే 28, (ఆంధ్రపత్రిక):** పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర ఐ టి డి పి కార్యనిర్వాహ కార్యదర్శి మారెళ్ళ అప్పారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముం దుగా మారెళ్ళ అప్పారావు చేత భారీ జన్మదిన కేకులను కట్ చేపించి ఐటిడిపి నాయకులు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షులు పిల్లి కోటి మాట్లాడుతూ అన్న నందమూరి తారక రామారావు పుట్టినరోజున జన్మించటం ఎంతో అదృష్టం ఒక కమిట్మెంట్తో పార్టీ కోసం నిత్యం అహర్నిశలు కృషి చేసే నాయకుడు పార్టీలో ఎంత కష్టమొచ్చినా ఏ విధంగా బెదిరించినా,శత్రువులు ఏ విధంగా తరిమిన ఎదురుండి పోరాడిన సైనికుడు అందరికీ ఆత్మీయ సోదరుడు పార్టీ సేవకుడు అప్పారావు అని పిల్లి కోటి అన్నారు

పత్తిపాటి పుల్లారావు గెలుపే లక్ష్యంగా ఆయన ఆశయాలని డిజిటల్ క్యాంపు తో సోషల్ మీడియా ద్వారా ముందుకు సాగించిన ధీరుడు మారెళ్ళ అప్పారావు అని పిల్లి కోటి కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బుద్దా కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి



**విజయవాడ పశ్చిమ, మే 28, (ఆంధ్రపత్రిక) :** తెలుగువారి ఆరాధ్య దైవం,పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ ఎన్టీరామారావు కారణజన్ముడని అని మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న కొనియాడారు. మంగళవారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బుద్దా వెంకన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా బుద్దా వెంకన్న మాట్లాడుతు తెలుగు చలనచిత్ర పరిశ్రమలో నిర్మాతగా, దర్శకుడిగా, నటుడిగా ముద్ర వేసుకుని ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కూడు, గుడ్డ, నీడ, నినాదంతో 1982 మార్చి 29 న తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం 9 నెలలు అధికారంలోకి వచ్చిన అన్న నందమూరి బసవతారక రామారావు ఆదర్శప్రాయంగా పాలించారని అన్నారు. ఆయన అడుగుజాడల్లో చంద్రబాబు రాష్ట్రాభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నారని, మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చెన్నుపాటి శ్రీనివాసరావు, డివిజన్ ప్రెసిడెంట్‌లు, క్లస్టర్ ఇంచార్జెస్, యూనిట్ ఇన్చార్జెస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి



ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెకింపు- అసెంబ్లీ ఓట్లు లెక్కింపునకు 14 టేబుల్స్-పార్లమెంటు ఓట్ల లెక్కింపునకు 16 టేబుల్స్- కౌంటింగ్ నిర్వహణపై అధికారులకు అవగాహన- విశాఖ తూర్పు రిటర్నిం గ్ అధికారి, జే సి మయూర్ అశోక్



**విశాఖపట్నం, మే 28 (ఆంధ్రపత్రిక):** పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పారదర్శ కంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని, విశాఖ తూర్పు రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మంది రంలో విశాఖ తూర్పు నియోజకవర్గ అసెంబ్లీ, విశాఖ పార్లమెంట్, ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు , వివిధ బృందాలు ఏర్పాటు , చేయవలసిన విధులకు సంబంధించి అధికారులకు అవగాహన కల్పించి , సిబ్బందికి పలు ఆదేశాలు జారీ చేశారు. జూన్ 4న ఉదయం 8 గంటలకు ఆంధ్రా యూనివర్సిటీ న్యూ క్లాస్ రూమ్ కాంప్లెక్స్ మొదటి అంతస్తు నందు తూర్పు అసెంబ్లీ నియోజ కవర్గానికి సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని , ముందస్తుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ఉంటుం దన్నారు. 8 వ నెంబరు గదిలో అసెంబ్లీ, 9 వ నెంబరు గదిలో పోస్టల్ బ్యాలెట్, 10 వ నెంబరు గదిలో పార్లమెంట్ ఓట్ల లెక్కంపు ప్రక్రియ జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.అసెంబ్లీ కౌంటింగ్ హాల్ నందు 14 కౌంటింగ్ టేబుల్స్ , పార్లమెంట్ హాల్ నందు 16 టేబుల్స్ లెక్కింపు కొరకు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్ ,మైక్రో అబ్జర్వర్ ఒక బృందంగా విధులు నిర్వహిస్తారన్నారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్ హాల్‌కు ముందస్తుగా కంట్రోల్ యూనిట్లను హమాలీలు తీసుకుని వస్తారని వారికి డ్రెస్ కోడ్ ఉంటుందన్నారు. స్ట్రాంగ్ రూములు పోటీ అభ్యర్థులు, ఏజెంట్లు సమక్షంలో తెరవాలని స్పష్టం చేశారు. ప్రతి టేబుల్ వద్ద వారికి కేటాయించిన కంట్రోల్ యూనిట్లు మాత్రమే చెక్ చేసి కౌంటింగ్ చేయాలన్నారు. కంట్రోల్ యూనిట్ లెకింపు ప్రారంభానికి ముందు కంట్రోల్ యూనిట్‌లో నమోదైన మొత్తం ఓట్లు ఫారం 17సితో నమోదైన ఓట్లు సరి చూసుకోవాలని తేడా వస్తే వెంటనే సదరు కంట్రోల్ యూనిట్ ను రిటర్నింగ్ అధికా రికి అప్పగించాలని జాయింట్ కలెక్టర్ పేరొన్నారు. కంట్రోల్ యూనిట్‌లో క్లాక్ ఎర్రర్ వస్తే కొత్త బ్యాటరీ వేసి ఆన్ చేయాలని, అప్పటికి క్లాక్ ఎర్రర్ వస్తే రిటర్నింగ్ అధికారికి అప్పగించాలని కంట్రోల్ యూనిట్‌లో ఎటువంటి ఇబ్బందులు వచ్చినా వెంటనే రిటర్నింగ్ అధికారికి సమాచారం అందించాలన్నా రు. కంట్రోల్ యూనిట్‌లో నమోదైన మొత్తం ఓట్లు ఫారం 17సీలో నమోదైన ఓట్లను ట్యాలీ చేసుకొని రిజల్ట్ బటన్ ప్రెస్ చేయాలని, కౌంటింగ్ ఏజెంట్లకు ఫలితాలు చూపించి వాటిని నిర్దేశించిన నమూనాలో నమోదు చేయాలని, 14 టేబుల్స్ వద్ద కౌంటింగ్ పూర్తయిన తర్వాత, ఆ రౌండ్ వివరాలు రిటర్నింగ్ అధికారి వెల్లడించిన తర్వాత మాత్రమే తదుపరి రౌండ్ కౌంటింగ్ ప్రారంభించాలని ఆయన తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కు నాలుగు టేబుల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంట్రోల్ యూనిట్ల ఓట్ల లెకింపు పూర్తయిన తర్వాత వీవీ ప్యాట్ల లెకింపు ప్రారంభమవుతుందని , వీవీ ప్యాట్ల ఓట్ల లెకింపు ప్రక్రియ నిబంధనల ప్రకారం చేయాలని జాయింట్ కలెక్టర్ పేరొన్నారు. కౌంటింగ్ నిర్వహించే సమయంలో అధికారులు, సిబ్బంది నిబంధనలను గుర్తించుకోవాలని, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకా లను పాటించాలని, కౌంటింగ్ హాల్‌లో అధికారులు, సిబ్బంది ప్రశాంతంగా వ్యవహరించాలన్నారు. ఈ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని ప్రక్రియ మొత్తం వీడియోగ్రఫీ చేయాలని సూచించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. కేంద్రాల్లో అనధికార వ్యక్తులు అనుమతించబడరని, ప్రతీ ఒక్కరు ఐడెంటిటీ కార్డు ధరించాలని అన్నారు. పోటీ అభ్యర్థులు, ఏజెంట్లు, కౌంటింగ్ సిబ్బంది అందరు కౌంటింగ్ హాల్ వద్దకు సకాలంలోకి చేరుకోవాలని తెలిపారు. ఆర్వో అనుమతి లేకుండా ఏ ఒక్కరూ బయటికి వెళ్లకూడదని పేర్కొన్నారు. ఏజెంట్లు వారికి కేటాయించిన టేబుల్ వద్ద మాత్రమే ఉండాలని , అధికారులు గమనించాలని తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎవరికీ సెల్ ఫోన్ అనుమతి లేదని కౌంటింగ్ కేంద్రం వద్ద అవసరమైన తనిఖీ నిర్వహించి మాత్రమే లోనికి అనుమతి జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో సహాయక రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ సూపర్ వైజర్లు, సహాయకులు, మైక్రో అబ్జర్వర్లు, ట్యాబ్యులేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# నట సార్వభౌముడు ఎన్టీఆర్కు భారతరత్న అవార్డు ఇవ్వాలి

## కొణతాల రామకృష్ణ



**అనకాపల్లి మే 29 (ఆంధ్రపత్రిక):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు చలనచిత్ర విశ్వవిఖ్యాతనాథ సార్వభౌమ కీర్తిశేషులు నందమూరి తారక రామారావు 101 జయంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి ముందుగా భారీ గజమాలవేసి ఘనమైన నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ కేకేవిఏ నారాయణరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా కూటమి జనసేన అభ్యర్థి కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ నిజ జీవితంలో ద్విపాత్రాభినయం చేసిన మహనీయుడు ఆంధ్రుల ఆరాధ్య దైవం తెలుగువాడి ఉనికిని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు విశ్వవిఖ్యాత నటసార్వభౌమకి ఆటో చలనచిత్ర రంగంలో ఇటు రాజకీయ ప్రజా జీవితంలో ప్రముఖ పాత్ర వహించి దేశ రాజకీయాలే శాసించిన మహనీయులు ఎన్టీ రామారావు గారికి భారతరత్న అవార్డు ఇప్పటికీ ప్రకటించుకోవడం చోచనీయమని, వచ్చే 102 వ జన్మదినం నాటికి ఎన్డిఏ కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి చంద్రబాబు పవన్ కళ్యాణ్ మోడీ నాయకత్వంలో భారతరత్న ఇచ్చు తీరుతారని రామకృష్ణ ఆశాభావం వ్యక్తపరిచారు. జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి వద్ద నాగ జగదీశ్వరరావు అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జి పీలా గోవింద సత్యనారాయణ తదితరుల ప్రసంగంలో భారతరత్న ఇవ్వాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాసరావు కడిమిశెట్టి నరసింగరావు కాంద్రేగుల సత్యనారాయణ కోట్ని బాలాజీ కోట్ని ఉమా కాయల ప్రసన్నలక్ష్మి బీశెట్టి హేమా బొడ్డేడ మురళి ఉగ్గిని రమణమూర్తి కొణతాల శ్రీనివాసరావు కాయల మురళి షేక్ బాబర్ దాడి పెంటారావు పచ్చికూర రాము కొణతాల రత్నకుమారి కరణం శ్రీనివాసరావు డివీవి అప్పారావు సిరసపల్లి సన్యాసిరావు మేడిశెట్టి నూకరాజు పెంటకోట వెంకటరమణ కొణతాల కారుబాబు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా టిడిపి అధ్యక్షుడు రామరాజును సత్కరించిన మొగల్తూరు టిడిపి నేతలు



**నరసాపురం/మొగల్తూరు మే 28 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం టిడిపి కార్యాలయంలో మంగళవారం తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నంద మూరి తారకరామారావు 101 వ జయంతి వేడుకలు పార్టీ కార్యాల యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మొగల్తూరు మండ లానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కలిదిండి కుమార్ బాబు, పొన్నపల్లి శివ తదితరులు జిల్లా టిడిపి అధ్యక్షులు, ఉండి మాజీ ఎమ్మెల్యే కలిదిండి రామరాజుకు శాలువా కప్పి ఘనం గా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేరుపాలెం ముత్యాలమ్మ వారికి వెండి ఆభరణములు బహుకరణ



**నరసాపురం/మొగల్తూరు మే 28 (ఆంధ్రపత్రిక):** పేరుపాలెం నార్త్ కటికిలవారిమెరకలో వేంచేసి యున్న శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మ వారికి గ్రామానికి చెందిన కటికిల రాధాకృష్ణ గారి జ్ఞాపకార్థం వారి కుమార్డు కటికల ముత్యాల నాయుడు(బాబులు) శ్రీమతి భవ్యదేవి దంపతులు సుమారు 4 కేజీ ల వెండి అభరణములు బహుక రించా రు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు కొత్తపల్లి సుబ్బా రాయుడు మరియు ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు పేరుపాలెంలో జాతర ముగింపు అన్న సమారాధన

**మొగల్తూరు మే 28 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం పేరుపాలెం కటికల వారి మేరకు నందు వేం చేసియున్న శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం నందు జాతర మహోత్సవాలు ఘనంగా ముగి సాయి. ముగింపు సందర్భ ముగా బుధవారం సాయంత్రం అమ్మవారి ఆలయమునందు భారీ అన్నసం తర్పణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.



# రామన్నపాలెంలో ఆంజనేయ స్వామి వారికి ఘనంగా పంచామృత అభిషేకం

**మొగల్తూరు మే 28(ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం రామన్నపాలెం గ్రామంలో అయితం నారా యణ మూర్తి మరియు వారి కుటుంబ సభ్యు లు ప్రోత్సాహంతో నిర్మించిన శ్రీ భక్తాంజ నేయ స్వామి ఆలయం నందు మంగళ వారం ఉదయం ఆల య అర్చకులు వాడపల్లి గోపాల మూర్తి మరియు వాడపల్లి పవన్ పం చామృత అభిషేకం తోమల పాకుల పూజ ఘనంగా నిర్వహించారు.



రామనపాలెం గ్రామం నలుమూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీ భక్తాంజనేయ స్వామి వారిని భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు.

# సంక్షేమానికి నాంది, పాలనకు వారధి అన్న నందమూరి తారక రామారావు



**అయినవిల్లి,మే 28 (ఆంధ్రపత్రిక):** విశ్వ విఖ్యాత నట సార్వభౌ ముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ డా!! స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి 101వ జయ ంతి సందర్భంగా పి.గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మం డల తెలుగుదేశం పార్టీ అధినేత చిట్టూరి శ్రీనివాసురావు గారి ఆధ్వర్య ంలో అయినవిల్లి మండల తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ మదరాసీయులుగా పిలవబడుతున్న తెలుగు ప్రజలకు ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చి వారికి సంక్షేమం అంటే ఎలా ఉంటుందో పరిచయం చేసిన మహనీయులు అన్న నంద మూరి తారకరామారావు అని, మొట్ట మొదటి సారిగా 35 రూపా యల పెన్షన్, 2 రూపాయలకే కిలో బియ్యం, 50 రూపాయలకే రైతులకు విద్యుత్, మహిళకు ఆస్తిలో హక్కు చట్టం, బిసి రిజర్వేషన్లు, రెసిడెన్షియల్ పాఠశాలలు ఇలా చెప్పుకుంటు పోతే అభివృద్ధి సంక్షేమం అనేవి ఎలా ఉంటుయో చేసి చూపిన మహనీ యుడు అన్న ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆ మహనీయునిడు నందమూరి తారకరామారావుకి కేంద్రప్రభుత్వం భారతరత్న ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మద్దాల సుబ్రహ్మణ్యేశ్వర రావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ హెచ్ ఆర్ డి సభ్యుడు దళితరత్న నేదునూరి వీర్రాజు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ విబిన్న ప్రతిభావంతుల కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి కళ్ళేపల్లి వెంకట సుబ్బరాజు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ వాణిజ్యవిభాగం కార్యదర్శి బిక్కిన వీరేశ్వర జయకుమార్,అయినవిల్లి మండల తెలుగుదేశం పార్టీ ప్రధానకార్యదర్శి కుడుపూడి దుర్గారావు, జిల్లా తెలుగుదేశం పార్టీ కోశాధికారి సయ్యపరాజు వెంకట సత్యనారా యణ రాజు, అయినవిల్లి మండల మాజీ ఎంపిపి సలాది పుల్లయ్య నాయుడు, జిల్లా తెలుగురైతు కార్యదర్శి వర్రే శ్రీనివాస రావు, జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులు మద్దాల నాగ సుదీర్, జిల్లా యస్సీ సెల్ అధికార ప్రతినిధి మోత వెంకటేశ్వరరావు, పి.గన్నవరం నియోజకవర్గ డాక్టర్ సెల్ అద్యక్షులు గెల్లా అశోక్, పి.గన్నవరం నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అద్యక్షులు వస్కా శ్యాం, యూనిట్ ఇన్చార్జ్ వేటుకూరి వర్మరాజు, జనసేన పార్టీ నాయకులు సలాది బుచ్చిరాజు, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తోలేటి ఉమ, దూనబోయిన శ్రీనివాసరావు, బిజేపి నాయకులు కొపనాతి శ్రీరామ చంద్రమూర్తి, మడుపల్లి, క్రాప, తొత్తరమూడి గ్రామాల పంచాతీ సర్పంచులు నిమ్మకాయల సత్యనారాయణ, బొబ్బిలి అయ్యప్ప, వార లక్ష్మి నరసింహరామ్, అమలకట్ట చక్రవర్తి, అయినవిల్లి మండల తెలుగుయువత అధ్యక్షులు మేడిశెట్టి అంజి బాబు, అయినవిల్లి మండల యస్సీ సెల్ అద్యక్షులు మోర్త సత్తిబా బు, మద్దాల పణి, అక్కిశెట్టి దుర్గారావు, మదుర రమేష్, నక్కా టింకు, పోతుల వెంకట్రావు, వార అశోక్, వార సత్యనారాయణ, తదితర నాయకులు తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీసులపై వాహనదారుల అసహనం

## కలెక్టర్కు ఫిర్యాదు, నిరసన

**కాకినాడ, మే 28(ఆంధ్రపత్రిక):** కాకినాడ నగరంలో పోలీసులు వ్యవహరిస్తున్న తీరు పట్ల ద్విచక్ర వాహనదారులు తీవ్ర అసహ నం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు తీరును నిరసిస్తూ మంగళ వారం జిల్లా కలెక్టర్ జే నివాస్కు ఫిర్యాదు చేశారు. సోమవారం కాకినాడ ప్రాంతంలో ద్విచక్ర వాహనదారుల వాహనాలను పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ విషయంపై ద్విచక్ర వాహనదారులు మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి పోలీసులు వ్యవహరించిన తీరు, దౌర్జన్యంపై ఫిర్యాదు చేశా రు. తమను కావాలనే ఇబ్బందులు గురి చేస్తున్నారని అన్ని ధ్రువ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు వంటివి ఉన్నా ఏదో ఒక సాకుతో అనవసరన పత్రాలు అడిగి ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ వాహనదారులు ఆరోపించారు. తాము రోజువారి కూలి పనులు చేసుకుంటూ వెళుతుంటే వాహనాలను బలవంతంగా లాక్కొని కాకినాడలోని కలెక్టరేట్ వెనుక ఉన్న డిఎస్పీ కార్యాలయంలోకి చేర్చారన్నారు. ఈ విషయాన్ని సోమవారం రాత్రి అడిగితే మంగళవారం ఉదయం 10 గంటలకు డిఎస్పీ కార్యాలయానికి రావాలని వాహ నాలు ఇచ్చేస్తామని చెప్పడంతో తాము ఇళ్లకు వెళ్లిపోయామన్నా రు. తిరిగి మంగళవారం ఉదయం వచ్చి అడిగితే పోలీసులు సంబంధం లేని సమాధానాలు చెప్పడమే కాక కొందరిపై దౌర్జన్యం చేశారని ఆ వాహనదారులు వాపోయారు అందువలనే తాము కలెక్టర్కు ఫిర్యాదు చేసేందుకు వచ్చామని తెలిపారు. ఈ విషయంపై అక్కడ ఉన్న పోలీసులను అడగగా అన్ని తనిఖీలు నిర్వహిస్తున్నామని పత్రాలు లేని వాహనాలు ఆపుతున్నామన్నారు. అలాగే రెండు రోజులలో జిల్లా ఉన్నతాధికారులతో వీరికి పోలీసులు నిబంధనలపై వివరిస్తామన్నారు. అంతవరకు వారు ఎటువంటి ఇబ్బందులు పడవద్దని ఎవరి వాహనాలను వారికే ఇచ్చివేస్తామని పోలీసులు చెప్పారు.

# తెలుగువారి గుండెచప్పుడు అన్న ఎన్టీఆర్

## ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు



**విశాఖపట్నం, మే 28 (ఆంధ్రపత్రిక):** దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి అన్న ఎన్టీఆర్ తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని దశ దిశల వ్యాపింపజేసిన మహానుభావుడని, శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవి రావు అన్నారు.

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు నూట ఒక్క జయంతి సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉన్న ఎన్టీఆర్ విగ్ర హం వద్ద మంగళవారం తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిరంజీ విరావు మాట్లాడుతూ, ఎన్టీ రామారావు ఈ రాష్ట్ర ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని నాడు తెలుగుదేశం పార్టీని స్థాపించారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికి కూడు గూడు గుడ్డ అవసరమని తెలుగుదేశం పార్టీని స్థాపించిన కొద్ది రోజులకే అధికారంలోకి వచ్చిందని చెప్పారు. ముఖ్యమంత్రిగా అనేక సంక్షేమ కార్యక్రమాలు పథకాలు రూపకల్పన చేసి రాష్ట్ర ప్రజలకు అందజేసి ప్రజల హృద యాలలో చిరస్మరణీయంగా నిలిచిపో యారని అన్నారు.

వచ్చే జయంతిని అధికారికంగా నిర్వహి స్తామని చెప్పారు. మాజీ శాసనసభ్యుడు గాజువాక ఉమ్మడి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఎన్టీ రామా రావు స్థాపించిన తెలుగుదేశం పార్టీకి ఒక ప్రత్యేకత ఉంద న్నారు. ఎన్టీ రామారావు ఏ ఆశయంతో అయితే పార్టీని స్థాపిం చారో అదే ఆశయంతో ఇప్పటివరకు అదే బాటలో తెలుగుదేశం పార్టీ పయని స్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో , జి వి ఎం సి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాస రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పోలమరశెట్టి శ్రీనివాస్, దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జి సీతమ్ రాజు సుధాకర్ , రాష్ట్ర పార్టీ నాయకులు లోడగలకృష్ణ, పుచ్చా విజయ్ కుమార్ కేదారి లక్ష్మి, బొడ్డేటి మోహన్, పులి రమణ రెడ్డి, మజ్జి త్రినాధరావు, దాసన సత్యనారాయణ, కోయిలాడ వెంకటేష్, ఈతలపాక సుజాత, గొర్లె అప్పారావు, వలిశెట్టి తాతాజీ, అబ్దుల్ చిన్న రెహ మాన్, నడిగట్ల శంకర్రావు, అనసూయ మధు, జహోరూల్లా, తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు అనంతరం కార్యాలయం ఆవరణలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ముందుగా కేక్ కట్ చేసి అందరికీ మంచి పెట్టారు.

# అగ్నిగోళంలా మండుతున్న ఎండలు.

## ఇళ్లకే పరిమితమవుతున్న ప్రజలు- నిర్మానుష్యంగా మారిన రహదారి.



**వేపాడ,మే,28(ఆంధ్రపత్రిక):** ఎండలు అగ్ని గోళంలా మండుతున్నాయి.ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకూ ఎండలు ఒకే రీతిగా మండిపోతున్నాయి.ఎండలకు ఉక్కపోత తోడు కావటంతో పగలు రాత్రి జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.ఈ మధ్య కాలంలో వర్షాలు పడకపోవడంతో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు.ముఖ్యంగా చిన్నారులు వృద్ధులు ఎండ వేడిమికి విలవిలలాడిపోతున్నారు. ఉదయం 9లోపు సాయంత్రం 5గంటల తర్వాత మాత్రమే బస్సు,బైక్ ప్రయాణాలు సాగుతున్నాయి. దాంతో పగలంతా రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారిపోతున్నాయి.అతి తక్కువ మంది మాత్రమే వ్యక్తిగత పనుల కోసం బ్యాంకులు,ఆఫీసులకు అతి జాగ్రత్తగా వెళ్లివస్తున్నారు.రైతులు తమ పొలాల్లో పాడి పశువులను మేపడానికి కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారు.పశుగ్రాసం కొరత ఉత్పన్నం కావటంతో పాడి దిగుబడి,రాబడి కూడా బాగా తగ్గిపోయి నట్లు రైతులు ఆందోళన చెందుతున్నారు.జన సంచారం లేకపోవడంతో ప్రభుత్వ కార్యాలయాలు,బ్యాంకులు,ఆస్పత్రుల్లో కూడా బాగా రద్దీ తగ్గిపోయింది.వరుణుడు కరుణించి వర్షాలు పుష్కలంగా పడితేగానే ఎండ వేడిమి తగ్గే అవకాశం కనిపించడం లేదు.వర్షాలు కురిసే వరకూ ప్రజల ఎదురు చూపులు తప్పవు.

# బానాదిలో వైభవంగా పరిదేశమ్మ వారి పండగ మహోత్సవం

## వేడుకగా అమ్మవారి ఊరేగింపు ఉత్సవం.

## అన్నసమారాధనలో పాల్గొన్న వేలాది మంది భక్తులు.



**వేపాడ,మే,28(ఆంధ్రపత్రిక):** మండలంలోని బానాది గ్రామంలో శ్రీపరిదేశమ్మ వారి పండగ మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు.గ్రామంలోని చప్ప,చలుమూరి, గుమ్మడి వారి కుటుంబాల సారథ్యంలో జరిపిన ఈ పండగను పురస్కరించుకుని మధ్యాహ్నం 12గంటల నుంచి ఏర్పాటు చేసిన అన్నసమారాధనలో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి అన్నప్రసాదాలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహిళా కోలాటం,డీజే వాయిద్యాలు వెంటరాగా కర్రి వారి కుటుంబాలకు చెందిన అమ్మవారి గుడి వరకూ ఘటాలతో అమ్మవారు పూనిన ఇద్దరు మహిళా భక్తులు వెంటరాగా భారీ ఊరేగింపుతో తరలి వెళ్ళారు.

ఈ పండగ మహోత్సవంలో ఆయా కుటుంబాలకు చెందిన పెద్దలు,యువకులు మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే అమ్మవారికి పసుపు, కుంకుమలు మొక్కుబడులు చెల్లించుకున్నారు.



## శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహొత్సవంలో కేకే రాజు

**విశాఖపట్నం, మే 28 (ఆంధ్రపత్రిక):**విశాఖ ఉత్తర నియోజకవర్గం 26వ వార్డు రామకృష్ణ నగర్‌లో ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహొత్సవ వేడుకలలో, ఉత్తర నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు పాల్గొని దర్శించుకున్నారు. ఈనెల 27 నుండి 29 వరకు జరుగుచున్న కళ్యాణ ఉత్సవంలో భాగంగా కెకె రాజు మంగళవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బొడ్డేటి కిరణ్ కుమార్, కాళ్ల సూర్యప్రకాష్ సరగడం నర్సింగ్, గంద్రెడ్డి రవి, పాండవ ఈశ్వరరావు, అమ్మాజీ, భోగవల్లి గోవింద్, సమ్మెట్ల వెంకటేష్, రాము ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డా: తెన్నేటి సుబ్బారావుకు దక్కిన అరుదైన గౌరవం



**కొత్తవలస.మే 28 (ఆంధ్రపత్రిక):**175మంది కవుల సమక్షంలో అలంకరించిన స్వర్ణకంకణం ఏలూరులో జరిగిన అంతర్జాతీయ శతాధిక కవుల సమ్మేళనం, రాష్ట్రంలోని ఏలూరు పట్టణంలో అంతర్జాతీయ సాహిత్య సంస్థ ఆద్వర్యంలో ఆదివారం 175మంది కవులతో నిర్వహించిన అంతర్జాతీయ శతాధిక పద్య కవుల సమ్మేళనంలో ఆలాపించిన పద్యాలకు మంత్రముగ్ధులై డా:తెన్నేటి సుబ్బారావు స్వర్ణ కంకణాన్ని అలంకరించారు. అలాగే శాలువా కప్పి పూల మాలలు వేసి ప్రశంసా పత్రాన్ని, జ్ఞాపికను, సీస పద్య వైభవం గ్రంథాన్ని కూడా ఆయనకు బహూకరించారు. అంతర్జాతీయ సాహిత్య సంస్థ ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ ఛైర్మన్ కత్తిమండ ప్రతాప్, సమన్వయ కర్త రమావతి, ఏలూరుకు చెందిన శ్రీహరికోటి దంపతులు, పార్ధ సారధి తదితరులు పాల్గొన్నారు. కాగా డాక్టర్ వృత్తిలో ఉండి తెలుగు సాహిత్యం పట్లఅంకితభావం అలవర్చు కున్న సుబ్బారావు కు ప్రతిభకు పట్టాభిషేకం లభించడం పట్ల కొత్తవలస కు చెందిన పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

- నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గౌరు వెంకట్ రెడ్డి



**నందికొట్కూర్,మే 28 (ఆంధ్రపత్రిక):**పేదల పాలిట పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేద్దామని నందికొట్కూర్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గౌరవ వెంకట్ రెడ్డి కోరారు, పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ 101వ జయంతిసందర్భంగా నందమూరి తారక రామారావు, ఈ కార్యక్రమంలో చిత్రపటానికి పూలమాలవేసి గౌరువెంకట్ రెడ్డి,టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయ సూర్య,ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 4న వెలువడే ఎన్నికల ఫలితాల్లో తెలు గుదేశం పార్టీ ఘనవిజయం సాధిస్తుందని, దిమానువ్యక్తం చేశారు, గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందిందని అన్నారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, పట్టణ మండల నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు,

## నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు



**కలిదిండి,మే 28(ఆంధ్రపత్రిక):**ఏలూరు జిల్లా కలిదిండిలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి (నాని) ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాని మాట్లాడుతూ సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు అన్న మీ మాటలే మాకు శిరోధార్యం మీ స్ఫూర్తితో ముందుకు సాగుతూ మీ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో పునరు అంకితం అవుతామని, తెలియజేస్తూ ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు. ఎన్టీఆర్ తెలుగువారికి ఆరాధ్య దైవం ఆయన కారణజన్ముడు మన తెలుగు జాతికి గర్వించదగ్గ వ్యక్తి ప్రజల వద్దకు పాలన, మహిళలకు రిజర్వేషన్లు బీసీలకు గుండెల్లో ఉన్న మహొన్నతమైన వ్యక్తి ఎన్టీఆర్ అని, రెండు రూపాయలకే కిలో బియ్యం ఇచ్చిన ఘనత ఆయనది అని కొనియాడారు. అనంతరం స్వీట్లుపంచారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి( నాని) మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కురెళ్ళ ఏడుకొండలు, పంచాయతీ మూడో వార్డ్ నెంబర్ మరియురైతు విభాగ ఉపాధ్యక్షులు సానబోయిన విష్ణుమూర్తి, కోలా శ్రీకాంత్, దాసరి శ్రీనివాస్, వేములవాడ రామకృష్ణ, లేళ్ల సుబ్బారావు, ఇదా దుర్గారావు, వల్లే ఆశీర్వాదం, సిరివెళ్ల ఆంజనేయస్వామి, దేశి నాగబాబు, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీశ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో జస్టిస్ సందీప్ మెహతా దంపతులు



**విశాఖపట్నం, మే 28 (ఆంధ్రపత్రిక):**సుప్రీం కోర్ట్ న్యాయమూర్తి సందీప్ మెహతా దంపతులు శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ శ్రీనివాస్ మూర్తి ఆలయ ప్రధానార్చకులు శ్రీనివాసాచార్యులు వేద పండితులు నాదస్వర వేదమంత్రాలతో స్వాగతం పలికి ముందుగా జస్టిస్ సందీప్ మెహతా దంపతులచే కప్పస్తంభము ఆలింగనము చేయించి తదుపరి నాదస్వర వేద మంత్రాలతో బేడా ప్రదక్షిణ కావించి స్వామి వారి అంతరాలయ దర్శనం తద నంతరం అమ్మవారి దగ్గర పూజలు చేయి ంచారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు స్వామివారి విశిష్టతను తెలియజేశారు.వేద పండితులచే వేద ఆశీర్వచనం అనంతరం స్వామిశేష వస్త్రంతో సత్కరించిన ఈవో శ్రీనివాసమూర్తి స్వామివారి పటము ప్రసాదాలను అందజేశారు.

## యెర్నేని సీతాదేవి మరణం చాలా బాధాకరం



**కలిదిండి మే 28( ఆంధ్రపత్రిక):**ఈరోజు కలిదిండి మండలం కొండూరు స్వగ్రామంలో కైకలూరు నియోజకవర్గ అసెంబ్లీ ఎన్డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్ గారు, శ్రీమతి యెర్నేని సీతాదేవి గారి భౌతిక కాయానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మంచికి మారుపేరు, సహనశీలి, మానవత్వం, పెద్దరికం మూర్తిభవించిన మహొన్నత వ్యక్తిగా చిరునవ్వుల పలకరింపులతో అందరి హృదయాల్లో సుస్థిర స్థానం పొందిన శ్రీమతి యెర్నేని సీతాదేవి మాజీ మంత్రివర్యులు మరణం చాలా బాధాకరమని వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని కోరుకుంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# చిరస్మరణీయుడు ఎన్టీఆర్

**కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్**
**జగ్గంపేటలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు**



**జగ్గంపేట (గోకవరం), మే 28 (ఆంధ్రపత్రిక):**జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 101 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి, అంజలి ఘటించి, కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్టీఆర్ చిరస్మరణీయుడని నవీన్ అన్నారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం మాట్లాడుతూ, ఆంధ్రుల ఆరాధ్య దైవం ఎన్టీఆర్ జయంతి పండుగ ప్రతి సంవత్సరం మహానాడు వేదికగా నిర్వహించు కుంటామని ఈసంవత్సరం ఎన్నికల కారణంగా మహానాడు నిర్వహించలేక పోవడం జరిగిందని, కానీ పార్టీ కార్యాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నామని పేదవాడికి సంక్షేమంటే ఏంటో తెలియజేసిన నాయకుడు ఎన్టీఆర్ అని వారన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కిర్లంపూడి ఎంపీపీ ,జడ్పిటిసి తోట రవి, తోట గాంధీ, కుంచె రాజా, కొత్త కొండబాబు, జీను మణి బాబు, అడబాల వెంకటేశ్వరరావు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రికార్డ్ స్థాయిలో శ్రీ స్వామి హుండీ ఆదాయం

**28 రోజులకు గాను రూ.2 కోట్ల,60 లక్షల 71వేలు**



**విశాఖపట్నం, మే 28 (ఆంధ్రపత్రిక):** విశాఖపట్నంలో వేంచేసి ఉన్న శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి హుండీ ఆదాయం రికార్డు స్థాయిలో సమకూరిందని, ఆలయ ఈవో శ్రీనివాసమూర్తి తెలిపారు. ఈనెల 10వ తేదీన చందనోత్సవ కార్యక్రమము జరిగిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ ఏడాది అధిక సంఖ్యలో భక్తులు శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శనం చేసుకున్నారు. భక్తులు హుండీల ద్వారా సమర్పించిన ముడుపులు మొక్కుబడులు 28 రోజులకు గాను రూబీ 2,60,71, 617 సమకూరుందని తెలిపారు. ఈ మొత్తంలో విదేశీ డాలర్లు లభ్యమైనట్లుగా ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎస్ శ్రీనివాసు మూర్తి తెలియజేశారు. ఇంకను పలు హుండీలలో భక్తులు చెల్లించుకున్న ముడుపులు మొక్కుబడులు లెక్కింపువలసి ఉన్నదని తెలియజేశారు.

## మాజీ ఎమ్మెల్యే అనిశెట్టి మృతికి టీడీపీ నేత జిలానీ సంతాపం

**కాకినాడ, మే 28 (ఆంధ్రపత్రిక):**సంపర మాజీ నియోజకవర్గానికి రెండుసార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన మాజీ ఎమ్మెల్యే అనిశెట్టి బుల్లబ్బాయి రెడ్డి మృతికి టీడీపీ నేత, ఉర్దూ అకాడమీ రాష్ట్ర మాజీ డైరెక్టర్ ఎండి జహీరుద్దీన్ జిలానీ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిలానీ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయన ఎమ్మెల్యే కాకముందు ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ చైర్మన్గా వ్యవహరించారని ఆ సమయంలో సిటీ, ప్రైవేట్ బస్సుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో సమస్యలను పరిష్కరించారన్నారు. ఏ సమస్య వచ్చినా పార్టీలతో సంబంధం లేకుండా దాన్ని పరిష్కరించడంలో అనిశెట్టి చాలా చక్కగా వ్యవహరించేవారని జిలానీ చెప్పారు. అనిశెట్టి మృతికి చాలా తీవ్ర సంతాపం వ్యక్తం చేసినట్లు జిలానీ చెప్పారు.

## ఎన్టీఆర్ ఆశయాలను అందరూ ముందుకు తీసుకెళ్లాలి





**కలిదిండి,మే 28 (ఆంధ్రపత్రిక):**ఎన్టీఆర్ ఆశయాలను అందరూ ముందుకు తీసుకెళ్లాలని టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 101 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి 50 మంది వృద్ధ మహిళలకు వితంతువులకు చీరలు పంపిణీ చేశారు తదానంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ కూడు గూడు గుడ్డ నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలలలో అధికారంలోకి తీసుకొచ్చి సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్ళు అనే స్ఫూర్తితో రాజకీయాలలో పెను మార్పులు తీసుకొచ్చిన ఘనత ఎన్టీ రామారావు దని పటేల్ పట్వారి వ్యవస్థ కరణం మనుసుబుల వ్యవస్థలను తొలగించి తెలుగువారికి ఆరాదుడయ్యాడని కొనియాడారు రాష్ట్ర రాజకీయాలతో పాటు కేంద్ర రాజకీయాలను సైతం చక్రం తిప్పిన ఘనత ఎన్టీఆర్ దని అన్నారు కేంద్ర ప్రభుత్వం నందమూరి తారక రామారావు కి భారతరత్న ఇచ్చి గౌరవించాలని కోరారు ఈ కార్యక్రమంలో డిసి వైస్ చైర్మన్ నాగిడి వీరబ్రహ్మం పంచాయతీ ఉప సర్పంచ్ కోక సుజాత, తిరుమణి పాండురంగారావు, కోపనాతి వెంకటేశ్వరరావు, తిరుమణి గోపాలకృష్ణ, నల్లమోతు వెంకటేశ్వరరావు, తిరుమల శెట్టి వెంకటేశ్వరరావు, దున్న సత్యనారాయణ, రాజనాల పరుశురామయ్య, కోపనాతి విష్ణు, తిరుమల శెట్టి ఈశ్వర పరశురాముడు, తిరుమణి చిన్ని కృష్ణ, తిరుమణి నాగరాజు, బొడ్డు వెంకటేశ్వరరావు( బుజ్జి) కోపనాతి శంకర్రావు, తదితరులు పాల్గొన్నారు.

# మురారిలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి

**రక్తదాన శిబిరం ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



**జగ్గంపేట (గోకవరం), మే 28 (ఆంధ్రపత్రిక):**గండేపల్లి మండలం మురారి గ్రామంలో గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి టిడిపి అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు. మురారి గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్ పర్యవేక్షణలో పలువురు రక్తదానం చేశారు. ఈసందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు ప్రపంచవ్యాప్తంగా నిర్వహించుకుంటున్నామని ఈరోజు ఒక ప్రత్యేకత సంతరించుకుందని ప్రజాస్వామ్యం మసకబారిన ఈ టైంలో రేపు రాబోయే జూలై 4వ తేదీ నందమూరి తారక రామారావు ఆశీస్సులతో తెలుగుదేశం పార్టీ విజయకేతనం ఎగరవేసి ప్రజాస్వామ్యాన్ని రక్షించి సుపరిపాలన అందిస్తామని అన్న నందమూరి తారకరామారావు ఆశయాలను నెరవేరుస్తామని నెహ్రూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలోగద్దె అబ్బన్న, ఉండవల్లి బుల్లయ్య, పరిమి బాబు, కుంచే రాజా, కందుల చిట్టిబాబు, కోర్పు సాయి తేజ, క్లస్టర్ ఇంచార్జ్ బొల్లం రెడ్డి రామకృష్ణ, మురారి గ్రామ సర్పంచ్ కుక్కల ఆనందరావు, ఉప్పలపాడు సర్పంచ్ అడబాల ఆంజనేయులు, గండేపల్లి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కూనవరంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**కూనవరం,మే 28 (ఆంధ్రపత్రిక):**అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గంకూనవరం మండలంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 101వ జయంతి సందర్భంగా కూనవరం మండల పార్టీ ఆధ్వర్యంలో పార్టీ ఆఫీసు నందు ఘనంగా ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా కేకు కట్ చేసి స్వీట్లు పంచిపెట్టి ఎన్టీఆర్ ఫోటోకి పూలమాలలు వేసి ఘనంగా చేసుకోవటం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎడవల్లి కన్యకా పరమేశ్వరి మండల పార్టీ అధ్యక్షులు బరపాటి ప్రకాష్ రావు అరకు పార్లమెంటు అధికార ప్రతినిధి ఎడవల్లి భాస్కర రావు ఎక్స్ ఎంపీపీ ప్రధాన పోడియం అప్పారావు హెచ్ రాము సర్పంచి కికరముత్తయ్య సర్వేశ్వరరావు చదలవాడశివ బండారు శివయ్య ఎడ్ల రాంబాబుఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌తోనే దశదిశలా తెలుగువారి ఖ్యాతి



**కోరుకొండ, మే 28 (ఆంధ్రపత్రిక):**తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు వల్లనే తెలుగు వారి ఖ్యాతి దశ దిశలా వ్యాపించిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, బూరుగుపూడి మాజీ సొసైటీ అధ్యక్షులు కంటే కేశవరావు అన్నారు. బూరుగుపూడి గేటు సమీపంలో ఉన్న రాజానగరం నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఎన్టీఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, ఆయన సేవలు గుర్తు చేసుకున్నారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కంటే కేశవరావు మాట్లాడుతూ, తెలుగు చలనచిత్ర రంగంలో విశ్వవిఖ్యాత నటసార్వభౌముడిగా, రాజకీయాల్లో బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవంగా ఎన్టీ రామారావు ప్రజల గుండెల్లో నిలిచిపోయారని తెలియజేశారు. ఆయన భౌతికంగా లేకపోయినప్పటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్పొరేషన్ మాజీ రాష్ట్ర డైరెక్టర్, సీనియర్ టిడిపి నాయకులు మాధబోయిన అప్పారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కంటే గణపతి, బూరుగుపూడి మాజీ సర్పంచ్ బుద్దిగ వీర వెంకట సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గండి విజయ్ కుమార్ పలువురు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రమైన కోరుకొండ కాపవరం సెంటర్ నందు ఎన్టీఆర్ విగ్రహం వద్ద మంగళవారం ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలో వివిధ గ్రామాల్లో ఎన్టీఆర్ జయంతి వేడుకలు నిర్వహించగా, కాపవరం సెంటర్లో సీనియర్ తెలుగుదేశం నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంచారు. ఈసందర్భంగా రాష్ట్రంలో ఎన్టీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి సంక్షేమం బలహీన వర్గాల గుర్తింపుపై చర్చించుకున్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తెలగంశెట్టి శ్రీను, కట్టా సత్తిబాబు, మారిశెట్టి రాంబాబు, మల్లేపల్లి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా హరే రామ్ నగర్ లో ఎన్టీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, కేక్ కట్ చేసి నిర్వహించిన ఎన్టీఆర్ జయంతి కార్యక్రమంలో కోరుకొండ టిడిపి నాయకులు దాశెట్టి శ్రీనివాస్, కర్రి పెంటాజీ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కోరుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాత సీతారాముడు, మాతా ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు




**రౌతులపూడి,మే 28 (ఆంధ్రపత్రిక):** రౌతులపూడి మండలం రాజవరం గ్రామంలో టీడీపీ వ్యవస్థాపకుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.రాజవరం గ్రామంలో ఎన్డీఏ కూటమి సభ్యులు అందరూ కలిసి ఆ మహనీయుడి ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన మీద ఉన్న అభిమానాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చింతకాయల రాజు మాట్లాడుతూ ఆయన చేసిన అనేక కార్యక్రమాల గురించి ఎంతో వివరంగా ప్రజలకు మరియు కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో చింతకాయల రాజు, ఈగల ఉపేంద్ర, బక్క లోవబాబు, రుత్తల చిట్టిబ్బాయి, ఏడిద రాంబాబు, ఏడిద పాపియ్య,మన్నె గంగరాజు, ఈగల లోవరాజు, షేక్ వెంకటేష్, బక్క రమణ, అడిగర్ల దేవుడు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో

# తగు జాగ్రత్తలు పాటించండి

**ఎం.ఎల్.సి.పి. నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయండి**

**కమిషనర్ అదితి సింగ్**





**తిరుపతి, ఆంధ్రపత్రిక :** మల్టీ లెవల్ కార్ పార్కింగ్ పనులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ ఆదేశించారు. మంగళవారం ఉదయం నగరంలోని అన్నారావు కూడలి, యశోధనగర్, భవాని నగర్, తిలక్ రోడ్డు, ఆర్టీసీ బస్టాండు, సుబ్బలక్ష్మి కూడలి, డి.ఆర్. మహల్, ఎయిర్ బైపాస్ రోడ్డు, రైతు బజార్, ఆర్.సి.రోడ్డు తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. అక్కడక్కడ రోడ్లపైన, దుకాణాల వద్ద చెత్త ఉండడంతో అపరాధ రుసుము వసూలు చేయాలని హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్ ను ఆదేశించారు. మురుగు కాలువల్లో చెత్త తొలగించే వారు బూట్లు, చేతులకు గ్లౌజ్ లు వేసుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. రోడ్లపైనే, కాలువల్లో చెత్త వేయకుండా చూడాలన్నారు. ప్రజల్లో కూడా అవగాహన పెంచాలని అన్నారు. తమ ఇండ్ల వద్దకు వస్తున్న వాహనాల వారికి తడి, పొడి చెత్త వేర్వేరుగా అందించి నగర శుభ్రతకు సహకరించాలని కమిషనర్ అదితి సింగ్ ప్రజలను కోరారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు ఉన్నారు. అనంతరం రైల్వే స్టేషన్ సమీపంలో నిర్మాణంలో ఉన్న మల్టీ లెవల్ కార్ పార్కింగ్ భవన నిర్మాణ పనులను కమిషనర్ అదితి సింగ్ పరిశీలించారు. ఏడు అంతస్తుల్లో నిర్మిస్తున్న ఈ భవనంలో రెండు సినిమా హల్లు, రెండు షాపింగ్ కాంప్లెక్స్ లు, ఫుడ్ కోర్టు తో పాటు 296 కార్లు పార్కింగ్ చేసేలా ఈ భవనం నిర్మిస్తున్నామని అధికారులు వివరించారు. పనులు ఆలస్యంగా జరుగుతోందని, ఇచ్చిన గడువు లోపు నిర్మాణపనులు పూర్తి చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, డి. ఈ. రాజు, ఏఈకాం ప్రతినిధి బాలాజీ, తదితరులు ఉన్నారు.

### ఊరువాడా ఘనంగా

## ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు



**బంగారుపాళ్యం-మే 28(ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు పేద బడుగు వర్గాల ఆరాధ దైవం నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలను మండలంలోని వాడవాడల్లో ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండల పార్టీ కార్యాలయంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జయ ప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ధరణి నాయుడు,కోకా ప్రకాష్ నాయుడు, జనార్దన్ గౌడ్, మహేంద్రగౌడ్, నాగరాజ గౌడ్,హేమచంద్ర నాయుడు, లోకనాథనాయుడు,కమల్ నాథ్ రెడ్డి, తుంబకుప్పం రమేష్, కొండేటి శివ, చిన్నయ్య, సురేంద్ర నాయుడు, రవి, రాజేంద్ర నాయుడు, మాధవ నాయుడు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## ఏరియా హాస్పిటల్ క్యాంటీన్లో అధిక ధరలు

**ఇబ్బందులు పడుతున్న నిరుపేద రోగులు**




**శ్రీకాళహస్తి, మే28 (ఆంధ్రపత్రిక):** శ్రీకాళహస్తి పట్టణంలోని ఏరియా ప్రభుత్వ వైద్యశాల సమస్యలకు నిలయంగా మారింది.ఓవైపు రాత్రిపూట కరెంటు లేక రోగులు ఇబ్బంది పడుతుంటే, మరోవైపు నాసిరక భోజనం క్యాంటీన్ అందిస్తున్నారు. ఏరియా హాస్పిటల్లో పలుకుబడి ఉపయోగించుకొని క్యాంటీన్ పెట్టుకొని అందులో టీ, కాఫీ, టిఫిన్, స్టేషనరీ మొదలైనవి అధిక ధరల విక్రయిస్తూ నిరుపేద రోగులను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు.క్యాంటీన్ యజమాని రోగులు ఇంత ధరలు ఎందుకు వెచ్చిస్తున్నారు అని ప్రశ్నించగా నేను ఇచ్చేది ఇంతే మీకు దిక్కు ఉన్న చోట చెప్పుకోండి అని రోగులపై విరుచుకుపడుతున్నట్లు సమాచారం. ఇలా హాస్పిటల్లో చాలా రకాల సమస్యలు ఎదురవు తున్నాయి ఇక్కడ స్థానికంగా ఉన్న అధికారులు ఎవరూ కూడా ఇక్కడ జరిగే అన్యాయాలపై ప్రశ్నించడం లేదు జిల్లా స్థాయి అధికారులు ఈ సమస్యలను పరిష్కరించాలని ఏరియా హాస్పిటల్ కి వచ్చిన పేషెంట్లు కోరుతున్నారు.

### నడివీధి గంగమ్మకు సారె సమర్పించిన

## జమీందారి వంశస్థులు



**బంగారుపాళ్యం-మే 28(ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం తుంబకుప్పం గ్రామంలో నడివీధి గంగమ్మ పండుగ సందర్భంగా తుంబ ఎస్టేట్ మాజీ జమిం దార్ బి.కె .నరసింహు లు నాయనివారి కుటుంబసభ్యులు సాంప్రదాయంగా మొదటి పూజగ గంగమ్మకి చీర సారా సమర్పించి అన్నదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మనవడు బంగారుపాళ్యం మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు బికె గిరిబాబు, బి.కే. త్రివేణి,ముని మనవడు బి.కే.ప్రశాంత్, ముని మనవరాలుబి.కే .జ్ఞానసుప్రియ,మనవడు బి.కె. రాజకుమార్, బి.కే పరమేశ్వరి,ముని మనవడు బి .కే. అజయ్ కుమార్,గ్రామస్తులు పాల్గొన్నారు.

### స్వర్ణరథంపై కాంతులీనిన

## శ్రీ కల్యాణ వేంకటేశ్వరుడు



**తిరుమల, మే28 (ఆంధ్రపత్రిక):** శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి వార్షిక వసంతోత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం స్వామివారి స్వర్ణరథోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రథాన్ని లాగారు. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం శ్రీవారి ఉత్సవర్లను వసంత మండపానికి వేంచేపు చేసి ఆస్థానం చేపట్టారు. మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. అనంతరం సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారు స్వర్ణరథంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఇఓ వరలక్ష్మి, ఎఈఓ గోపినాథ్, సూపరింటెండెంట్ చంగల్ రాయలు, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డ, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, అర్చకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### విద్యార్థులు ప్రతిభను కనపరచడానికి

## వేదికగా గ్రంథాలయలు

**- వై శివరామ ప్రసాద్**



**నందవరం, మే 28 (ఆంధ్రపత్రిక):** నందవరం గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులను నిర్వహిం చి నట్లు గ్రంథాలయం అధికారి వై శివరామ ప్రసాద్ విలేకరుల సమావేశంలో తెలిపారు. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంచేందుకు,పిల్లలు వేసవి సెలవులు సద్విని యోగం చేసుకునేందుకు జిల్లా వ్యాప్తంగా గ్రంథాలయాల్లో జూన్ 6 వరకు వేసవి తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు తమ ప్రతిభను కనపర్చడానికి గ్రంథాలయాలు వేదికగా ఉపయోగపడ తాయన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు వైజ్ఞానిక, సాంస్కృతిక, సృజనాత్మక కళా రంగాలపై ఇక్కడ ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్టు ఆయన తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆంగ్ల భాషలో సంభాషణ, చిత్రలేఖనం రంగులు వేయడం, కాగితంతో కళారూపాలను విద్యార్థులు తయారు చేయడం, సంగీతం, నృత్యం, బొమ్మల తయారీ, నటనలో శిక్షణ,క్యారమ్స్, చెస్ ఆటలు అది తన శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. వేసవిలో సమయాన్ని వృథా చేసుకోకుండా శిక్షణ తరగతులు తమ పిల్లలకు ఉపయోగపడుతున్నాయని తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, పంపన్న గౌడ్, గ్రంథాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల ఆరాధ్య దైవం ఎన్టీఆర్

**-ఎన్టీఆర్ 101వ జయంతి**



**ఎమ్మిగనూరు, మే 28 (ఆంధ్రపత్రిక):** తెలుగు సినీ పరిశ్రమకు రాజకీయంగా వెన్న తీసుకొచ్చి తెలుగు ప్రజల ఆరాధ్య దైవంఎన్టీఆర్ అని మాజీ ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి కొనియాడారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే బివి. జయ నాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు 101 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెండ్లు. పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించిన 9 నెలలోనే అధికారం చేపట్టిన నందమూరి తారక రామారావు అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలతో చంద్రబాబు నాయుడు పార్టీని భుజ స్కందాలపై మోసుకొని నేటికీ ప్రజల్లో చిరస్థాయిగా నిలిచే విధంగా కృషి చేసిన నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తేలా ఎత్తులపై ఎత్తు వేసి పార్టీని అధికారంలోకి తీసుకు రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ. మండల టిడిపి నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు

## సినీ,రాజకీయ రంగాలకు ఎన్టీఆర్ ఆదర్శం



**నందవరం, మే28(ఆంధ్రపత్రిక):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావ్ 101వ జయంతి వేడుకలను నందవరం మండల టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు.నందవరం మండలం టిడిపి నాయకులు పార్టీ కార్యాలయము నందు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఎన్టీఆర్ జయంతి వేడుకలను పార్టీ నాయకులు,కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు మాట్లాడుతు నందమూరి తారక రామారావు తెలుగు జాతి గర్వించదగ్గ నాయకుడని సినిమ రంగానికి,రాజకీయ రంగానికి ఆయన ఆదర్శ నాయకుడన్నారు.సినిమా రంగంలో అనేక పాత్రలతో దేశప్రజలను ఆయన నటనతో మెప్పించి తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్పనటుడు ఎన్టీఆర్ అని కొనియాడారు.రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి పేద ప్రజల ఆకలిని తీర్చి రాష్ట్ర పేద ప్రజల మనసులో నిలిచిన నాయకుడు తారక రామారావు అన్నారు. ఇప్పటికి రేషన్ బియ్యాన్ని కొంతమంది పెద్దలు రామారావు బియ్యం అనడం ఆయన గొప్పతనానికి నిదర్శనం అన్నారు.ఆయన స్థాపించిన తెలుగుదేశం పార్టీని ఆయన ఆదర్శాలతో నడిపిస్తు పార్టీ బలోపేతానికి మనమందరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

### రైతులకు విత్తనాలు,ఎరువులను

## 90% సబ్సిడీకి ప్రభుత్వం అందించాలి

**- రైతు సంఘం నాయకులు**



**నందవరం, మే 28 (ఆంధ్రపత్రిక):** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 90% సబ్సిడీకే విత్తనాలు,ఎరువులను ఇవ్వాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు నందవరం తాసిల్దార్ కార్యాలయమందు అధికారులకు వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన గౌడ్ మాట్లాడుతూ 2024 సంవత్సరం ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది కావున రైతులకు అవసరమైన ఎరువులు,విత్తనాలను ప్రభుత్వం 90% సబ్సిడీకే ఇవ్వాలని కోరారు.2023 కరువు సహాయం ఇన్ ఫుట్ సబ్సిడీని రైతులకు పూర్తిస్థాయిలో రైతుల ఖాతాల్లో జమ చేయాలని తెలియజేశారు. అదేవిధంగా గత సంవత్సరం రైతులు తీసుకున్న రుణాలు పూర్తిగా మాఫీ చేసి కొత్త రుణాలను ఇచ్చి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలనన్నారు.మరియు జింక్, సల్ఫేట్ ఎరువులు,మినుము,పెసర..విత్తనాలను రైతులకు ఉచితంగా ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గిడ్డయ్య, రైతు సంఘం కార్యదర్శి శాంతప్ప, ముని, మల్లేష్, తిమ్మయ్య, నరసయ్య, ఆంజనేయులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

### నాటి ఎన్టీఆర్‌తో

## అనుబంధాలను గుర్తుచేసుకున్న చేవూరు



**గూడూరు, ఆంధ్రపత్రిక:** గూడూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో 1987 సంవత్సరంలో మాజీ సీఎం నందమూరి తారకరామారావు విచ్చేశారు. గూడూరు మండల అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో భాగం గా చేవూరు విజయ మోహన్ రెడ్డినీ గెలిపించండి అని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఆ ఎన్నికల్లో చేవూరు ఘన విజయం సాధించారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ తో నాటి జ్ఞాపకాలను చేవూరు విజయ మోహన్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా చేవూరు మాట్లాడుతూ మరపురాని మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎంతో మందికి రాజకీయంగా చేయూతను అందించారు అన్నారు. ఈనాడు ఆయన దయవల్ల ఎంతో మంది నాయకు లుగా ఎదిగారన్నారు. ఆయనతో అనుబంధం మరపురానిదని పేర్కొన్నారు.

### ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి మంత్రి పదవి రావాలని

## మొక్కులు తీర్చుకున్న వైసీపీ నాయకులు



**మంత్రాలయం, మే 28 (ఆంధ్రపత్రిక):** మంత్రాల యం మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు డీలర్ నాగేష్, జట్టి పద్మనాభం, నర్సిరెడ్డి బద్రీనాథ్ .కేదార్నాథ్. గంగోత్రి యము నోత్రికు వెళ్లి మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి నాలుగవసారి ఎమ్మెల్యేగా గెలుపొంది, వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలోకి రావాలని మంత్రి పదవి ఎమ్మెల్యేకు వరించాలని వైసిపి నాయకులు వైసిపి నాయకులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు



**నందవరం, మే 28(ఆంధ్రపత్రిక):** నందవరం మండలం నాగలదెన్నే గ్రామంలో టిడిపి నాయకులు నందమూరి తారక రామారావ్ 101వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.టీడీపీ నాయకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈరన్న, తిమప్ప, మల్లేష్, యూవనాయకుడు మునాఫ్, సలీం, గురుజాల శివారెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుకు గురై వ్యక్తి మృతి

**బంగారుపాళ్యం-మే28(ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం కె.జి.సత్రం గ్రామానికి చెందిన ఎస్ మునిక్రిష్ణ(56సం)అనే వ్యక్తి సోమవారం రాత్రి ఇంటి అరుగు పై నిద్రిస్తుండగా కట్ల పాము చెవిపై కాటేయడంతో అతను లేచి పామును చంపి పక్క ఇంటివారిని నిద్ర లేపి పాము కాటేసిన విషయం తెలుపగా వారు వెంటనే చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం సుమారు 9.30గంటలకు మరణించినట్లు డాక్టర్లు తెలిపారు.ఇతనికి పెళ్లికాలేదు మటన్ కొట్టు పెట్టుకొని జీవనం సాగిస్తుండేవాడు.

## యుగ పురుషుడు ఎన్టీఆర్

**- గూడూరు టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి పాశిం సునీల్ కుమార్**



**గూడూరు ఆంధ్రపత్రిక:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు జయంతి వేడుకలు గూడూరు పట్టణంలో ఘనంగా జరిగాయి. స్థానిక గమళ్ళపాళెంలో ఏర్పాటై ఉన్న టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ ను కట్ చేసి నాయకులు కార్యకర్తలకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ యావత్ తెలుగు జాతి గర్వపడే నాయకుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. ఆయన స్థాపించిన రాజకీయ పార్టీ తెలుగుదేశం ద్వారా అనేకమంది రాజకీయ అవకాశాలు పొంది ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగిందన్నారు. టిడిపి ఒక క్రమశిక్షణ కలిగిన పార్టీగా ఎన్టీఆర్ రూపొందించారని తెలిపారు.బడుగు బలహీన వర్గాల ప్రజలకు పార్టీ అండగా నిలిచి ఉందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



ఒంగోలులోని రిమ్స్ గవర్నమెంట్ హాస్పిటల్‌లో జనసేన నాయకులు, కళ్యాణ్ ముత్యాల, రావూరి బుజ్జి ఏర్పాటు చేసిన రక్త దాన కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయులు యువనాయకులు మాగుంట రాఘవ రెడ్డి ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు రక్తదానం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయినాబత్తిన ఘనశ్యామ్, తాతా ప్రసాద్, కోలా ప్రభాకర్, రాంబాబు పలువురు పాల్గొన్నారు.



ఒంగోలులోని గుంటూరు బైపాస్ రోడ్డులో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నందమూరి తారక రామారావు జయంతి వేడుకల్లో పాల్గొన్న ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయులు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మ్రాగుంట రాఘవ రెడ్డి, మాజీ మునిసిపల్ చైర్మన్ మంత్రి శ్రీను, అయినాబత్తిన ఘన శ్యామ్, తాతా ప్రసాద్, కోలా ప్రభాకర్, శ్రీరామ్ మూర్తి, ఆలూరి ప్రభాకర్, రామకృష్ణ పరమహంస, వై.వి.సుబ్బారావు, శాసనాల వీరబ్రహ్మం, డా.విమల్, శ్రీను, టౌన్ అధ్యక్షులు కొఠారి నాగేశ్వర్ రావు, ఆరిగ శంకర్, ఆర్య వైశ్య నాయకులు వెంకటేశ్వర్లు, పలువురు మహిళా నాయకురాళ్లు పలువురు పాల్గొన్నారు.



# సరైన నిర్వహణతో కౌంటింగ్

- ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు



**విజయవాడ, మే 28 (ఆంధ్రపత్రిక):** పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపులో జాగ్రత్తగా ఉండాలని.. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా సరైన నిర్వహణ నైపుణ్యాలతో కౌంటింగ్ ప్రక్రియ సాఫీగా జరిగేలా సన్నద్ధులు కావాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు సూచించారు. మంగళవారం నగరంలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో కలెక్టర్ ఢిల్లీరావు.. జాయింట్ కలెక్టర్, మైలవరం ఆర్వో పి.సంపత్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్, విజయవాడ సెంట్రల్ ఆర్వో స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తదితరులతో కలిసి పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్‌పై కౌంటింగ్ సూపర్‌వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ ఢిల్లీరావు... పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు సంబంధించి అనుసరించాల్సిన విధివిధానాలను వివరించారు. ప్రాక్టికల్‌గా ఓట్ల లెక్కింపులోని దశలను తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు సజావుగా సాగేందుకు నోవా, నిమ్రా కళాశాలల్లో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ (వీఎఫ్‌సీ), పోస్టల్ ఓటింగ్ సెంటర్ (పీవోసీ), హోం ఓటింగ్, ఎలక్ట్రానికల్లీ ట్రాన్స్‌మిటెడ్ పోస్టల్ బ్యాలెట్ సిస్టమ్ (ఈటీపీబీఎస్) ద్వారా వచ్చిన పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల లెక్కింపును ప్రొఫెషనల్‌గా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని.. సరైన నిర్వహణ నైపుణ్యాలతో ఈ బ్యాలెట్ల లెక్కింపును విజయవంతంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పూర్తిచేయొచ్చన్నారు. ఓట్ల లెక్కింపులో వేగంతో పాటు కచ్చితత్వం అత్యంత ప్రధానమన్నారు. ప్రతి టేబుల్‌కు కౌంటింగ్ సూపర్‌వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్ ఉంటారని.. ఈ అధికారుల బృందాలను కౌంటింగ్ టేబుళ్లకు అనుసంధానించేందుకు జూన్ 4న కౌంటింగ్ ప్రారంభానికి ముందు ర్యాండమైజేషన్ నిర్వహించనున్నట్లు వివరించారు. ఫారం-13సీ, ఫారం-13ఏ (డిక్లరేషన్), ఫారం-13బీ స్థాయుల్లో రిజెక్షన్ల నిబంధనలు, డిక్లరేషన్‌లో సీరియల్ నంబరు, ఓటరు సంతకం, అటెస్టర్ సంతకం తదితరాలతో పాటు బ్యాలెట్‌లో మార్కింగ్, ట్యాబ్యులేషన్ తదితరాలకు సంబంధించిన అంశాలను వివరించారు. కౌంటింగ్ అధికారులు, సిబ్బంది అడిగిన వివిధ సందేహాలను నివృత్తి చేశారు. శిక్షణ కార్యక్రమంలో డీఆర్వో వి.శ్రీనివాసరావు, విజయవాడ తూర్పు ఆర్వో బీహెచ్ భవానీ శంకర్, తిరువూరు ఆర్వో కె.మాధవి, జగ్గయ్యపేట ఆర్వో జి.వెంకటేశ్వర్లు, శిక్షణ కార్యక్రమాల నోడల్ అధికారి ఎన్‌వీ శివప్రసాద్ యాదవ్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి కె.శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో సీహెచ్ నాగలక్ష్మి, కౌంటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కల్కిపై చర్చ



ప్రభాస్, నాగ్ అశ్విన్ కాంబోలో రూపొందుతున్న కల్కి 2898 ఏడీ సినిమాపై అంచనాలు రోజు రోజుకు పెరుగుతూనే ఉన్నాయి. ఇటీవల బుజ్జిని పరిచయం చేయడం ద్వారా అంచనాలు మరింత గా పెంచారు. ఆకాశమే హద్దు అన్నట్లుగా పెరుగుతున్న అంచనా లకు ఏమాత్రం తగ్గకుండా ఈ సినిమా ఉంటుందని మేకర్స్ నమ్మ కంగా చెబుతున్నారు. కల్కిలో ప్రభాస్‌ను భైరవగా చూడబో తున్నాం. ఇక అమితాబచ్చన్‌ను అశ్వత్థామ పాత్రలో చూపించ బోతున్నట్లు చిత్ర యూనిట్ సభ్యులు ఇప్పటికే అధికారికంగా రివీల్ చేయడం జరిగింది. ఇతర పాత్రల పేర్లు ఏంటి, వారు ఎలా ఉండబోతున్నారు అనే విషయమై సస్పెన్స్ నెలకొంది. ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకునేను హీరోయిన్‌గా నటింపజేయడం జరిగింది. ఆమె కు సంబంధించిన లుక్‌ను ఇప్పటికే రివీల్ చేశారు. అయితే ఆమె పాత్ర పేరు విషయంలో మాత్రం సస్పెన్స్ కొనసాగుతోంది. ప్రస్తుతం కల్కిలో దీపిక పదుకు నే యొక్క పాత్ర మరియు ఆమె పేరుకు సంబంధించిన విషయా లపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఈ సినిమాలో దీపికా పదుకునేను పునర్జన్మ పొందిన లక్ష్మీదేవి పాత్రలో చూడబోతున్నామట. అంటే మోడ్రన్ లక్ష్మి దేవిని పద్మ అనే పేరుతో కల్కిలో దర్శకుడు చూపించబోతు న్నాడు. ప్రభాస్ మరియు దీపిక పదుకునేల మధ్య ఉండే సంబంధం, ఇద్దరి కాంబో సన్నివేశాలు ఎలా ఉంటాయి అనేది ప్రతి ఒక్కరికి ఆసక్తిని రేకెత్తిస్తోంది. భారీ అంచనాల నడుమ రూపొం దుతున్న ఈ సినిమాను జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయబోతున్నారు.

## గుణశేఖర్ కొత్త సినిమా
# యుఫోరియా!



గత సంవత్సరం 'శాకుంతలం' అనే ఒక పౌరాణిక సినిమా తీసిన గుణశేఖర్ ఆ తరువాత మళ్ళీ ఇప్పుడు ఇంకొక సినిమా అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమా పేరు 'యుఫోరియా' అని పెట్టారు, చిత్రీకరణ త్వరలోనే ప్రారంభం అవుతుంది అని కూడా ప్రకటించారు. అయితే ఈ సినిమా గురించిన ఇంకెటువంటి వివరాలు చెప్పలేదు. దర్శకుడు గుణశేఖర్ అంటే మామూలుగా వైవిధ్యమైన సినిమాలు తీస్తారు అని ప్రతీతి. 2015లో 'రుద్రమదేవి' అనే ఒక చారిత్రాత్మక సినిమా తీసిన గుణశేఖర్ చాలా కాలంపాటు ఎటువంటి సినిమాలు చెయ్యలేదు. సుమారు ఎనిమిదేళ్ల తరువాత 'శాకుంతలం' అనే ఒక పౌరాణిక సినిమాతో గత సంవత్సరం ప్రేక్షకుల ముందుకు వచ్చారు. సమంత ఇందులో ప్రధాన పాత్ర అయిన శకుంతలగా కనిపించగా, దేవ్ మోహన్ అనే మలయాళం నటుడు దుష్యంతుడుగా వేశారు. దిల్ రాజు ఈ సినిమాకి నిర్మాతగా వ్యవహరించారు, ఈ సినిమా ఫ్లాప్‌తో చాలా నష్టపోయారు అని కూడా అంటారు. ఈ సినిమా బాక్స్ ఆఫీస్ దగ్గర ఘోర పరాజయం పాలైంది. ఎంతటి పరాజయం అంటే, ఉదయం ఆట పడ్డాక, చాలా చోట్ల సాయంత్రానికి ఈ సినిమా చాలా సినిమా హాల్స్ లో తీసేసారు. అంతటి ఘోరంగా విఫలం అయింది ఈ సినిమా. ఇప్పుడు మళ్ళీ గుణశేఖర్ తన గుణ హ్యాండ్‌మేడ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై నీలిమ గుణ నిర్మాతగా ఈ 'యుఫోరియా' అనే సినిమా ప్రకటించారు. ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి అని ఆ ప్రకటనలో చెప్పారు. సినిమాలో నటించబోయే నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణులకు సంబంధించిన వివరాలను త్వరలోనే తెలియజేస్తామని మేకర్స్ ప్రకటించారు.

# బచ్చల మల్లిగా అల్లరి నరేశ్



'ఆ ఒక్కటీ అడక్కు' తర్వాత హీరో అల్లరి నరేష్ తన తదుపరి ప్రాజెక్ట్‌పై దృష్టి పెట్టారు. అల్లరి నరేష్ అప్ కమింగ్ మూవీ 'బచ్చల మల్లి'లో ఇంటెన్స్ రోల్‌లో కనిపించబోతున్నారు. 'సోలో బ్రతుకే సో బెటర్' ఫేమ్ సుబ్బు మంగదేవి దర్శకత్వంలో.. 'సామజవరగమన, ఊరు పేరు భైరవకోన' వంటి సక్సెస్‌ఫుల్ చిత్రాలను నిర్మించిన హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను తాజాగా మేకర్స్ విడుదల చేశారు. ల్లరి నరేష్ మునుపెన్నడూ చూడని మాస్ అవతార్‌లో మ్యాసీ హెయిర్, గడ్డంతో ఈ ఫస్ట్ లుక్‌లో కనిపిస్తున్నారు. నరేష్ ఇంటెన్స్ సీరియస్ లుక్‌లో రిక్షా మీద కూర్చుని సిగరెట్ తాగుతూ కనిపించారు. బ్యాక్‌గ్రౌండ్‌లో బాణసంచా కాల్చడం, ఫెరోషియస్ దేవుళ్ల గెటప్‌లతో కూడిన కార్నివాల్‌ను గమనించవచ్చు. హై-వోల్టేజ్ సీక్వెన్స్ అన్నట్లుగా ఉన్న ఈ ఫస్ట్‌లుక్ పోస్టర్ చూస్తుంటే.. 'బచ్చల మల్లి' సినిమా ఇంటెన్స్ యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ అనేది అర్థమవుతోంది. అల్లరి నరేష్ సరసన అమృత అయ్యర్ కథానాయికగా నటిస్తోన్న ఈ సినిమాలో రోహిణి, రావు రమేష్, అచ్యుత్ కుమార్, బలగం జయరామ్, హరి తేజ, ప్రవీణ్, వైవా హర్ష పాత్రలు పోషిస్తున్నారు.



# 'ఐజీకార్' తో ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీ ఎంవోయూ



**అమరావతి,మే 28 (ఆంధ్రపత్రిక):** ఇందిరాగాంధీ అణు పరిశోధనా కేంద్రం (ఐజీకార్, కల్పాకం)తో ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. బయోమెడికల్ రీసెర్చ్. విపత్తుల నిర్వహణ రంగాల్లోని విద్య, పరిశోధనా ప్రాజెక్టులు, ఇతరత్రా ప్రయోజనకర వర్క్ షాప్ల నిర్వహణ కోసం రెండు సంస్థల నడమ ఎంవోయూ జరిగింది. మంగళవారం ఉదయం కల్పాకం వెళ్లిన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా, వర్సిటీ రీసెర్చ్ డీన్ ఆచార్య రంజిత్ థాపాలు ఐజీకార్ డైరెక్టర్ డాక్టర్ బీ వెంకట్రామన్ ను కలిసి ఎంవోయూకు అవసరమైన నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం ఎంవోయూ పత్రాలపై డాక్టర్ బీ వెంకట్రామన్, ఆచార్య మనోజ్ కుమార్ లు సంతకాలు చేశారు. దీనివల్ల ఐజీకార్, ఎస్ఆర్ఎం వర్సిటీల మధ్య పరస్పర అవగాహనతో కూడిన పరిశోధనలు కొనసాగే అవకాశాలు మెరుగయ్యాయి. విద్యార్థులకు ఇంటర్న్ షిప్ అవకాశాలు, రీసెర్చ్ ప్రాజెక్టులపై టెక్నాలజీ వినిమయం, క్షేత్రస్థాయి సందర్శనలు ఉపకరిస్తాయని యూనివర్సిటీ పేర్కొంది. ఐజీకార్తో జరిగిన ఎంవోయూ వల్ల ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీ విద్యార్థుల సైంటిఫిక్ నాలెడ్జి పెరగడమే కాకుండా క్షేత్ర స్థాయి పరిశోధనలు మెరుగవుతాయని వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్కుమార్ ఆరోరా ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఎంవోయూ వల్ల యువ శాస్త్రవేత్తలు, రీసెర్చ్ స్కాలర్లలో శాస్త్రీయ పరిశోధనల పరంగా పురోగతి సాధ్యమవుతుందని ఐజీకార్ డైరెక్టర్ డాక్టర్ బీ వెంకట్రామన్ పేర్కొన్నారు. ఏపీ ఎస్ఆర్ఎం పొరుగున ఉన్న గ్రామాల్లో ప్రజలకు ఆరోగ్యపరమైన పరీక్షలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వర్సిటీ ప్రాజెక్టు హెడ్ డాక్టర్ కేపీ సునీత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐజీకార్ పీహెస్ఆర్ఎండీ హెడ్ డాక్టర్ విద్యా సుందర్రాజన్, ఆర్ఎంఎస్ హెడ్ ఎం. మేనక తదితరులు పాల్గొన్నారు.

## చిరంజీవికి అరబ్ ఎమిరేట్స్ గోల్డెన్ వీసా



దేశంలో రెండు అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్‌ను అందుకున్న మెగాస్టార్ చిరంజీవి ఇప్పుడు మరో అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) గోల్డెన్ వీసాను ఆయన అందుకున్నారు. వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వారికి యూఏఈ ప్రభుత్వం ఈ వీసాను అందిస్తుంది. తాజాగా దీన్ని అందుకున్న సినీ ప్రముఖుల లిస్ట్‌లో చిరు చేరారు. దీంతో ఆయనకు అభిమానులు శుభాకాంక్షలు చెబుతున్నారు. పెట్టుబడిదారులు, వ్యవస్థాప కులు, శాస్త్రవేత్తలు, నటులు, అసాధారణ ప్రతిభ కలిగిన గ్రాడ్యుయేట్లకు 10 ఏళ్ల కాలపరిమితితో యూఏఈ ఈ ప్రత్యేక వీసాలను అందిస్తోంది. ఇంతకుముందు. చిత్ర పరిశ్రమకు చెందిన రజనీకాంత్, షారుక్ ఖాన్, అల్లు అర్జున్, దుల్కర్ సల్మాన్, త్రిష, అమలాపాల్, మోహన్‌లాల్, మమ్ముట్టి, టొవినో థామస్ వంటి స్టార్‌లకు గోల్డెన్ వీసాలను ఇచ్చారు. ప్రస్తుతం చిరంజీవి విశ్వంభర చిత్రంలో నటిస్తున్నారు. వశిష్ట దర్శకత్వంలో సోషియో ఫాంటసీ చిత్రంగా ఇది రూపొందుతోంది. రూ.200 కోట్లతో యు.వి క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తున్నారు. సురభి, ఇషాచావ్లా, మీనాక్షి చౌదరి కూడా ఉన్నట్లు టాక్. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 10న ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది.

## అరుదైన వ్యాధితో బాధపడుతున్న
# నటుడు ఫహద్ ఫాసిల్



మాలీవుడ్ నుంచి టాలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చి సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న హీరోల్లో ఒకరు మలయాళ నటుడు ఫహద్ ఫాసిల్. ఇటీవలే ఆవేశం సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేశాడు. కొత్తమంగళంలోని పీస్ వ్యాలీ పాఠశాల ప్రారంభోత్సవానికి ఫహద్ ఫాసిల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యాడు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు పునరావాసం కల్పించేందుకు తన సహకారం అందించాడు. ఈ సందర్భంగా తన మెంటల్ హెల్త్ గురించి ఫహద్ ఫాసిల్ చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. తనకు 41 ఏండ్ల వయసులో ఏడీహెచ్‌డీ అటెన్షన్ డెఫిసిట్ హైపర్‌యాక్టివిటీ డిజార్డర్ ఉన్నట్టు నిర్ధారణ అయిందని చెప్పాడు. ఇది మెదడు పనితీరుపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. ఈ సమస్య కారణంగా ఎక్కువగా శ్రద్ధ పెట్టలేకపోవడం, కొన్ని సందర్భాల్లో అతిగా ప్రవర్తించడం, తొందరంగా ఆవేశ పడటం లాంటివి తనలో గమనించానని చెప్పాడు.



ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న టీడీపీ నేతలు

ఆంధ్రపత్రిక ఫోటో: సిహెచ్.విజయభాస్కర్

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com